సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 247 పేజీలు: 14 వెల: 6.50

7 న ఢిల్లీకి సిఎం చంద్రబాబు

పిడుగుపాటుకు ముగ్గురు మృతి 2లో



గురువారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిజి కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, ఫెడరేషన్ సభ్యులు తదితరులు

అగ్రసేన్ మహరాజ్ సమానత్వం, శాంతికి

# నిలువెత్తు నిదర్శనం

-తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**అగ్రసేన్ మహరాజ్ నిజమైన సోషలిస్టు, మానవతావాది: రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**

**శాంతి, సౌభ్రాతృత్వంతో సంపదను సృష్టించాలని బోధించిన అగ్రసేన్ మహరాజ్ : జితేందర్‌రెడ్డి**

**అగ్రసేన్ ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఆదర్శనీయం : డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**

అడుగుజాడల్లో నడిస్తే అదే నిజమైన నివాళి : నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

ఘనంగా అగ్రసేన్ 5148వ జయంతి వేడుకలు, పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సమానత్వం, శాంతి, అహింస, దయకు నిలువెత్తు నిదర్శనం అగ్రసేన్ మహరాజ్ అని, ఆయన ఆశయాలు ప్రతీ ఒక్కరికీ ఆచరణీయమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం 5148వ మహారాజశ్రీ అగ్రసేన్ జయంతి ఉత్సవాలు బంజారాహిల్స్ రోడ్ నం.12లోని అగ్రసేన్ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం కోసం అగ్రసేనుడు ఇంద్రుడితో కూడా తలపడ్డాడని ఇది నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు.ఉన్నత విలువలు గల సమాజాన్ని ఆయన నిర్మించారని చెప్పారు. ఇంద్రుడికిఅగ్రసేనుడికి మధ్య నారదుడు మధ్యవర్తిత్వం వహించారనీ, ఆయన ధీరోదాత్తతను శాసనమండలి చైర్మన్ చరిత్ర ఆధారంగా వివరించారు. మహాలక్ష్మి వ్రతం ప్రకారం అగ్రసేన్ మహరాజ్ ద్వారపయుగం చివరి రోజుల్లో జీవించాడనీ, ఆయన ప్రతాపనగర్ మహారాజు వల్లభుడి జ్యేష్ట పుత్రుడని తెలిపారు. ప్రస్తుత కాల గమనం ప్రకారం మహారాజు 5148 సంవత్సరాలకు ముందు జీవించాడని సుఖేందర్ రెడ్డి చెప్పారు. చిన్న వయసులోనే >>2

# 15 శాతం వృద్ధి లక్ష్యం

## గత ఐదేళ్లలో 10.5%కి తగ్గిన వృద్ధి రేటు

## 9.6%కి పడిపోయిన తలసరి ఆదాయం వృద్ధి

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తాం

## జిఎస్డీపీ సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం జిఎస్డీపీ సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై ఆయా శాఖలు దృష్టిపెట్టాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం సేవలరంగంలో వృద్ధిపై సచివాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని దీంతోఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సిఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నామని వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సిఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సిఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చున్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడంమాత్రమే కాదని ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సిఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డీపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు.

2014-15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం >>4

## తిరుపతి లడ్డూపై 'సుప్రీం' విచారణ

# నేటికి వాయిదా



**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో శుక్రవారం ఉదయం విచారణ జరగనుంది. ధర్మాసనం మరో కేసులో బిజీగా ఉన్నందున ఇవాళ జరగాల్సిన విచారణ రేపటికి వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు తీసుకోవాలని పోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనాన్ని కోరారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తునకు ఎపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలి లేదంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని కోరింది. దీనిపై ఏ విషయాన్ని గురువారం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతాకు సూచించింది. కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి టిటిడి బోర్డు మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత వైఎస్సార్సీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టివి ఎడిటర్ సురేష్ దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ జరగాల్సిన విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

## రైల్వే సిబ్బందికి 78 రోజుల బోనస్

**దేశ వ్యాప్తంగా 11,72,240 మందికి**

**ఒక్కొక్కరికి రూ.17,951లు**

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 3 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పని చేస్తున్న 11.72 లక్షల మంది సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్‌ను మంజూరు చేసింది. నిబంధనలప్రకారం ఒకొక్క కార్మికుడికి 17,951ల చొప్పున భారతీయ రైల్వేలో పని చేస్తున్న మొత్తం 11,72,240 మంది సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,02,857 కోట్ల రూపాయల బోనస్‌ను మంజూరు చేస్తూ గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈమేరకు ఆమోదించినట్లురైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి.

## మరో 5 భాషలకు ప్రాచీన హోదా

**కేంద్రకేబినెట్ నిర్ణయం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశంలోని ఐదు భాషలకు కేంద్రకేబినెట్ గురువారం ప్రాచీన భాష హోదా కల్పిస్తూ ఆమోదం తెలిపింది. మరాఠి, బెంగాలి, పాలి, ప్రాకృత్, అస్సామీ భాషలకు ప్రాచీన హోదా కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. కేబినెట్ తాజా నిర్ణయంతో ఇపుడు ప్రాచీన భాష హోదా కలిగిన భాషలు ఆరునుంచి 11కు పెరిగింది. అంతకుముందు తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మళయాళం, ఒడియా భాషలకు ప్రాచీనహోదా కల్పించింది. తమిళభాషకు 2004లో ఈ హోదాలభిస్తే ఒడియాకు 2014లో ప్రాచీనభాష హోదా కల్పించింది. ప్రాచీనభాష హోదా రావాలంటే కనీసం వెయ్యేళ్లకుపైగా ఈ భాషా చారిత్రకగ్రంధాలుండాలి. ప్రాచీన సాహిత్యం, తరాలవెంబడి వక్తలకు ప్రధాన భాషగా ఉండాలి. ఈ సాహితీ సాంప్రదాయం సొంతం అయి ఉండాలి. మరాఠికి హోదా కల్పించాలని 2013లోనే మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపించింది. అంతర్‌మంత్రిత్వశాఖల సంప్రదిపుల్లో కేబినెట్‌కు 2017లో >>2

## జత్వానీ కేసు:

**ఐపిఎస్‌ల ముందస్తు బెయిలుపై విచారణ**

# వాయిదా

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఐపిఎస్ అధికారులు కాంతి రాణా, విశాల్ గున్నీ, ఎసిపి, సిఐ హైకోర్టు న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ఈ నెల 15కు వాయిదా పడింది. కౌంటరు వేసేందుకు సమయం కావాలని ఎజి కోర్టును అభ్యర్థించారు.

దీంతో విచారణ ఈ నెల 15కి వాయిదా పడింది. అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. ముంబయి నటి కాదంబరీ జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీం పట్నం పోలీసులు వీరిపై కేసు నమోదు చేసారు.



గురువారం తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభలో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

## వైసిపిని ఒక్కసీటును

# దాటనివ్వం

- సనాతన ధర్మ పరిరక్షణకు బోర్డు ఏర్పాటు చేయాలి
- ఉదయనిధి స్టాలిన్ వ్యాఖలు బాధాకరం
- టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి ఏమయ్యాడో?
- వారాహి డిక్లరేషన్ సభలో డిప్యూటి సిఎం పవన్

**తిరుపతిరూరల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సనాతన ధర్మ పరిరక్షణ కోసం కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం కావాలని ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణకు బోర్డు ఏర్పాటు చేయాలని, ఆ బోర్డుకు ప్రతి యేటా నిధులు మంజూరు చేయాలన్నారు. విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలు అరికట్టే చట్టం తీసుకురావాలన్నారు. ఏ మతానికి ఏ ధర్మానికి భంగం వాటిల్లకుండా ఒకేలా స్పందిద్దాం అని పిలుపు నిచ్చారు. సనాతన ధర్మాన్ని మనం ఆరాధించుకుందాం... ఇస్లాం, క్రిష్టియన్, బౌద్ధ, జైన మతాలను గౌరవిద్దాం. సనాతన ధర్మంపై దాడి జరిగిన, అపహాస్యం చేసిన, దూషించిన ప్రాణాలు పణంగా పెట్టి పరిరక్షించుకుందాం అని ప్రతిజ్ఞ చేయించారు. గురువారం తిరుపతిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 'వారాహి డిక్లరేషన్' సభను నిర్వహించారు.

ఈ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను ఉప ముఖ్య మంత్రిగా రాలేదు...జనసేన అధినేతగా నేను ఇక్కడికి రాలేదని, సనాతన ధర్మ పరిరక్షణకు వచ్చానని స్పష్టం చేసారు. శ్రీవారిపై తనకు అచెంచల విశ్వాసం కలదని, త్రికరణ >>2

# డిపాజిటర్లకు రూ.50 కోట్లు టోపీ!

**చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో గోల్‌మాల్**

**డిపాజిట్లపై ఖాతాదారులకు తెలియకుండా ఒడి తీసుకొన్న బ్యాంక్ సిబ్బంది**

**బ్యాంక్ వద్ద ఖాతాదారుల ఆందోళన**

**వివరాలు సేకరిస్తున్న డిఎస్‌పి, సిఐ**



పోలీసుల వద్ద తమ గోడు వెళ్లబోసుకుంటున్న ఖాతాదారులు

**చిలకలూరిపేట,అక్టోబరు 3,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణం లోని ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఖాతాదారులు దాచుకున్న డిపాజిట్లను, తాకట్టుపెట్టిన బంగారు నగలను బ్యాంక్‌లో పనిచేస్తున్న సిబ్బంది గోల్‌మాల్ చేసి షుమారు రూ50 కోట్ల వరకు నొక్కేసిన సంఘటన పట్టణంలో తీవ్ర సంచలనం అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. బ్యాంక్‌లలో 2019 నుంచి కోట్ల రూపాయిలు డిపాజిట్ చేసుకున్న కొంతమంది ఖాతాదారులకు ప్రతి నెల డిపాజిట్లపై వడ్డీ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకున్నారు. గతనెల వరకు ఆ డిపాజిట్లకు వడ్డీని జమ చేస్తున్నారు. ఈ నెల 3వ తారీఖు అయినా డిపాజిట్ మీద వడ్డీ జమకాకపోవడంతో బ్యాంకు వద్దకువచ్చి డిపాజిట్ మీద వడ్డీ ఎందుకు జమచేయలేదని ఖాతాదారులు అడిగారు. మీరు డిపాజిట్ చేసిన కాగితాలు తీసుకురమ్మనమని అధికారులు తెలిపారు.

వారు డిపాజిట్ చేసిన కాగితాలు తీసుకువస్తే ఇవి ఎక్కడ చేశారు, ఇవి బ్యాంక్ రికార్డులలోలేవు అని చెప్పడంతో ఖాతాదారులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. బ్యాంకులో పనిచేసిన మేనేజర్ నరేష్, పవన్‌లు ఖాతాదారులు ఇళ్లవద్దకే వెళ్లి బ్యాంక్‌లో డిపాజిట్ చేయండి ఎక్కువ వడ్డీవస్తుంది అని >>2

# డ్రగ్స్ రహిత రాష్ట్రం చేస్తాం



గురువారం కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయిపై ఉక్కుపాదం**

**యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విధి విధానాలపై చర్చ**

**ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ.. 1908**

**కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో మంత్రి నారా లోకేష్**

**అమరావతి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతలో జరిగిన రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం రెండవ సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇపుడు చేయకపోతే ఒక తరాన్ని నష్టపోతామని హెచ్చరించారు. గంజాయి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం డోర్‌టు డోర్ కాంపెయిన్ చేయాలన్నారు. గంజాయి సాగును అరికట్టడంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న గంజాయివిషయంలో ఆయా ప్రభుత్వాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక >>2

04-10pg2exHMNWJQEA.qxd:04-10pg2exHMNWJQEA.qxd 1/1/02 7:21 AM Page 1









గురువారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహారాజ్ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, అఖిల భారత వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ




వేడుకల్లో అఖిల భారత వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీని సన్మానిస్తున్న ఫెడరేషన్ సభ్యులు



వేడుకల్లో పాల్గొన్న ఫెడరేషన్ సభ్యులు, ఆహూతులు

## అగ్రసేన్ మహారాజ్ సమానత్వం, శాంతికి

# నిలువెత్తు నిదర్శనం

>> అగ్రసేన్ దయగల కుమారుడిగా పెరిగాడు, ఆయన ఎవరినీ కూడా చిన్నచూపు చూసేవాడు కాదు. యవ్వనంలో ఉన్నప్పుడు నాగ మహారాజు కుమార్తె రాకుమారి మాధవి దేవి స్వయం వరానికి హాజరైనాడు. ప్రపంచ మహారాజులు దేవేంద్రుడు కూడా ఈ స్వయం వరకు హాజరైనా రాకుమారి మాధవి అగ్రసేన్ మహారాజ్ మెడలో పూలమాల వేసి పెళ్లాడింది. ఈ వివాహం వల్ల రెండు రాజ వంశాలు రెండు రాజ్యాల సంస్కృతులు ఏకమయ్యాయని తెలిపారు. అగ్రసేన్ మహారాజ్ సూర్యవంశానికి చెందిన రాకుమారుడు, మాధవి నాగవంశానికి చెందిన రాకుమారి అని ఆయన చెప్పారు. రాకుమారి మాధవి సౌందర్యం పట్ల మోహితుడైన దేవేంద్రుడు ఆమెను పెళ్లి చేసుకోవాలని అనుకున్నప్పటికీ కుదరకపోవడంతో ఆమె భర్త అగ్రసేనుడి మీద ఈర్ష్యను పెంచుకున్నాడని తెలిపారు. దీంతో ప్రతాపనగర్‌లో కరువు వచ్చే విధంగా ఇంద్రుడు కుట్రలు చేయడంతో శివుని తపస్సు చేసి ఆయన మహాలక్ష్మి అనుగ్రహం పొందుమని చెప్పాడన్నారు. మహాలక్ష్మి ప్రత్యక్షమై వైశ్య సమాజంలో చేరి ధనాన్ని సంపాదించుమని ఆశీర్వదించింది. దీంతో క్షత్రియ ధర్మాన్ని వదిలి ఆయన కొత్త సామ్రాజ్యాన్ని స్థాపించి ప్రజల సంపద కోసం యజ్ఞాలు చేశారని చెప్పారు. అగ్రసేన్ మహారాజ్ సంపద సృష్టిలో మూగ జీవాలను, బలహీనులను బలిచేయొద్దనే భావన కలిగి ఉన్నాడని చైర్మన్ గుత్తా వివరించారు. అగ్రసేన్ మహారాజ్ అహింసా మార్గంలో వెళ్లాడని, ప్రజల మీద పీడన, దాడులు చేయడం, రాజవంశాల బలహీనతగా ఆయన భావించేవాడని అన్నారు. అగ్రసేన్ మహారాజ్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఈర్ష్య వంటి గుణాన్ని త్యజించాలనీ ఆయన సూచించారు. పరస్పరంగా సహకరించుకుంటూ ప్రతీ ఒక్కరూ ఉంటే శాంతి నెలకొంటుందన్నది అగ్రసేనుడి సిద్ధాంతమని గుత్తా చెప్పారు. అగ్రసేనుడు పులులు, తోడేళ్ల అడుకునే ప్రాంతంలోనే రాజ్యస్థాపన చేశాడని, బలవంతుడు బలహీనుడికి మధ్య మైత్రి సంబంధం ఉండాలనే ముందు తరాల వారికి సందేశం ఇవ్వడానికి ఇది ఎంతగానో దోహదం చేసిందని చెప్పారు.

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అగ్రసేనుడు సమైక్యమైన సోషలిజాన్ని, మానవతావాదిగా శాంతిని పెంపొందించేందుకు ఆయన తన రాజ్యాధికారాన్ని ఉపయోగించారని చెప్పారు. అగ్రసేన్ మహారాజ్ 5148వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అద్భుతమని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఏపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం నిలబెట్టడం కోసం ఎంతటి వారితోనైనా తలపడాలనే స్ఫూర్తిని ఇవ్వడమే కాకుండా శాంతి, సౌభ్రాతృత్వంతో సంపదను సృష్టించాలని బోధించిన అగ్రసేనుడు సమాజానికి దారి చూపిన మార్గదర్శకుడని కొనియాడారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ సత్యం, శాంతి, కరుణ అహింసతో జీవించాలని అగ్రసేన్ మహారాజ్ సమాజానికి బోధించాడనీ, మనం ఆయన అడుగుజాడల్లో నడిస్తే అదే నిజమైన నివాళి అని అన్నారు. నేను అడిషనల్ ట్రాఫిక్ సిపిగా ఉన్నప్పుడు 2009లో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారని గతాన్ని గుర్తు చేసుకున్నారు. అగ్రసేనుడు ఒక మానవతావాది అని ఆయన నివాళులు అర్పించారు.

అఖిల భారత వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఆదర్శనీయంగా ఉంటాయని అన్నారు. కుల మత రహిత సమాజం కోసం ఆయన కృషి చేశారని వివరించారు. ప్రజా సంక్షేమం కోసం వ్యాపార విధానాలు ఆచరించి అందరికీ ఉపాధి లభించేలాగా అగ్రసేన్ మహారాజ్ తన రాజ్య విధానాలను రూపకల్పన చేసుకున్నారనీ, ఇది నేటి పాలకులకు కూడా మార్గదర్శకత్వం వహిస్తుందని చెప్పారు.

సంపద సృష్టి సమాజ హితం కోసం మాత్రమే జరగాలనీ ఆయన భావించారని కొనియాడారు. అగర్వాల్ సమాజం ఇక్కడ అత్యధిక సంఖ్యలో నివసిస్తున్న కారణంగా ఈ ప్రాంతానికి మహారాజ్ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఇంత రద్దీగల ప్రాంతంలో అగ్రసేన్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పూర్తిగా సహకరించారని, రెండు రోజుల్లోనే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల అయ్యేలా చేశారని, ఇది అగర్వాల్ సమాజం గుర్తుంచుకుని ఆయనకు కృతజ్ఞత చూపాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సివి ఆనంద్ ఆ రోజుల్లో అడిషనల్ ట్రాఫిక్ సిపిగా ఉంటూ అంత రద్దీ ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించారని గుర్తు చేశారు. ఆయన ముక్కు సూటిగా ఉండే వ్యక్తి అనీ ఆయన ప్రస్తుతం నగర సిపిగా ఉండటం మన అదృష్టమన్నారు. అదే విధంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి తనకు చిరకాల మిత్రులని, ముగ్గురం కలిసి ఒకే కాలేజీలో చదువుకున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలోనే డెయిరీ డెవలప్‌మెంట్ ఎంతో కృషి చేశారని, ఆయన కుటుంబంకూడా అదే బాటలో నడుస్తుండన్నారు. అనేక సార్లు ఎంపీగా గెలిచిన ఆయన శాసనమండలి చైర్మన్‌గా అగ్రసేన్ జయంతి ఉత్సవానికి రావడంతో సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమానికి డాక్టర్ గిరిష్‌కుమార్ సంఘీ అధ్యక్షత వహించారు. అఖిల భారత వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్ మోర్ కార్యక్రమ నిర్వహణ చేశారు. కన్వీనర్ బద్రి విశాల్ బన్సల్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులను సన్మానం చేశారు. సురేష్ జగ్నానీ వందన సమర్పణ చేశారు. కార్యదర్శి సుభాష్ అగర్వాల్‌తో పాటు నరేంద్రకుమార్ గోయల్, జ్యోతిప్రకాశ్ టిబ్రువాల్, అజయ్ అగర్వాల్, మహేశ్ అగర్వాల్, అగ్రసేన్ మార్గ శాఖ అగర్వాల్ సమాజ్ అగ్రసేన్ అధ్యక్షుడు మున్నాలాల్ అగర్వాల్, రాజేందర్ కుమార్, ప్రమోద్‌కుమార్ అగర్వాల్, తారాచంద్ బన్సల్, దినేశ్ బన్సాల్, బద్రిప్రసాద్ అగర్వాల్, ప్రేమలత అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రం చేస్తాం

>> పరిజ్ఞానానికి ఎఐ అనుసంధానించి మెరుగు అయిన ఫలితాలు రాబట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌తో పాటు ఇన్విజిబుల్ పోలీసింగ్‌పైనా దృష్టి సారించాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయాలని, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పాటు మహిళా పోలీస్ సేవలను వినియోగించాలన్నారు. కెజి నుండి పిజి వరకు విద్యార్థులకు అవగాహన కల్పించేలా వీడియో ప్రదర్శన చేపడతామన్నారు. యువగళం పాదయాత్రలో గంజాయి వల్ల ప్రజలు పడుతున్న బాధలుస్వయంగా చూశానని, మంగళగిరిలోనూ గంజాయి సరఫరాపై మహిళలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు సెలబ్రిటీలను భాగస్వామ్యం చేస్తామన్నారు.

**ఎపి యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విధివిధానలపై చర్చ:**
గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేయనున్న ఎపి యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విధివిధానలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో గంజాయి డ్రగ్స్, నియంత్రణకు చేపట్టిన చర్యలను పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.
అమరావతిలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో 26 జిల్లాల్లో నార్కోటిక్ కంట్రోల్ సెల్స్ నెలకొల్పనున్నట్లు మంత్రి నారాలోకేష్ వెల్లడించారు. ఫిర్యాదులకోసం 1908 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘంలోని మంత్రులు కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, డిజిపి ద్వారకా తిరుమలరావు, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.50 కోట్లు టోపీ!

>> చెప్పి కొంతమందిదగ్గర ఆ డబ్బును బ్యాంక్‌లో వేసినట్లు, బ్యాంక్ పేరుమీద ఆ డిపాజిట్ చేసినట్లు ఆ కాగితాలను వారికి ఇచ్చారు.అయితే ఆ వివరాలు ఏమీ బ్యాంక్ రికార్డులలో లేకపోవడంతో ఖాతాదారులు నిర్ఘాంతపోయారు. అయితే ఇప్పటివరకు ఆ డిపాజిట్లు మొత్తం తమ స్వంతానికి వాడుకున్న బ్యాంక్ సిబ్బంది ప్రతినెల ఖాతాదారులకు వడ్డీని ప్రైవేటు ఖాతాలనుంచి వారికి జమ చేస్తూ వచ్చారు. అయితే ఈ నెల అవి వేయకపోవడంతో ఖాతాదారులకు అనుమానం వచ్చి బ్యాంక్‌ను సంప్రదించగా అక్కడ డిపాజిట్ చేయించిన మేనేజర్ నరేష్ లేడు. ప్రస్తుతం ఉన్న మేనేజర్ కంప్యూటర్‌లో దాని వివరాలు సేకరించి చూడటంతో అవి రికార్డులలో లేనట్లు తెలిసింది. దీనితో ఖాతాదారులు బ్యాంక్ ఆవరణలోనే కుప్పకూలిపోయారు. మరొక రకంగా బ్యాంక్‌లో నేరుగా డిపాజిట్ చేసిన ఖాతాలపై కూడా ఖాతాదారుల సంతకాలను ఫోర్జరీ చేసి దానిమీద 100శాతం ఓడిలను తీసుకున్నారు. ఈ విధంగా ఇప్పటికే 30నుంచి 40మంది ఖాతాదారులు బ్యాంక్ వద్దకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. వీరందరివి కలిపి షుమారు రూ 30 నుంచి 40 కోట్లవరకు ఉన్నాయి. ఇంతపెద్ద మొత్తాలు వారికి ఎలా వచ్చాయని విలేకరులు ప్రశ్నించగా 4 సంవత్సరాల క్రితం చిలకలూరిపేట బైపాస్ రోడ్‌లో తమకు చెందిన పొలాలు పోయాయని, ఒక్కొక్క ఎకరాకు కోటినుంచి రెండు కోట్ల రూపాయిలు వరకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందని, ఆ మొత్తాలను ఈ బ్యాంక్‌లో జమచేసి నెలనెలా వడ్డీ తమ ఖాతాలకు వేసే విధంగా వేయించుకున్న సిబ్బంది ఏర్పాటు చేశారన్నారు.

# 7 న ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఈ నెల 7 న ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోడీ,అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్రమంత్రులతో ఆయన భేటీ కానున్నారు. రాజధాని అమరావతికి నిధులు, మరికొన్ని ఇతర అంశాలకు కేంద్ర సాయాన్ని కోరే అవకాశముంది. మరోవైపు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమైన రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై సిఎం చర్చించనున్నారు.

# మరో 5 భాషలకు ప్రాచీన హోదా

>> ప్రాచీనహోదా కల్పిస్తూ లేఖను పంపించారు. ఈ భాషతోపాటే బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలనుంచి కూడా తమతమ భాషలకు ప్రాచీనహోదా కల్పించాలని ప్రతిపాదనలు పంపించాయి. సుదీర్ఘకాలం వాటిని పరిశీలించి సమీక్షించిన కేంద్రం ఎట్టకేలకు వాటికి ప్రాచీన హోదా కల్పించింది. ఈభాషలకు ఈ హోదా లభించడంవల్ల ఈ రాష్ట్రాల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విద్యారంగం, పరిశోధన రంగాల్లో మరిన్ని అవకాశాలుపెరుగుతాయి. డాక్యుమెంట్ డిజిటైజేషన్, ప్రాచీన తాళపత్ర గ్రంధాలను కూడా సేకరించి డిజిటైజ్‌చేసేందుకు వీలవుతుంది. వీటిని నిక్షిప్తంచేయడం, తర్జుమా చేయడం, ప్రచురించడం, డిజిటల్‌మీడియాలో వ్యాప్తిచేయడం వంటివిపెరుగుతాయి. మరాఠికి సంబంధించి మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పాలి, మరియు ప్రాకృత్, పశ్చిమబెంగాల్‌లో బెంగాలీ, అస్సాంలో అస్సామీ భాషలు వాడుకలో ఉన్న సంగతి తెలిసిందే. ఇపుడు ప్రాచీన హోదాతో ఈ భాషలకు అంతర్జాతీయ ప్రాచుర్యం పెరుగుతుందని కేంద్రం వివరించింది.

# ఒక్కసీటు దాటనివ్వం

>> శుద్ధితో సనాతన ధర్మ పరిరక్షణకు సగటు భారతీయుడిగా పోరాడతానని తెలిపారు. సనాతన ధర్మాన్ని వైరస్‌తో పోల్చిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై పవన్ కళ్యాణ్ నిప్పులు చెలిగారు. సనాతన ధర్మం పరిరక్షణకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా పోరాడాలన్నారు. దశాబ్ధాలుగా సనాతన ధర్మానికి అవమానం జరుగుతూనే ఉందని, సనాతన ధర్మంపై ఏవరు విమర్శలు చేసినా, చులకనగా అవహేళనగా మాట్లాడిన పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేసారు. శ్రీవారి పాదాలు చెంత ఇలా మాట్లాడుకునే రోజు వస్తుందని అనుకోలేదన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఆచారాలు విశ్వాసాలు లేని ధర్మారెడ్డిని ఇ.వోగా నియమించారని, ధర్మారెడ్డిపై గతంలో అనేక ఆరోపణలు ఉన్న విషయాన్ని గుర్తు చేసారు. కల్తీ నెయ్యి, జంతు కొవ్వుతో లడ్డులు తయారు చేసి, అపచారం చేసారని తెలిపారు. కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డులనే అయోధ్యకు తరలించి భక్తులకు పంచిపెట్టారని ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం చూపేదే సనాతన ధర్మం అని...సనాతన ధర్మంతో పాటు ఇస్లాం, క్రిష్టియన్, జైన, బౌద్ధ, సిక్కు మతాలను గౌరవిస్తానని పవన్‌కల్యాణ్ తెలిపారు. పరమ పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి అపచారం చేసారని, 11రోజుల ప్రాయచిత్త దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. హైంధవ ధర్మాన్ని పాటించే వ్యక్తిగా, సగటు భారతీయుడిగా సనాతన ధర్మం కోసం వచ్చానని తెలిపారు. నా తిరుమల పర్యటనలో తన కూతురికి డిక్లరేషన్ ఇచ్చిన విషయాన్ని తెలిపారు. ఏ రస్తా అయితే యుద్ధాలు చేసి, విజయం చేకూర్చుతుందో ఆ రాస్తానే నా రస్తా...నా రస్తా మరణంలోను ప్రతిధ్వనిస్తుందన్నారు. దేశ సంస్కృతికి వెన్నుముఖ శ్రీరామచంద్రుడని, గతంలో శ్రీరాముని చిత్రపటాలను పాదరక్షలతో కొట్టారని, రామాయణం కల్పవృక్షం కాదు, విష వృక్షమని ప్రచారం చేసిన ఏవ్వరు ప్రశ్నించలేదని, ఎందుకు నిర్జీవంగా ఉన్నారని ప్రశ్నించారు. సెక్యులిరిజం వన్‌వే కాదని, టు వే అని, గౌరవం ఇవ్వడం తీసుకోవడమని తెలిపారు.
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా సిగ్గు రాలేదని, తాను ఏ పని చేసిన రాజకీయం చేస్తున్నారని, లడ్డులో కల్తీ నెయ్యి వినియోగించారని ప్రాయచిత్త దీక్ష చేసినా, దానిని కూడా రాజకీయ కోణంలో చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాబోయే ఎన్నికలలో వైసిపిని ఒక సీటుకే పరిమితం చేస్తామని హెచ్చరించారు. గత 10 సంవత్సరాలుగా తనపై వ్యక్తిగత ధూషణలు, ఆరోఫణలు చేసారని, ఏనాడు బాధపడలేదని, తాను నమ్ముకున్న సనాతన ధర్మమే తనకు అండగా నిలిచిందన్నారు.
ఇతర మతాలను అగౌరవ పరిస్తే ఏ ఒక్కరూ ఊరుకోరని, పెద్దఎత్తున దేశ వ్యాప్తంగా అలజడులు రేగుతాయని, కానీ హిందు ధర్మంపై ఎన్ని ఆరోపణలు చేసిన పట్టించుకోరని వాపోయారు. మన పిరికి తనమే సనాతన ధర్మాన్ని చంపేస్తుందని మండిపడ్డారు. అయోధ్యలో రాముని విగ్రహ ఆవిష్కరణలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను తప్పుపట్టారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో ప్రసాదాల నాణ్యత పరిక్షించాలన్నారు.సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరూ త్రికరణ శుద్ధిగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడాలన్నారు.

# పిడుగుపాటుకు ముగ్గురు మృతి

**పెండ్లిమర్రి, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలూరు సమీపంలో పిడుగుపాటుతో ముగ్గురు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. తుమ్మలూరు గ్రామానికి చెందిన శివపార్వతి(30), తేజేశ్వర్‌రెడ్డి(12) ఎనుములు మేపుకునేందుకు వెళ్లారు. గురువారం ఉరుములు, మెరుపులతో వర్షం పడదంతో చెట్టుకిందఉన్న వీరిపై పిడుగు పడడంతో మృతి చెందారు. మారుతీ ప్రసాద్ (26) అనే వ్యక్తి పగడాలపల్లెలో జరిగిన ఘటనలో మృతి చెందాడు. వీరి మృత దేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 03/10/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 524170
2nd Prize Rs.7000/- 29579
3rd Prize Rs.3500/-
08821 35361 37141 45652 48688
49524 74026 84482 88157 91528
4th Prize Rs.200/-
0154 0212 2229 2550 3803
4163 5335 6080 6766 7476
5th Prize Rs.100/-
0093 1607 1743 2119 2175
5767 6498 8566 8617 9995
6th Prize Rs.50/-
0062 1841 3168 5112 7266 9177
0156 1850 3320 5150 7289 9257
0446 1865 3351 5225 7314 9275
0471 1923 3397 5448 7488 9289
0660 2034 3641 5622 7520 9304
0776 2233 3729 5819 7613 9336
0907 2321 3939 5865 7676 9417
0933 2403 4058 5883 7680 9449
0994 2424 4121 6033 7742 9455
1066 2442 4352 6185 7810 9691
1068 2649 4397 6264 7869 9764
1107 2673 4447 6352 8061 9868
1139 2949 4604 6801 8365 9877
1316 2957 4636 6808 8406 9883
1468 3089 4703 6872 8474 9974
1641 3152 4777 7138 8704
1714 3164 5067 7155 8949

**SINGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 300424
2nd Prize Rs.7000/- 99849
3rd Prize Rs.3500/-
00888 05937 10382 31712 32091
43782 47343 57557 70971 98260
4th Prize Rs.200/-
0149 0761 1058 1221 1275
2394 2813 5881 7298 7539
5th Prize Rs.100/-
0445 0907 2627 2711 2972
3754 4020 4360 6036 6677
6th Prize Rs.50/-
0105 1699 3573 5089 6838 8601
0172 1728 3585 5312 6870 8660
0184 1749 3753 5430 6914 8739
0274 1958 3799 5463 7064 9051
0309 2254 3894 5576 7980 9065
0344 2286 3979 5786 8029 9315
0378 2577 4029 5813 8105 9354
0447 2613 4039 5879 8124 9438
0515 2930 4112 6044 8132 9440
0599 2959 4231 6059 8134 9443
0718 3011 4303 6111 8172 9470
1177 3033 4415 6159 8265 9736
1224 3045 4437 6237 8275 9742
1244 3220 4448 6534 8282 9775
1368 3348 4517 6705 8313 9975
1420 3434 4562 6753 8554
1488 3520 4626 6769 8582

**KUIL SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 960360
2nd Prize Rs.7000/- 64417
3rd Prize Rs.3500/-
16304 33267 35623 46544 48412
49984 55552 67975 68180 88273
4th Prize Rs.200/-
0243 3864 4049 4304 4739
4836 4964 6047 6442 8618
5th Prize Rs.100/-
1346 1833 3280 3610 3622
4924 6421 8887 8912 9721
6th Prize Rs.50/-
0101 1321 3907 5080 6696 8329
0264 1587 3923 5096 6725 8475
0368 1680 3930 5115 6738 8527
0377 1882 4000 5296 6842 8531
0493 1979 4193 5302 7248 8562
0534 2545 4235 5530 7454 8608
0597 2787 4256 5621 7531 8625
0652 2845 4325 5672 7690 8748
0683 3085 4435 5679 7717 9195
0761 3208 4468 5809 7736 9223
0820 3370 4543 6119 7763 9334
0959 3430 4556 6138 8001 9338
0963 3471 4767 6297 8076 9359
0966 3558 5007 6300 8177 9948
1139 3717 5021 6380 8213 9978
1188 3828 5028 6381 8269
1282 3869 5059 6550 8326

**ROSA SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 398493
2nd Prize Rs.7000/- 65943
3rd Prize Rs.3500/-
00138 04599 22361 24580 25647
41260 42733 60493 72960 95672
4th Prize Rs.200/-
2823 3568 5576 5713 6328
7341 7698 8617 9585 9734
5th Prize Rs.100/-
0882 2610 3706 6220 6222
6498 6705 7410 7493 8812
6th Prize Rs.50/-
0093 1354 2853 4634 6655 8509
0154 1425 3054 4680 6757 8559
0155 1452 3113 4681 6780 8643
0209 1904 3129 4978 6809 8717
0346 1921 3241 5151 6845 8788
0424 1996 3518 5466 6894 8842
0459 2053 3708 5585 7007 8954
0499 2118 3798 5587 7417 9006
0574 2204 3966 5712 7451 9048
0613 2272 4040 5761 7658 9204
0614 2372 4247 5929 7694 9277
0647 2397 4288 5986 7811 9410
0723 2426 4314 6011 8002 9421
0785 2466 4344 6144 8235 9493
0966 2654 4482 6249 8355 9586
0979 2768 4511 6435 8378
0996 2774 4512 6562 8405

**DEAR SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 865530
2nd Prize Rs.7000/- 03353
3rd Prize Rs.3500/-
08658 15757 17525 20118 36847
44920 67174 69287 71425 96290
4th Prize Rs.200/-
0315 3200 3318 3351 5666
5907 6328 7018 7272 8241
5th Prize Rs.100/-
0390 1293 2739 5473 5691
7302 7891 7994 8763 9266
6th Prize Rs.50/-
0031 1655 3727 5006 6923 8344
0137 1675 3772 5101 6928 8401
0156 1967 3791 5160 7061 8467
0328 2065 3868 5271 7243 8561
0405 2351 4013 5290 7256 8635
0430 2427 4060 5330 7408 8756
0553 2537 4200 5354 7410 8811
0609 2635 4348 5771 7559 8859
0717 2851 4388 6197 7697 8896
0730 2857 4490 6268 7719 8933
0789 2898 4540 6360 7788 9171
0804 2946 4584 6392 7801 9311
0820 3066 4637 6726 7805 9716
0850 3219 4639 6748 7828 9881
0977 3471 4712 6797 7909 9998
1117 3629 4857 6800 7948
1375 3714 4871 6905 8224

**THANGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 749908
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
07864 09851 13406 29387 40110
60942 70956 71217 85027 85568
4th Prize Rs.200/-
0055 0421 1672 2421 4807
5322 6472 6680 7973 8259
5th Prize Rs.100/-
0682 1105 1359 2615 2776
2839 5875 7358 7393 8374
6th Prize Rs.50/-
0101 2091 3175 4788 6803 8030
0305 2128 3279 5019 6834 8077
0839 2327 3426 5234 6840 8090
0909 2404 3439 5500 6864 8271
1166 2490 3665 5559 7021 8797
1178 2516 3697 5715 7092 8984
1190 2713 3771 5800 7148 9171
1197 2752 3858 5881 7241 9320
1346 2888 3897 6029 7459 9372
1387 2935 3911 6065 7478 9454
1517 2943 3998 6213 7566 9494
1520 2944 4174 6242 7619 9802
1679 3033 4353 6396 7637 9826
1681 3143 4398 6452 7674 9966
1887 3153 4502 6611 7777 9977
1990 3169 4629 6638 7867
2063 3172 4692 6760 7925

## THE GOVERNMENT OF BODOLAND
Results of 03/10/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 422114
2nd Prize Rs.7000/- 72738
3rd Prize Rs.3500/-
08141 11056 13887 18142 25485
57735 62018 62328 90034 92049
4th Prize Rs.200/-
0606 0745 3095 4718 4982
6510 6949 7026 8315 9846
5th Prize Rs.100/-
0013 2514 2526 2628 3148
4936 5134 6468 7319 7787
6th Prize Rs.50/-
0201 1602 3691 5178 6699 8322
0228 1664 3752 5197 6805 8548
0272 1671 3771 5281 6858 8763
0470 1792 3870 5296 7006 8823
0518 1818 3967 5326 7109 8914
0642 1902 3969 5350 7113 8923
0758 2302 4118 5365 7236 9035
0873 2508 4130 5376 7491 9116
1033 2561 4157 5433 7525 9228
1054 2648 4421 5558 7560 9336
1250 2952 4498 5604 7573 9343
1267 3188 4527 5773 7705 9670
1285 3253 4673 5865 7707 9691
1295 3463 4754 6240 7767 9762
1451 3476 4853 6401 8044 9803
1517 3492 4926 6508 8156
1569 3649 5170 6553 8269

**NALLANERAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 272290
2nd Prize Rs.7000/- 41859
3rd Prize Rs.3500/-
02666 05639 39947 51344 55138
59007 71812 85234 86804 98956
4th Prize Rs.200/-
0115 0148 0308 2965 3339
4143 4681 6052 8563 9777
5th Prize Rs.100/-
1576 3632 4593 4952 6366
8426 8713 9503 9532 9541
6th Prize Rs.50/-
0093 2137 4255 5793 7264 8807
0134 2179 4333 5844 7280 8932
0329 2216 4634 5898 7348 8958
0375 2372 4698 6321 7389 8981
0608 2401 5091 6333 7390 9011
0628 2526 5144 6371 7479 9155
0647 2709 5153 6480 7505 9226
0654 2748 5166 6487 7526 9266
0730 2861 5185 6559 7606 9286
0739 3208 5283 6579 7746 9288
0981 3251 5292 6690 7848 9360
1026 3276 5320 6758 7942 9480
1132 3437 5328 6966 7976 9582
1360 3482 5413 7005 8149 9631
1423 3671 5456 7026 8163 9855
1813 3758 5597 7051 8170
2064 4246 5632 7254 8535

**KUMARAN SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 227937
2nd Prize Rs.7000/- 72902
3rd Prize Rs.3500/-
02527 12598 15994 21427 22526
39470 43487 55736 83316 89954
4th Prize Rs.200/-
1393 1600 1712 3760 4142
4329 4914 5851 6533 7898
5th Prize Rs.100/-
0626 1314 1333 1757 1783
6614 6806 7440 8257 8858
6th Prize Rs.50/-
0071 1763 3298 5008 6662 8782
0211 1780 3307 5062 6703 9186
0268 1802 3611 5089 6925 9195
0279 1945 3637 5314 7190 9389
0320 1946 3962 5659 7201 9429
0381 2030 4016 5694 7237 9606
0563 2096 4053 5787 7280 9660
0594 2142 4309 5972 7315 9662
0636 2191 4314 5992 7536 9674
0800 2513 4321 6119 7681 9753
0875 2577 4356 6146 7749 9818
1012 2597 4555 6162 7887 9854
1113 2635 4664 6163 7990 9878
1232 2771 4683 6243 8338 9910
1596 2849 4756 6264 8594 9945
1651 3084 4836 6266 8699
1721 3142 4910 6371 8780

**VISHNU SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 782384
2nd Prize Rs.7000/- 35172
3rd Prize Rs.3500/-
01414 04220 22899 40869 46740
53088 54937 65907 72556 93063
4th Prize Rs.200/-
0657 1181 2436 3697 4866
5703 5807 8344 9041 9651
5th Prize Rs.100/-
4648 4665 4989 5797 6095
6189 6858 7981 8372 9114
6th Prize Rs.50/-
0459 2168 3785 5733 7711 8875
0692 2201 3841 5790 7755 9065
0736 2334 3985 5868 7841 9188
0784 2637 4023 6058 7860 9324
0788 2698 4254 6443 7897 9367
0842 2730 4263 6463 7919 9413
0960 2842 4389 6588 7996 9445
1003 2901 4532 6590 8077 9464
1045 2940 4564 6713 8079 9541
1055 3089 4574 6766 8105 9547
1146 3321 4658 7160 8118 9672
1220 3412 5175 7219 8137 9756
1258 3603 5412 7268 8158 9853
1399 3636 5521 7344 8257 9866
1452 3663 5537 7489 8433 9953
1621 3738 5648 7516 8572
2091 3767 5680 7517 8778

**SWARNALAXMI SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 321648
2nd Prize Rs.7000/- 43513
3rd Prize Rs.3500/-
19592 32357 32647 54280 65176
65623 76435 87380 87785 98717
4th Prize Rs.200/-
1038 2732 2945 5578 6244
6497 7247 7689 8830 9732
5th Prize Rs.100/-
0965 2319 4141 4530 5310
6831 7521 8098 9076 9547
6th Prize Rs.50/-
0122 2297 3613 5102 6764 8008
0462 2425 3712 5138 6836 8198
0565 2463 3718 5192 6840 8343
0674 2499 4083 5260 6857 8484
0863 2699 4103 5277 6901 8595
0984 2772 4177 5423 6986 8995
1029 2787 4262 5497 7219 9018
1091 2788 4282 5498 7474 9088
1235 2842 4288 5629 7624 9319
1467 2875 4302 6001 7686 9509
1545 2972 4310 6067 7727 9636
1687 3056 4762 6124 7758 9711
1798 3107 4781 6161 7818 9821
1855 3244 4862 6174 7940 9848
1951 3340 4875 6429 7941 9857
2032 3436 4893 6642 7947
2211 3559 5029 6722 8004

**LION SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 153696
2nd Prize Rs.7000/- 86895
3rd Prize Rs.3500/-
18408 29341 31851 42351 53316
64543 75460 75957 86615 97782
4th Prize Rs.200/-
0367 1724 2933 3308 4668
5093 5344 6547 7445 7666
5th Prize Rs.100/-
0671 2076 2652 2791 2944
3857 4651 4828 5630 7791
6th Prize Rs.50/-
0193 2282 4453 5578 6999 8375
0332 2389 4456 5742 7057 8460
0394 2486 4574 5885 7132 8469
0427 2493 4666 5900 7170 8645
0465 2501 4719 6024 7247 8651
0838 2738 4725 6052 7266 8682
0940 2741 4742 6066 7514 8703
1144 2879 4770 6140 7773 8866
1195 2982 4784 6249 7921 9003
1199 3376 4786 6251 7940 9021
1316 3402 4813 6304 8085 9194
1411 3603 4885 6361 8110 9337
1711 3697 5037 6391 8121 9706
2011 3839 5145 6538 8180 9751
2138 4095 5310 6822 8186 9948
2179 4262 5375 6864 8248
2183 4351 5480 6966 8311

## వారం - వర్జ్యం

తేది : 04-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
విదియ తె.5.31,
చిత్త సా.6.27
వర్జ్యం రా.12.54-2.42
దు.ఉ.8.29-9.17 2) మ.12.28-1.16
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.4.50-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందు తారు.

**సింహం:** టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వరంగం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మకరం:** ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సహకరంగా ఉంటుంది.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మీనం :** ప్రముఖుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

04-10Pg3exHMNWJQET.qxd:04-10Pg3exHMNWJQET.qxd 1/1/02 6:19 AM Page 1





# రైలింజన్‌లో ఏర్పాటు చేసిన కవచ్‌రక్షక్ వ్యవస్థను పరిశీలిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్..

## - కవచ్ రక్షక్ వ్యవస్థతో రైలు ప్రమాదాలకు బ్రేక్
## - తాజాగా కవచ్-4.0ల పదివేల రైలింజన్లలో ఏర్పాటు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రైలు ప్రమాదాల నివారణకు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కవచ్ రక్షక్ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ వ్యవస్థను దేశ వ్యాప్తంగా రైల్వే శాఖ విస్తరిస్తోంది. భారతీయ రైల్వే ఈ ఏడాది జూన్ 16న నూతన కవచ్ రక్షక్ వెర్షన్-4.0 ఆమోదించి రెండు నెలల వ్యవధిలో కోట నుంచి సవాయి మాధాపూర్‌ల మధ్య 108 కిలోమీటర్ల దూరంలో సెప్టెంబర్ 26న ఈ వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను పూర్తి చేసి ఈ నూతన విధానాన్ని అమలు చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కవచ్ రక్షక్ 4.0కు సంబంధించిన ఏడురకాల పరీక్షలను నిర్వహించింది. ఇందులో భాగంగా పదివేల రైలింజన్లలో కవచ్ రక్షక్ వెర్షన్ 4.0ని ఏర్పాటు చేసేందుకు భారతీయ రైల్వే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కవచ్ రక్షక్ వెర్షన్ 4.0 అనే రక్షణ వ్యవస్థ భారతీయ రైల్వే చరిత్రలో ప్రధానమైలురాయి. తాజాగా అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్ దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో రైలు కార్యకలాపాల భద్రతను మరింత మెరుగుపరుస్తుంది. ఈ వ్యవస్థ రాబోయే రోజుల్లో మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ప్రధాన రక్షణ వ్యవస్థగా రైలు ప్రమాదాల రక్షణకు దోహద పడుతుంది. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో ఇప్పటి వరకు కవచ్ రక్షక్‌ను 1,465 రూట్ కిలోమీటర్లు, అలాగే 144 రైలింజన్లలో ఏర్పాటుచేసి, సికింద్రాబాద్‌లోని జోనల్ రైల్వే శిక్షణా సంస్థలో రైల్వే లోకోరన్నింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నారు. ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా (సుమారు 3,000 రూట్ కిలోమీటర్లు) వంటి ప్రధాన రైలు మార్గాలలో కవచ్ రక్షక్ విస్తరించారు.

కవచ్ విస్తరణ రెండు దశల్లో చేపట్టబడుతుంది.. .తొలిదశలో.. రాబోయే నాలుగేళ్లలో కవచ్ రక్షక్ పరికరాలను అన్ని రైలింజన్లలో, కొన్ని బ్లాక్ సెక్షన్‌లో ఆర్‌ఎఫ్‌ఐడి సదుపాయం ద్వారా ఏర్పాటు చేయనుంది. రెండో దశలో రైల్వే స్టేషన్, యార్డులలో కవచ్ రక్షక్ పరికరాలను అమర్చడం ద్వారా పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురానున్నట్లు రైల్వే అధికార వర్గాలు చెబుతున్నాయి. 2012-14 సంవత్సరాలలో రోజుకు సగటున 2.6 ప్రమాదాలు సంభవించగా, 2022-24 సంవత్సరాలలో కేవలం 0.5 (అంటే రెండు రోజుల్లో 1 ఒకటి చొప్పున ప్రమాదాలు)కు తగ్గాయి. కవచ్ రక్షణ అత్యంత సాంకేతికతతో కూడిన వ్యవస్థ.

**ఈ విధానంలో స్టేషన్ కవచ్ :** రైలింజన్లలో ఏర్పాటు చేసిన కవచ్ నుంచి సమాచారాన్ని అందుకుని, సిగ్నలింగ్ వ్యవస్థ, లోకోమోటివ్‌కు దిశానిర్దేశం చేస్తుంది.

**ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగ్‌లు :** రైలు యొక్క గమనం, దిశను గుర్తించడానికి ట్రాక్‌లపై ప్రతి కిలోమీటర్‌కు ఒకటి, ప్రతి సిగ్నల్ వద్ద ఏర్పాటు చేయబడింది.

**కమ్యునికేషన్ బ్యాక్‌బోన్ :** ట్రాక్ వెంబడి ఏర్పాటు చేయబడిన టవర్లు, ఓఎఫ్‌సి ద్వారా రైలింజన్లు, స్టేషన్ మధ్య సమాచార మార్పిడికి అనుకూల వంతమైనది.

లోకో కవచ్ ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగ్‌లను రీడ్ చేస్తూ బ్రేకింగ్ సిస్టమ్‌తో అనుసంధా నించబడి, స్టేషన్ కవచ్‌తో అనుసంధానం చేస్తుంది. అలాగే లోకో పైలెట్ అప్రమత్తంగా లేకపోతే ఆటోమేటిక్ బ్రేకింగ్‌ను వెంటనే పని చేస్తుంది.

# గాడి తప్పిన వ్యవస్థలను సరైన దారిలో పెడుతున్నాం

## టిడిపి కార్యాలయం ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** గత అయిదేళ్ళ రాక్షస పాలన పర్యవసానంగానే ఉద్యోగులు ప్రజలు ఇలా అన్ని వర్గాల వారూ వేదింపులకు గురయ్యాయని దాని ఫలితమే ఈ రోజుపెద్దఎత్తున అర్జీలు పట్టుకొని వస్తున్నారని అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు మంగళగిరి తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తూ, వారి న వ ం న్ య ల న్ ు అప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎమ్మార్వోల దృష్టికి తీసుకెళ్తూ వెంటనే సమస్యలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం పార్టీ చూడం అంటూ అసెంబ్లీలో కాకమ్మ కబుర్లు చెప్పారని తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులంటూ ఉద్యోగులను ఎక్కడో రెండొందల కిలోమీటర్ల దూరం ట్రాన్సఫర్ చేయించి ఇబ్బందులకు గురి చేశారని, నాటి ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేఖంగా వత్తిడి తెచ్చి, అక్కడి వైసిపి నేతలు వారికి చెందకుండా అడ్డుకోవడం, కోర్టులకు వెళ్లినా కూడా కోర్టువారికి అప్పగించమని ఉత్తర్వులు ఇచ్చినా , కోర్టు ఉత్తర్వులను అమలు చేయని విధంగా పాలన చేయడంతో మళ్లీ ఇప్పుడు న్యాయం చేయాలంటూ ఆయా భాదితులందరూ అర్జీలతో వస్తున్నారని ఈ సమస్యలను సంబంధింత అధికారులకు వెంటనే ఫోన్ చేసి పరిష్కరిస్తున్నామని అన్నారు గత అయిదేళ్ళు కక్షలు, కేసులు వేదింపులతో సాగిన పాలన,రాక్షస పాలన పర్యవసానంగానే ప్రజల నుండి పెద్ద ఎత్తున అర్జీలుకులం చూడం మతం చూడం పార్టీ చూడం అంటూ అసెంబ్లీలో కాకమ్మ కబుర్లు చెప్పిన జగన్ ప్రజలకు సేవకులకు మాదిరిగా పనిచేయడానికే మంత్రుల సైతం గ్రీవెన్స్ కు హాజరవుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు. అన్నారు.



## క్షయ నిర్మూలనకు అందరూ సహకరించాలి: గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** టీబీ నియంత్రణ కోసం చేపట్టిన 75వ టీబీ సీల్ సేల్ ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ రాజ్‌భవన్‌లో ప్రారంభించారు. దేశంలో 2025 నాటికి టీబీపి నిర్మూలించే దిశగా సాగుతున్న ఈ సీల్ సేల్ ప్రచారంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గవర్నర్ మాట్లాడుతూ టీబీ ప్రాణాంతక వ్యాధిగా విస్తరిస్తుండడం అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఆందోళనకరంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో టీబీ వ్యాధిగ్రస్తులు కోలుకుంటున్న రేటు 91 శాతంగా ఉంది. ఈ వ్యాధి నివారణలో భాగస్వాములైన వివిధ విభాగాల కృషి అభనిందనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భ:గా టీబీ సీల్ సేల్ ప్రచారం కోసం ఏఎంజీ ఇంటర్‌నేషనల్ ప్రతినిధిలు రూ.5.01 లక్షల చెక్కును గవర్నర్‌కు అందజేశారు. రాష్ట్ర టీబీ నియంత్రణ అధికారిర టి.రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## ఈ యేడాది అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు

### - నేడు ధ్వజారోహణం - నేటి నుండే వాహనసేవలు

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయ దేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి నేటి ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటంను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఆ తరువాత రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడు కొండలవాని వాహనసేవలు ఆరంభమవుతాయి. తొలివాహనంగా నేటి రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగ ప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవ తారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధి రోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 12వతేదీ అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి.

బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు ,

విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే వుంటుందని, భక్తులు ప్రశాంతంగా వాహన సేవలతో బాటు మూలవిరాట్టును దర్శించుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కోరారు. 7లక్షల లడ్డూలు నిల్వ ఉంచామన్నారు. 300 రూపాయలు దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 1.32లక్షల టిక్కెట్లు అందుబాటులో ఉంచామన్నారు. తిరుమలను పూర్తిగా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దామని, గ్యాలరీల్లోని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.

## చంద్రబాబు నేడు పట్టువస్త్రాల సమర్పణ

### - రేపు ఉదయం వకుళమాత, పాంచజన్యం వంటశాలలు ప్రారంభం

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ...ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శుక్రవారం(నేటి)సాయంత్రం ఇక్కడకు వస్తున్నారు. ఆయన పర్యటనతో జిల్లా పోలీసు యంత్రాంగం,టిటిడి అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు.

తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో 8వతేదీ గరుడసేవకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నేడు వస్తుండటంతో ఆయన పర్యటన ఆద్యంతం భద్రత నడుమసాగుతుంది. ఇప్పటికే పలు దఫాలుగా ఇష్టదైవమ్‌కు ఆయన భక్తిపూర్వకంగా పట్టువస్త్రాలు సమర్పించారు. తిరుపతి,తిరుమల పర్యటనలో భాగంగా శుక్ర సాయంత్రం 5.20గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రాత్రి 6.30గంటలకు తిరుమలకు వస్తారు. కొంతసమయం పద్మావతివిశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకుని ఆ తరువాత రాత్రి 7.20గంటలకు బేడి ఆంజనేయాస్వామి ఆలయం వద్దకు వస్తారు. అక్కడ నుండి సిఎం దంపతులు, మంత్రులు పట్టువస్త్రాలు తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించి ,ఏడుకొండలవాడిని దర్శించుకుంటారు. నేటి రాత్రి 9గంటలకు పెద్దశేషవాహన సేవలో పాల్గొని విశ్రాంతి భవనం వెళతారు. 5వతేదీ శనివారం ఉదయం తిరుమలలో పాంచజన్యం,వకుళమాత విశ్రాంతి భవనాల్లో వంటశాలలను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 8గంటలకు తిరుపతికి బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి తిరుమల పర్యటనతో జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు, చేపట్టింది. తిరుమలలో ఇప్పటికే సిఎం పర్యటపై ముందుగానే రాష్ట్ర డిజిపి ద్వారకతిరుమలరావు పర్యవేక్షించారు. అనంతపురం డిఐజి షిమోషిబాజ్‌పేయి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్,తిరుమల డిఎస్పీ విజయశేఖర్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం ముందు భాగం, తిరుమల పద్మావతి అతిధిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.



## రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి, ఖర్చులు పెరిగాయి:మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం తీవ్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం చాలా ముఖ్యం. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగాలి. అప్పుడే ప్రజల ఆశీస్సుల ఉంటాయి. రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం వైఎస్సార్ సీపీ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చాం అన్నారు. సాకులు వెతుక్కోకుండా మేనిఫెస్టోను అమలు చేశాం. ఎప్పుడూ చూడని కోవిడ్ లాంటి సంక్షోభాన్ని రెండేళ్లపాటు ఎదుర్కున్నాం. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి. ఖర్చులు పెరిగాయని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు వచ్చినా ఎక్కడా వెనకడుగు వేయలేదు. ఈ కారణాలు చెప్పి మేనిఫెస్టో అమలును వాయిదా వేయొచ్చని చాలా మంది సలహా ఇచ్చారు అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక ఇచ్చిన మాట 30 ఏళ్ల పాటు మన బాటను నిర్దేశిస్తుంది అని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అందుకనే మాట తప్పకుండాహామీలు నెరవేర్చాం సమస్యలు, సాకులు చెప్పి తప్పించుకోలేదు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌కు ముందే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశాం. ఆ తేదీకల్లా బటన్ నొక్కాం అన్నారు. అలాంటి పాలన మనం అందించాం. రాష్ట్ర చరిత్రలో దేశచరిత్రలో లేని విధంగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టలేదు. ప్రస్తుతం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే నడిపిస్తున్నారని మాజీ సీఎం జగన్ విమర్శలు గుప్పించారు.

## సచివాలయ మహిళా ఉద్యోగులు కేన్సర్ స్క్రీనింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి

### స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డా.ఆర్వీకుమార్



ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన స్విమ్స్ శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ విభాగం వైద్యులు,సిబ్బంది

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయం మహిళా ఉద్యోగులు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర మహిళలు ముందుకురావాలని శ్రీ వెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ డైరెక్టర్ కమ్‌వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ పిలుపునిచ్చారు. వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మహిళా ఉద్యోగులకు గురువారం స్విమ్స్ శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆర్వీకుమార్ ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సచివాలయ మహిళా ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు సచివాలయంలో మహిళా ఉద్యోగుల కోసం పింక్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం మొదటిగా తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని జిల్లాలోని గ్రామస్థాయిలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులో నోటి క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. బయట ఆసుపత్రులతో ఈ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఒక్కొక్కరికి దాదాపు రూ.10000/- దాకా ఖర్చు అవుతుందన్నారు. తొలిదశలోనే గుర్తించడం ద్వారా క్యాన్సరును పూర్తిగా నివారించవచ్చని, క్యాన్సర్ నిర్ధారణ అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు.

## 5న పిఎం కిసాన్ నిధులు విడుదల

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 18వ విడత నిధులను కేంద్రం ఈ నెల 5న విడుదల చేయనుంది. దీనిద్వారా 9 కోట్ల మందికి పైగా రైతులకు లబ్ది చేకూరనుంది.

పీఎం కిసాన్ పథకం కింద రైతులు విడతకు రూ.2 వేలు పొందాలంటే ఇ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారిక వెబ్‌సైట్‌లో సూచించారు. ఎవరైనా ఇ కేవైసీ చేయించుకోకపోతే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. లబ్దిదారుడు కచ్చితంగా తతమ ఆధార్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసుకోవాలి.

## బ్రహ్మోత్సవాలకు 'అంకురార్పణ'



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా గురువారం రాత్రి అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్య కైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వ సేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం, బీజావహానం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. గురవారం రాత్రి 7గంటలనుండి 9గంటలవరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్స ంగ్రహణం,ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నుసేకరించి సుగంధద్రవ్యాలను నాటారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కావున "అంకురార్పణం" అయ్యింది.

ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ ఎస్టీవిరామ్ కుమార్,సురేంద్ర ,అర్చకులు పాల్గొన్నారు.

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

## - మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘనంగా నివాళులు అర్పించిన రైల్వే..
## - స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత పక్షోత్సవం ప్రారంభం



స్వచ్ఛత పక్షం ముగింపు సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్‌ఎం విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మా గాంధీ కలలుకన్న పరిశుభ్రమైన భారతావని సాధజంచడం సదా ఆచరణీయమని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్‌ఎం ఎం.విజయకుమార్ అన్నారు. మహాత్మా గాంధీ 154వ, పూర్వపు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు స్వచ్ఛత పక్షత ్వం ముగింపు సందర్భంగా బుధవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమాల్లో స్వచ్ఛతను నిత్యం పాటిస్తామని డిఆర్‌ఎం విజయ్‌కుమార్ ఆంగ్లంలోను, డిపిఒ క్యాప్రిల్ ఆరోరా హిందీ భాషల్లో రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

**స్వచ్ఛత పఖ్వాడా ప్రారంభం :** స్వచ్ఛత పఖ్వాడా ప్రచారాన్ని డిఆర్‌ఎంప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత పక్షోత్సవాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం తొలి పక్షంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్‌లు, రైళ్లు, రైల్వే కాలనీలు, ట్రాక్‌లు, కార్యాలయ ఆవరణలు, స్టేషన్లు, కార్యాలయాలు, వర్క్‌షాపులు, మెయింటెనెన్స్ డిపోలు, ఆసుపత్రులు/ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్ర అలవాట్లను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన అవగాహన ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహజంచబడుతాయన్నారు. స్వచ్ఛతా ప్రతిజ్ఞకు కట్టుబడి స్వచ్ఛతా ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని సిబ్బందికి, విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగస్వాములయ్యేలా రైల్వే కుటుంబాలు ఇరుగుపొరుగు వారిని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛత అనేది కేవలం ఒకరోజు కార్యకలాపం మాత్రమే కాదని, ప్రతిరోజు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని సూచించారు. ఇంట్లో అయినా, కార్యాలయంలో అయినా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మనం ఎల్లప్పుడూ కృషి చేయాలని ఆయన వక్కాణించారు. ఈ సందర్భంగా రైల్వే రక్షకదళం, డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది బంటనహాళ్ళ నుంచి పెంచలపాడు మీదుగా గుంతకల్లు చేరుకున్న పాదయాత్ర బృందానికి డిఆర్‌ఎం విజయ్‌కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వే పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు సూచనలను ఆకట్టుకున్నాయి.

## ఎంబిబిఎస్, బిడిఎస్ కన్వీనర్ కోటా ఆర్మీ ప్రాధాన్య క్రమం వెల్లడి

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్/బీడీఎస్ కోర్సుల ఆర్మీ కేటగిరి కన్వీనర్ కోటా సీట్ల ప్రాధాన్య క్రమాన్ని సైనిక్ వెల్ఫేర్ బోర్డు బుదవారం ప్రకటించింది. దరఖాస్తు చేసుకున్నవారిలో 447 మంది అర్హత పొందగా 31 మందికి సరైన పత్రాలు లేవని తేల్చింది.మొత్తం 478 మంది అభ్యర్థుల ప్రాధాన్య క్రమాన్ని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అందించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం తాజా ప్రకటన విడుదల చేసింది.

## శ్రీవారి దర్శనానంతరం గెస్ట్‌హౌస్‌కే పవన్ పరిమితం -జ్వరంతో విశ్రాంతి

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఉపముఖ్యమంత్రి ,జనసేనాని పవన్‌కల్యాణ్ మూడు రోజుల తిరుమల పర్యటనలో బుధవారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం గెస్ట్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన తిరుమలలో ఎవరినీ కలవడానికి సుముఖత చూపలేదు. మంగళవారం రాత్రి కాలినడకన తిరుమలకు వచ్చిన డిసిఎం పవన్‌కల్యాణ్ గదిలోనే విశ్రాంతి తీసుకున్నారు. ఆ తరువాత బుధవారం ఉదయం ఇద్దరు కుమార్తెలతో కలసి శ్రీవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. అక్కడనుండి గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న ఆయన బుధ, గురువారం మధ్యాహ్నం 3గంటల వరకు తిరుమలలోనే గడిపారు. ఆయన బసచేసిన గది నుండి వెలుపలకు రాకపోగా ఎవరినీ కూడా కలవడానికి అనుమతించలేదు.

ప్రాయశ్చిత్తదీక్షతో బాగా అలసిన ఆయన దీక్షవిరమణ అనంతరం జ్వరంతో బాధపడ్డారు. వైద్యులు ఆయనకు వైద్య చికిత్సలు చేశారు. గురువారం సాయంత్రం తిరుపతికి దిగారు.

## మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిటిషన్ కొట్టివేత..

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. గత నెల 23 న ఆమెను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి నుంచి తొలగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఆ మెమో అమలును నిలుపుదల చేయాలంటూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు వాదనలు విన్న న్యాయస్థానం గజ్జల వెంకటలక్ష్మి దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను కొట్టివేసింది. వైకాపా కార్యకర్తలావ్యవహరిస్తున్న ఆమెను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి నుంచి రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ఉద్వాసన పలికింది.

4-10P g7exHMNWJQE.qxd:4-10P g7exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1



# పసలపూడిలో అక్రమ బియ్యం పట్టివేత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాయవరం మండలం పసలపూడిలో గురువారం పేదల బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడంతో వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పిడిఎస్ (రేషన్ బియ్యం) అక్రమ నిల్వలకు సంబంధించిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులతో రాయవరం మండలంలోని పసలపూడిలో జి.వెంకన్న షెడ్ను తనిఖీ చేశారు. షెడ్లో టాటా ఏస్ వాహనంలో 65 బ్యాగులలో సుమారు 3,185 కిలోల పిడిఎస్ బియ్యంను గుర్తించారు. పిడిఎస్ బియ్యంను రామచంద్రపురంకు చెందిన నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి గుమస్తా ర్యావడ వీరబాబు సహాయంతో వివిధ ప్రాంతాల్లోని మోటార్ సైక్లిస్టుల నుంచి రూ.20లకు బియ్యం కొనుగోలు చేసి రూ.23లకు జి.మామిడాడ పరిసర ప్రాంతంలోని చేపల చెరువులకు అమ్ముతున్నారని అధికారులు చెప్పారు. పిడిఎస్ బియ్యంను అక్రమంగా నిల్వ చేసిన కారణంతో సుమారు రూ.5,46,419లు విలువ గల 3,185 కిలోల పిడిఎస్(రేషన్ బియ్యం)ను, తూకం యంత్రాన్ని వాహనాన్ని సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేశారు. 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు. పిడిఎస్ (రేషన్ బియ్యం) అక్రమ నిల్వ చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, కిషోర్, లోవరాజు, సిఎస్డిటి అలిషా పాల్గొన్నారు.

# నూతన అబ్కారీ పాలసీ 12నుంచి ప్రారంభం

## -ప్రోషిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్

**విజయవాడఅక్టోబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన ఎక్సైజ్ పాలసీ అమలును ఈ నెల 12నుంచి అమలు చేస్తామని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. ఈ పాలసీ 2026 సెప్టెంబరు30 వరకు అమలులో ఉంటుందన్నారు. పాఠశాలలు, దేవాలయాలకు 100మీటర్లు అవతలే మద్యం దుకాణాలుండాలన్నారు. నూనత పాలసీకి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నూతన పాలసీలో పర్మిట్ రూమెలు, బెల్టు షాపులకు అనుమతి లేదని స్పష్టం చేసారు. అబ్కారీ శాఖ గురువారం విడుదల చేసిన ప్రకటనలో నిషాంత్కుమార్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఎఅవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు, ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్లెట్ ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేశారు. అదికారులు డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్లెట్లో నిల్వలలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు. ప్రభాత్వానికి నష్టం వచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పని సరిగా సమయ పాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లు తమ పరిధిలోని స్టేషన్లను సందర్శించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసికఅర్థ వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. పాలసీ మార్పులు నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్లెట్లు ప్రైవేటు నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్లెట్ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, పిఒఎస్ మెషీన్లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్దం చేయాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సమస్యాత్మకంగా గుర్తించబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతన మద్యం పాలసీకి అనుగుణంగా ఇప్పటికే మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

# ఇనుప కంచెల 'బందీ'లో తిరుమల !

## - అడుగడుగునా బారికేడ్ల గేట్లతో కష్టాలు
## - బ్రహ్మోత్సవాలు ఆరంభానికి ముందే తప్పని ఇబ్బందులు



**పి.పద్మనాభమ్/తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకొండను అధికారుల అత్యుత్సాహంతో ఇనుపకంచెల "బందీ"గా మార్చేశారు. ఏడుకొండల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వాహనసేవలు ఆరంభానికి ముందే కొండపై స్వామివారి ఆలయం ముందుభాగం పూర్తిగా బారేఇనుపకేడ్లను అమర్చి గేట్లకు తాళాలు వేసేశారు. వాహనసేవలు మొదలయ్యే వరకు ఇక్కడ భక్తులు అడుగుపెట్టడానికి వీలులేకుండా చేశారు. అఖిలాండం వద్ద నుండి ఆలయం వైపు వెళ్ళేందుకు, ఆలయం ముందునుండి అఖిలాండం వైపు, బేడి ఆంజనేయస్వామి గుడివరకు చేరుకునేందుకు ఏ మాత్రం వీలులేకుండా పూర్తిగా ఎక్కడికక్కడ పటిష్టంగా కంచేలాగా వేశారు. ఈ ప్రాంతమంతా అడుగుకో పోలీసును పెట్టి భక్తులేగాకుండా టిటిడి ఉద్యోగులు, సిబ్బంది చివరకు ఆలయ అర్చకులు ,మీడియాప్రతినిధులు కూడా ముందుకు కదలలేని పరిస్థితి చేశారు. ఇదంతా స్వామివారిపై భక్తితోనా?లేక నేడు తిరుమలకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ముఖ్యమంత్రి మెహర్బానీ కోసమా!?అనే అనుమానాలు భక్తులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తిగా అత్యంత పోలీసు భద్రతనడుమ సాగేలా టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం చూస్తోందనే అపవాదు తెచ్చుకునేలా వ్యవహారం తయారైంది. గతంలో పలు బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో ఇలా వ్యవహరించలేదు. ముఖ్యమంత్రి రాకకు ముందే ఈ ఏడాది పూర్తిగా ఆలయం ముందుభాగం ఇనుపకంచెలతో బందీగా మార్చేయడం భక్తుల్లోనేగాక తిరుమలవాసుల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

**-సిఎం మెప్పు కోసమేనా!:** బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాల సమర్పణకు శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు 6.30గంటలకు రానున్నారు. ఆయన పద్మావతి అతిధిగృహం నుండి రాత్రి 7.20గంటల ప్రాంతంలో ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామిగుడివద్దకు వస్తారు. అక్కడ నుండి తలపాగాను అర్చకులు చుట్టిన తరువాత పవిత్రమైన పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ముందుకు నడిచి వెళ్ళి మహద్వారం మీదుగా ఆలయంలోనికి వెళతారు. ఇదీ ప్రతి ఏడాది జరిగే సంప్రదాయం. ఆ సమయంలో ముఖ్యమంత్రితోబాటు విధుల్లో ఉండే పోలీసు అధికారులు, టిటిడి ఉన్నతాధికారులు పరిమితంగా, మీడియాప్రతినిధులు వెనుక ఉంటారు. అయితే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు అందుకు భిన్నంగా పరిస్థితి మార్చేశారనేది అర్థమవుతోంది. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే గురువారం మధ్యాహ్నం నుండి పోలీసులు ఇటుగా భక్తులను ఎవరినీ అనుమతించడంలేదు. పైగా ఆలయం ముందు నుండి బయటకు ఎటు వెళ్ళాలనే దిక్కుతోచని పరిస్థితిలో భక్తులు ఉండటం విచిత్రంగా మారింది. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఆలయం ముందుభాగంలో గ్యాలరీలతో బాటు పూర్తిగా క్యూలైన్లను ఇనుపకంచెల గేట్లతో మూసేసి తాళాలు వేశారు. అఖిలాండం వద్దకు వెళ్ళేందుకు వీలులేకుండా అన్ని దారులు మూసేసి చివరకు భక్తులను కంచెలోపలే బందీ చేశారు. ఇటు బేడి ఆంజనేయస్వామి గుడి వద్దనుండి మినీషాపింగ్ కాంప్లెక్స్ వైపు దిగువకు వెళ్లే గేట్లను మూసేసి పోలీసులు తాళాలేసేశారు. దీంతో మధ్యాహ్నం దాదాపుగా అర్థగంటకుపైగా భక్తులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి నెలకొంది.

**-సిఎం రాకముందే అత్యుత్సాహమెందుకో!?:** సహజంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అశేషసంఖ్యలో భక్తులు తరలిరావడం ప్రాధాన్యత ఉంటుంది. ఈ ఏడాది పెరటాసి మాసం, దసరా సెలవులు కూడా కలసి రావడంతో వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివస్తారనే సమాచారం ఉంది. దీంతో ప్రతిరోజూ జరిగే వాహనసేవల వీక్షణతోబాటు శ్రీవారి మూలవిరాట్టు దర్శనం చేసుకునేందుకు సామాన్యభక్తులు ఆసక్తిచూపుతారు. వాహనసేవలు ఆరంభానికి ముందే ఆలయానికి ఎదురుగా టిటిడి అధికారులు పూర్తిగా ఇనుపకంచెలను ఏర్పాటుచేసి బందీఖానాలా మార్చేయడంతో భక్తులు తంటాలు పడకతప్పదనేది తెలుస్తోంది. సాధారణంగా గరుడసేవకు ఒక్కరోజు మాత్రమే ఇంతలా అత్యంత పటిష్టంగా ఈ అదనపు ఏర్పాట్లుచేస్తారు. అయితే వాహనసేవలు ప్రారంభానికి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ఒకరోజు ముందుగానే టిటిడి అధికారులు, పోలీసు అధికారులు అత్యుత్సాహం చూపడం ఎంతవరకు సమంజసమనేది వారికే తెలియాలి. మరీ టిటిడిలో నూతనంగా ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితోబాటు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సివిఎస్ఒ శ్రీధర్ కూడా బ్రహ్మోత్సవాలు తొలిసారే వారి పర్యవేక్షణలో జరుగుతున్నాయి. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్ .టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి మాత్రమే తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల నిర్వహణలో అనుభవం, అవగాహన ఉన్న అధికారులు. మరీ వీరి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు భక్తులకు సంతృప్తినిచ్చేలా వ్యవహరిస్తారా?లేక భద్రత పేరుతో ఇబ్బందులు పెడతారా! చూడాల్సిందే.

# మంగళగిరిలో మంత్రి నారా చొరవతో ఊపందుకున్న గడ్డితొలగింపు పనులు



**తాడేపల్లి,అక్టోబర్ 3,ప్రభాతవార్త :** మంగళగిరి పరిసరాల పరిశుభ్రతకు విద్య,ఐటి,శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా మంత్రి లోకేష్ సొంత నిధులతో నియమించిన కార్మికులు గత 5రోజులుగా తాడేపల్లి మండలం ఉండవల్లి కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన గడ్డి,పిచ్చిమొక్కలను తొలగిస్తునా న్నరు. అలాగే గురువారం నాడు సీఎం నివాసం వద్ద పరిసర ప్రాంతాల్లో పెరిగిన గడ్డిని తొలగించారు. టిడిపి నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తు న్నారు. గడ్డ,పిచ్చిమొక్కలు తొలగింపుకు మంత్రి లోకేష్ సొంతంగా 5గడ్డి తొలగింపు మిషన్లు కొనుగోలుతోపాటు 5గురు కార్మికులను నియమించారు.

# జాతిపిత మహాత్మా గాంధీ లీడర్షిప్ మేడం మెడల్ను లండన్లో అందుకున్న

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు





అవార్డును అందుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత అమిలినేని సురేంద్రబాబు లండన్లో ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకున్నారు. గాంధీ జయంతి రోజు ప్రతి ఏటా ఇచ్చే అవార్డును ఈ ఏడాది సురేంద్రబాబు అందుకున్నారు. మహాత్మా గాంధీ లీడర్షిప్ మెడల్ను లండన్లోని ఆక్స్ఫర్డ్ మేయర్ మైక్ రోలే నుంచి సర్టిఫికెట్ను ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ అంబాసిడర్ జడ్జి డాక్టర్ అజిత్ స్వరణ్సింగ్ చేతుల మీదుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందుకోవడం విశేషం. ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకునే సమయంలో పలువురు ఎమ్మెల్యే బిసిలు లండన్కి వెళ్లడం గమనించ దగ్గ విషయం.

# మూసీపై కెటిఆర్ది రెండు నాల్కల ధోరణి

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మూసినది ప్రక్షాళనపై మాజీ మంత్రి కెటిఆర్ది రెండు నాలుకల ధోరణి అని, ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్గౌడ్ అన్నారు. కెటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన అధ్యక్షతన నానక్రాంగూడాలోని హెచ్ఎంసిఎల్లో జనవరి 2022లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశంలో మూసినది బఫర్ జోన్లో నిర్ధారించేందుకు ఎడమవైపు, కుడివైపు 55 కిలోమీటర్లు హద్దులు నిర్ధారించాలని ఆదేశించిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. కేవలం తాగు, సాగునీరు కోసం అనంతగిరి కొండల్లో పుట్టి మిర్యాలగూడాలోని నడికుడి దగ్గర కృష్ణానదిలో కలిసే మూసినది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు సాగు, తాగు నీరుకు ఉపయోగపడిందన్నారు. మూసినది నగర పరిధిలో కలుషితమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మూసి ప్రక్షాళన కార్యక్రమం చేపడితే కెటిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒకవిధంగా, అధికారం లేనప్పుడు ఒకవిధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలను రెచ్చగొట్టి ద్వంద నీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. ఉస్మాన్సాగర్, హిమాయత్సాగర్, మూసి, ఈసాల కలయితే బాపూఘాట్ సంగమం అన్నారు. ఈ రెండు జలాశయాలు కలుషిత కాకూడదని 84 గ్రామాల్లో క్యాచ్మెంట్ ఏరియాను నిర్ధారిస్తూ 1996లో 111 జిఓను అప్పటి ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. కెటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రకృతి సహజసిద్ద సంపదను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా దనదాహానికి కక్కుర్తి పడి జోన్లను మార్చి వచ్చిల విడిగా అనుమతులు ఇచ్చింది మీరు కాదా కెటిఆర్? అంటూ ప్రశ్నించారు. అధికారం ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగ వ్యవహరించి అధికారం కోల్పోయేసరికి అంధకారంలో వ్యవహరిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే మూసిపై విమర్శలు చేస్తున్నారన్నారు. మూసినది నిర్వాసితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

# బతుకమ్మ నవరాత్రి ఉత్సవంలో 'అటుకుల బతుకమ్మ'

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వపరంగా తెలంగాణ ఆడబిడ్డలు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ నవరాత్రోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల ఆట పాటలు, వివిధ సాంస్కృతిక, సాహిత్య ప్రదర్శనలతో నేత్రపర్వంగా, అంగరంగ వైభవంగా జరుపుకొంటున్న విషయం మా పాఠకులకు విదితమే. సకలజనులు, సబ్బండ వర్గాలు కలిసి ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను 9రోజులపాటు కన్నులపండువగా నిర్వహించుకోవడానికి తెలంగాణ ప్రజాప్రభుత్వం చేసిన సన్నాహాల్లో 2వ రోజు గురువారం (అటుకుల బతు కమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి బతుకమ్మ పాటలుపాడుతూ సకలవర్గాల స్త్రీలందరూ ఉత్సవం జరుపుకున్నారు. రేపు మూడవరోజు 4 శుక్రవారం (ముద్దపప్పు బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10నుండి మధ్యాహ్నం 2వరకు బతుకమ్మ నేపథ్యంగా తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో కవిసమ్మేళనం; రాత్రి 6గంటల నుండి వసుమతి పరకాల బృందంచే రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కాళి-భద్రకాళి పేరిణి నృత్యరూపకం ప్రదర్శనలుంటాయని ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తెలిపారు.

# లాసెట్ తుది విడతలో 2,991 మందికి సీట్ల కేటాయింపు

## 7వ తేదీ వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాల.. లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్- 2024 కౌన్సెలింగ్లో భాగంగా రెండో, తుది విడత సీట్ల కేటాయింపును గురువారం చేశారు. రాష్ట్రంలో 3158 సీట్లు కన్వీనర్ కోటాలో అందు బాటులో ఉండగా.. వాటిలో 2991 సీట్లను కేటాయించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఈ నెల 7లోపుగా ఫీజు చెల్లించి కాలేజీల్లో చేరాలని సూచించారు. జులై 24న కౌన్సెలింగ్కి సంబంధించిన నోటిఫికేషన్ను జారీ చేయగా.. ఆగస్టు 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్కి అర్హులైన వారి జాబితాను ఆగస్టు 25న ప్రకటించగా.. అర్హులైన వారు 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి గడువును ఇవ్వగా.. మొదటి విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 2న చేశారు. 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో కన్వీనర్ కోటాలో 6324 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 14,817 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 5363 మందికి మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మూడు సంవత్సరాల లా కోర్సులో 4,285 సీట్లు అందుబాటులో ఉండగా.. 3901 సీట్లను కేటాయించారు. 5 సంవత్సరాల లా కోర్సులో 2039 సీట్లు అందుబాటులో ఉంటే.. వాటిలో 1,462 సీట్లు కేటాయించారు. మొత్తంగా 6,324 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉంటే.. వాటిలో మొదటి విడతలో 5363 సీట్లను కేటాయించగా.. 3,374 మంది కాలేజీల్లో చేరారు. రెండో విడతలో కన్వీనర్ కోటాలో 3,158 సీట్లు అందుబాటులో ఉండగా.. 10,610 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వాటిలో 2,991 సీట్లను కేటాయించారు. సీటు పొందినవారు 7లోపుగా కాలేజీల్లో చేరాలి.

# బిఆర్ఎస్ అధికారం కోల్పోవడానికి కారణం కెటిఆరే

## గజ్వేల్ పోలీస్స్టేషన్లో కెసిఆర్పై ఫిర్యాదు చేయండి

## అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**గజ్వేల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి ముఖ్య కారణం కెటి. రామారావు అని అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావును కెటిఆర్ చంపే ప్రమాదం ఉందని, కెసిఆర్కు ఏమైంది, ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారో ప్రజలకు తెలియకుండా కెటి. రామారావు చేస్తున్నారని, కెసిఆర్కు తెలియకుండా కెటిఆర్ కొన్ని వేల కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు.

మెదక్ ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపికి అమ్ముడుపోయిందని, అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపిలు రాకుండా రెండూ ఒక్కటై మోడీ, అమిత్షాతో కెసిఆర్ ఒప్పందం కుదుర్చుకొని తన



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

కూతురు కవితను జైలు నుండి విడుదల చేయిం చ ు క ు న్నా ర ని ఆరోపించారు. ప్రజలను పక్క దారి పట్టించేందుకు సోషల్ మీడియాలో కెటిఆర్ ప్రచారాలు చేసినా ప్రజలు ఎవరూ నమ్మర న్నారు. అసెంబ్లీకి రాని కెసిఆర్ ప్రతిపక్ష నేతగా ఉండి లాభం లేదని, కనీసం గజ్వేల్ ప్రజలకైనా ఎమ్మెల్యేగా ఉండి కనబడక పోవడం ఆయన నియంత పాలనకు నిదర్శనమన్నారు. కెటిఆర్ హైడ్రా గురించి, మూసీ గురించి మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ తనకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

# రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

## పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ రిజర్వేషన్లకు ఏనాడు వ్యతిరేకం కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశానికి ఏమీ చేయకున్నా చాలా చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నాడని ఆరోపించారు. అనసురాగ్ ఠాకూర్ జవహర్, ఇందిరాలపై రిజర్వేషన్ వ్యతిరేకులని చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మరని ఆయన అన్నారు.

# 15శాతం వృద్ధి లక్ష్యం

>> కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకునినిర్థిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నతస్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందని పైకి తీసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్ దోహద పడాలన్నారు. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది. ఆయా రంగాల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులు మనమే తీర్చాలి, కొన్ని రంగాల్లో దశాబ్దన్నర పాటు బకాయిలు చెలిస్తునే ఉండాలన్నారు. 018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది. 2019-24 మధ్య ఎపి ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక, ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. అస్తవ్యస్థ ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కొల్పోయారు. నాణ్యతలేని మధ్యం, గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు. వైకాంగ్రెస్పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికలకకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ల్యాండ్టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపటం ప్రారంభించటమే అన్నారు. మొత్తంగా ప్రజల విశ్వాసాన్ని ముఖ్యంగా పెట్టుబడులదారులల నమ్మకాన్ని ప్రభావిత పరచి. వారిని గందరగోళానికి గురిచేసిందన్నారు. ఆదాయ వృద్ధి పరిమితంగా ఉన్నప్పటికి ఖర్చులు అపరిమితంగా ఉన్నాయన్నారు. అప్పులు చెల్లింపు బాధ్యతలు బాగా పెరిగాయన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు. రాష్ట్ర పరిస్దితిని అర్దం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు. నిధుల మళ్ళింపు, అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పటికి అధిక పన్నులు విధించడం, విద్యుత్తు రంగంలో రుణాలు పెరగడం, మూలధన వ్యయాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా ఆర్థిక దుర్వినియోగానికి కారణమై, చివరకు ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీసింది. వనరులలో అపారమైన అంతరాన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకొని తరచూ పూరించడానికి ప్రయత్నించడం. ప్రభుత్వ వ్యయంపై ఖర్చు చేయమనని ఒత్తిడి చేయడం ద్వారా ఈ ప్రక్రియలో కార్పొరేషన్లను బలహీనపరచడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్దితి దెబ్బతిన్న కారణంగా బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున, చాలా మంది విక్రేతలు, కాంట్రాక్టర్లు ఉపశమనం కోసం గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి, ప్రభుత్వంపై కేసులను దాఖలు చేసారన్నారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలచ్యాయన్నారు. అనేక కేసుల్లో అధికారులపై వ్యక్తిగత హాజరు. అరెస్ట్ వారెంట్లతో కూడిన ధిక్కార కేసులు నమోదైన ఫలితంగా బూర్యోక్రసీని అవమానించడం .వారిని బలిపశువులను చేయడంతో పాటు పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా నిరుత్సాహ పరిచారు. మూలధన వ్యయాన్ని తగ్గించి గత ప్రభుత్వ హయంలో జలవనరులు, రవాణా, రోడ్లు, భవనాలు వంటి శాఖల నిధుల కొరత కారణంగా ఎలాంటి పనులు చేపట్టలేకపోయాయన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ది రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5శాతానికి పెరిగిందన్నారు. మూల ధనం వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతానికి క్షిణించింది. ప్రజాస్వామ్యాన్ని పునః స్దాపించడానికి, అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 5 కోట్లు మంది ప్రజలు చూపిన సంకల్పానికి అభినందించాల్సి ఉందన్నారు. ఈ సంక్షోభసమయంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు. గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రకటించారు. తూరు, పశ్చిమగోదావరి, కోనసీమ అంబేద్కర్ జిల్లా, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురైనట్లు వివరించారు. 4,137 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. 1.06లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురైనట్లు తెలిపారు. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కుడా దెబ్బతిన్నాయి.. అల్లూరి జిల్లాలోని కొన్ని చోట్ల వరద ప్రభావం ఉందన్నారు., ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వ సహాయక శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. శిభిరాల్లో ఉన్న వారికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం. 25కేజీల బియ్యం, లీటరు పామాయిల్, కందిపప్పు, బంగాళ దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తామన్నారు. వ్యవసాయ, హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరద బాధితుల్ని పరామర్శించాలని ఆదేశించానన్నారు. ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం కారణంగా బాధితులన్ని పరామర్శించేందుకు వెళ్లలేక పోతున్నానని తెలిపారు. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశించామన్నారు. 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్ను నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని రూ. 16 లక్షల కోట్లకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని చెప్పారు.

4-10Pg5exHNWMJQEA.qxd:4-10Pg5exHNWMJQEA.qxd 1/1/02 7:03 AM Page 1



# ఇజ్రాయెల్ ప్రధాని, రక్షణమంత్రే ఇరాన్ టార్గెట్!



**టెహ్రాన్, అక్టోబరు 3:** లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై విరుచుకుపడి నిర్వీర్యంచేసిన ఇజ్రాయెల్‌కు ఇపుడు కొత్తచిక్కువచ్చింది. నిన్నటివరకూ ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖొమైనీయే మా టార్గెట్ అని ప్రకటించుకున్న ఇజ్రాయెల్‌కు ధీటుగా ఇపుడు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పాటు రక్షణ మంత్రి యోవ్ గ్యాలంట్‌లే తమ టార్గెట్ అని చెపుతోంది. వారితో పాటు ఇజ్రాయెల్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కమాండర్లను కూడా మట్టుబెట్టాలని ఇరాన్ టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి ఒక పోస్టర్ కూడా సోషల్‌మీడియా ఎక్స్‌లో చక్కర్లు కొట్టింది. అయితే ప్రభుత్వం నుంచి ఈ పోస్టర్‌పై ఎలాంటి స్పందన రాలేదు. అయితే ఇరాన్ మాత్రం సీనియర్ ఇజ్రాయెల్ లీడర్లు తమపై దాడికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, నెతన్యాహు అని స్పష్టంగా చెప్పక పోయినా సీనియర్లే మా టార్గెట్ అని చెపుతోంది. అలాగే చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ హెర్జి హాలేవి, ఆయన డిప్యూటీ ఆమిర్ బారామ్ ఉత్తర, దక్షిణ, సెంట్రల్‌కమాండ్‌మేజర్ జనరళ్లు ఓరి గోర్డిన్, యెహుదా ఫాక్స్, ఎలీజర్ తోలేదాని తదితరులు కూడా ఇరాన్ టార్గెట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తమ టార్గెట్‌లో ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ చీఫ్ అహరాన్ హాలివాకూడా టార్గెట్‌చేసుకున్నట్లుగా వ్యూహాలు స్పష్టం అవుతున్నాయి.

ఈ జాబితా సహేతుకమైనదే అయితే ఇరాన్ తన శత్రుదేశం ప్రధాని బెంజమిన్ నెతన్యాహును టార్గెట్‌చేస్తూ నేరుగా స్పందిస్తుందని పరిశీలకుల అంచనా. అయతుల్లా ఖొమైనీయే మా టార్గెట్ అని చెపుతున్న ఇజ్రాయెల్‌కు ఇపుడు మరింతగా ఈ దాడులనుంచి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది.

ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా ఎలైట్ రాద్వాన్ ఫోర్స్ చీఫ్‌ను టాప్ కమాండర్లను అంతంచేసామని ప్రకటించుకుంది. మొత్తం 11 మంది హెజ్‌బొల్లా కమాండర్లను మట్టుబెట్టామని ఐడిఎఫ్ తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. ఇరాన్ భారీ ఎత్తున దాడులుచేసిన తర్వాత ఇరాన్ స్పందిస్తూ తమపై దాడిచేసి ఇరాన్‌పెద్ద తప్పుచేసిందని ప్రకటించింది. రక్షణమంత్రి గ్యాలంట్‌ను టార్గెట్‌చేస్తూ ఈ దాడికి ఆతడే కారకుడని ప్రకటించింది. గాజా స్ట్రిప్‌పై దాడిచేసి లక్షలాదిమంది పౌరుల హత్యకు కారణ మయ్యాడని ఇరాన్ ఆరోపించింది. అయితే గ్యాలంట్ పాలస్తీనియన్లను జంతువులు అంటూ సంభోదించడం ఇరాన్‌కు ఆగ్రహం కలిగించింది. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో లెబనాన్‌లోని 19900 మంది చనిపోయారు. మరో తొమ్మిది వేలమందికిపైగా తీవ్ర గాయాలపాలయినట్లు తేలింది. అలాగే పాలస్తీనా ఆరోగ్యశాఖ కథనం ప్రకారం ఇజ్రాయిల్ దాడుల్లో 41 వేలమంది మహిలలు, చిన్నారులుతో సహా పౌరులు చనిపోయారని ప్రకటించింది.



## సిరియా తీరంలోని ఆయుధ డిపోపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

**డమాస్కస్, అక్టోబరు 3:** తన దేశానికి ముప్పు పొంచి ఉందని భావించిన ప్రతి లక్ష్యంపై ఇజ్రాయెల్ వరుస దాడులు చేస్తోంది. గాజా, లెబనాన్, సిరియాలోని తన శత్రువులను మట్టు బెడుతోంది. గురువారం సిరియా పశ్చిమతీరం లోని ఆయుధగారంపై బాంబుల వర్షం కురిపించిందని సమాచారం. హెజ్‌బొల్లాకు అధునాతన ఆయుధాల బదలీని అడ్డుకోవడమే ఈ ఆపరేషన్ లక్ష్యమని ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపాయి. బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం హెజ్‌బొల్లా గ్రూప్‌పై వరుస దాడులు చేస్తూ అగ్ర కమాండర్లను హతమారుస్తోంది. ఆ గ్రూప్ చీఫ్ హాసన్ నస్రల్లా కూడా ప్రాణాలు కోల్పోయాడు.

ఇలా వరుసగా దెబ్బతీస్తున్నప్పటికీ.. హెజ్‌బొల్లా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. దాంతో దాని ఆయుధాల సరఫరాను దెబ్బతీసే లక్ష్యంతో ఈ డిపోను టార్గెట్ చేసినట్లు సమాచారం. సిరియా తీరప్రాంత నగరాలపై జరిగిన దాడికి సంబంధించిన చిత్రాలు కొన్ని వెలుగులోకి వచ్చాయి.

## మాజీ మంత్రి హత్యకేసులో మాజీఎమ్మెల్యేకు జీవితఖైదు

**పాట్నా,అక్టోబరు 3:** బీహార్ కేబినెట్‌లోని మాజీ మంత్రి బ్రిజ్‌బిహారీ ప్రసాద్ హత్యకేసులో మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ శుక్లా అలియాస్ మున్నా శుక్లాతోపాటు మరొకరికి సుప్రీంకోర్టు యావజ్జీవశిక్షను ఖరారుచేసింది. పాట్నాహైకోర్టు 2014లో ఇచ్చిన ఉత్తర్వులను పాక్షికంగా రద్దుచేసింది. ఆనాడు హైకోర్టు ఈకేసులో నింది తులయిన ఎనిమిది మందిపై అభియోగాలు కొట్టివేసింది. తాజాగా సుప్రీం విచారణలో సమాజీ ఎంపి సురజ్‌భాణ్‌సింగ్; మరో ఐదు గురిని కొట్టివేయడాన్ని సమర్థించినా మాజీ ఎమ్మెల్యే మరొకరికి మాత్రం ప్రత్యక్షప్రమేయం ఉన్నందున వారికి జీవితఖైదు శిక్షను విధించింది. 55 ఏళ్ల మున్నా శుక్లాకు నేరచరిత్ర ఉంది. ఆతని సోదరులు ఛోటన్ శుక్లా, భుత్కన్ శుక్లాలు నేరపూరిత గ్యాంగ్‌లకు నాయకత్వం వహించేవారు. ఛోటన్ గ్యాంగ్‌వార్‌లో హతుడ య్యాడు. మరోసోదరుడు భుత్కన్ గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్ జి కృష్ణయ్య హత్యకేసులో నిందితుడు. వైశాలిజిల్లాలోని లాల్‌గంజ్ అసెంబ్లీ స్థానంనుంచి మున్నా శుక్లా ఎన్నికయానయరు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో వైశాలిస్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయ్యారు. 26 ఏళ్లక్రితం 1998 జూన్ 13వ తేదీ రబ్రీదేవి ప్రభుత్వంలోమంత్రిగాపనిచేసిన బ్రిజ్‌బిహారి ప్రసాద్ హత్యకు గురయ్యారు. ఐజిఐఎంఎస్ క్యాంపస్‌లో తిరుగుతున్న సమయంలో ఆయన్ను హత్యచేసారు. మంత్రి బ్రిజ్‌బిహారి ప్రసాద్ కూడా దేవేంద్ర దూబే హత్యకేసులో నిందితుడు. విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన కుంభకోణంలో అరెస్టుచేసిన తర్వాత బ్రిజ్‌బిహారి ఛాతీలో నొప్పి రావడంతో ఐజిఐ ఎంఎస్‌లో చేరారు. పాట్నాలోని గర్దానిబాగ్ పోలీసులు ఈ హత్యకు సంబంధించి కేసు నమోదుచేసారు. మంతు తివారి, భూపేంద్ర నాథ్ దూబే, శ్రీప్రకాష్‌శుక్లాలు ఒక అంబాసిడర్ కారులోను, ఒక ఎస్‌యువిలోను వచ్చి బ్రిజ్ బిహారిపై విచక్షణారహితంగా కాల్పులుజరిపారు. మంత్రిగా ఉన్న బ్రిజ్‌బిహారి బాడీగార్డుకూడా ఈ సంఘటనలో చనిపోయాడు. ఈకేసులో నమోదయిన ఎనిమిది మంది నిందితుల్లో ఆనాటి ఎమ్మెల్యే మున్నా శుక్లాతోపాటు సూరజ్‌భాన్ సింగ్‌కూడా ఉన్నారు.

# అశోక్ తన్వర్ ఘర్ వాపసీ

## గంటలోపే కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపి



**చండీఘర్, అక్టోబరు 3:** లోక్‌సభ మాజీ ఎంపి అశోక్ తన్వర్ బిజెపినుంచి కాంగ్రెస్‌లోకి మారారు. గత జనవరిలోనే బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన తన్వర్ మళ్లీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి గెలిచి సిర్సాన ఎంపిగా కూడా కొనసాగారు. హర్యానా కాంగ్రెస్ చీఫ్‌గా కూడా పనిచేసిన అశోక్ తన్వర్ ఆ తర్వాత పార్టీనివీడారు. 2014 నుంచి 2019 వరకూ ఆయన హర్యానా పిసిసి చీఫ్‌గా పని చేసిన తన్వర్ ఆతర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆపార్టీనుంచి మరుసటి సంవత్సరమే ఆమ్ ఆద్మీపార్టీలో చేరారు. ఆపై ఆప్‌నుకూడా వీడి లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపిలో చేరిపోయారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన పార్టీని వీడి బిజెపిలో చేరారు. ఆప్‌నుంచి వైదొలిగిన వెంటనే బిజెపిలో చేరి సార్వత్రిక ఎన్నికల్లో సిర్సానుంచి పోటీచేసి కాంగ్రెస్‌చీఫ్ కుమారి సెల్జా చేతిలో ఓటమి పాలయ్యారు. బిజెపి ప్రచార కమిటీలో కూడా పనిచేసిన తన్వర్ స్టార్ క్యాంపెయినర్‌గా కూడా బిజెపికి ఓట్లు అడిగిన అశోక్ తన్వర్ చివరకు మా పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఈసందర్భంగా ప్రకటించింది. అశోక్‌తన్వర్‌కు ఎంఫిల్, పిహెచ్‌డి డిగ్రీలున్నాయి. జవహర్‌లాల్‌నెహ్రూ వర్సిటీలో ఆయన చదువుకున్నారు. ఎన్‌ఎస్‌యుఐనుంచి ఆయన రాజకీయ జీవితంప్రారంభించారు. కాంగ్రెస్ యువజన విభాగం, ఐవైసి తదనంతరం పిసిసిలోకి వచ్చారు. గురువారం ఉదయమే తన్వర్ బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంచేసారు. కేవలం గంటసమయంలోనే ఆయన కాంగ్రెస్ ర్యాలీలో కనిపించారు. రాహుల్‌తో కలిసి వేదికపై ఆయన ఘర్‌వాపసీ అవుతున్నట్లు తెలిపారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చివరిరోజున తన్వర్ బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అందరినీ విస్మయానికి గురిచేసింది. బిజెపి మూడోసారి అధికారంలోకి రావాలనిచూస్తుంటే కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారం చేపట్టేందుకు కసరత్తులు ముమ్మరంచేసింది.

## సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్‌కు 12నెలలు జైలు



**సింగపూర్, అక్టోబరు 3:** భారత సంతతికి చెందిన సింగపూర్ మాజీ మంత్రి ఎస్ ఈశ్వరన్‌కు గురువారం సింగపూర్ హైకోర్టు 12 నెలలపాటు జైలుశిక్ష విధించింది. ఆయన మంత్రిగాపనిచేసిన కాలంలో ఇద్దరు వ్యాపారవేత్తలనుంచి గడచిన ఏడేళ్లకాలంలో సుమారు 4,03,300 సింగపూర్ డాలర్ల విలువైన బహుమతులు అందుకున్నారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. 62 ఏళ్ల ఈశ్వరన్ తనపై నమోదుచేసిన అభియోగాలు కొట్టివేయాలని తాను నిర్దోషినని అభ్యర్థించారు. అంతేకాకుండా ఆయనపై గత సెప్టెంబరు 24న విచారణ మొదటి రోజున కోర్టుప్రొసీడింగ్స్‌కు అంతరాయం కలిగించారన్న అభియోగం కూడా ఉంది. మొత్తం 56 మంది ప్రాసిక్యూషన్ సాక్షులను ఈకేసులో కోర్టు విచారణచేసింది. జస్టిస్ విన్సెంట్ హూంగ్ మాట్లాడుతూ ప్రాసిక్యూషన్, డిఫెన్స్ వాదనలు విన్న తర్వాత ఇరువురి వాదనలను పరిగణనలోనికి తీసుకుని శిక్షార్హమైన నేరం అయినందున మాజీ మంత్రి శిక్షార్హుడేనని నిర్ధారించింది. మాజీ మంత్రి తన హోదాను దుర్వినియోగంచేసి 3.13,200 డాలర్ల బహుమతులు తీసుకున్నారని ఏకీభవించారు. ఒకప్రజాప్రతినిధి తన హోదాకు తగినట్లు వ్యవహరించలేదని, దిగజారుడుప్రమాణాలు అనుసరించి దేశ సమైక్యతకు భంగం కలిగించారని అభిప్రాయపడింది. అంతే కాకుండా ఈశ్వరన్ తనపై నమోదయిన అభియోగాలు అబద్ధం అంటూ బహిరంగప్రకటనలు చేయడాన్నికూడా తప్పుపట్టారు. ప్రధానమంత్రికి రాసిన లేఖలో ఈశ్వరన్ తనపై అభియోగాలు తప్పు అని తాను అమాయకుడినని అవసరమైతే తాను వైదొలుగుతానని పేర్కొన్నారు. అయితే జడ్జిమాత్రం మాజీ మంత్రి కచ్చితంగా ఈ అభియోగాలకు శిక్షార్హుడేనని ప్రకటించింది. మంత్రి తరపున న్యాయవాది దావిందర్‌సింగ్ తన క్లయింట్‌కు ఎనిమిది వారాలకు మించిశిక్ష వేయవద్దని కోరారు.

అయితే ప్రభుత్వం తరపున వాదించిన డిప్యూటీ అటార్నీ జనరల్ తాయ్‌వేయిష్యాంగ్ ఆరునుంచి ఏడునెలల జైలుశిక్ష వేయాలని డిమాండ్‌చేసారు. అక్టోబరు ఏడవ తేదీలోపు లొంగిపోవాలని కూడా ఆదేశించారు. అవినీతి కార్యకలాపాల పరిశోధక బ్యూరో (సిపిఐబి) మొదట ఈశ్వరన్ వ్యవహారాన్ని దర్యాప్తుచేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. పదినెలల తర్వాత ఈశ్వరన్‌పై అభియోగాలు కోర్టుకు దఖలుపడ్డాయి. అధికారంలో ఉన్నపీపుల్స్ యాక్షన్ పార్టీకి చెందిన రాజకీయ వృద్ధనాయకుడుగా ఈశ్వరన్ కొనసాగుతున్నారు. గత జనవరిలోనే ఆయన పార్టీకి రాజీనామా చేసారు. ప్రభుత్వ నిధులు 3,80,305.95 సింగపూర్ డాలర్ల నిధులు దుర్వినియోగం చేసారని అభియోగాలు నమోదయ్యాయి. బహుమతుల్లో ఖరీదైన వైన్, విస్కీ బాటిళ్లు, గోల్ఫ్‌క్లబ్లు, బ్రాంప్టన్ బైస్కిల్‌వంటివి ఆయన్నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సిపిఐబి కోర్టుకు నివేదించింది.

## పేషెంట్లుగా వచ్చి వైద్యుణ్ణి హత్యచేసిన దుండగులు



**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఆసుపత్రిలో చికిత్సకు చేరిన ఇద్దరు టీనేజర్లు రాత్రిపొద్దుపోయాక 55 ఏళ్ల ఆసుపత్రి వైద్యుడినే హత్యచేసి పరారయ్యారు. జైత్‌పూర్ కాలనీలో ఉన్న నిమా ఆసుపత్రికి ఇద్దరు టీనేజర్లు వచ్చారు. తన కాలికి అయిన గాయానికి కట్టు మార్చాలని కోరాడు. అంతకుముందు ఆటీనేజనరును ఆసుపత్రిలోనే చికిత్సచేసారు. డ్రెస్సింగ్ అయిన తర్వాత ఈ టీనేజర్లు తమకు ప్రిస్క్రిప్షన్ కావాలని ఆసుపత్రి వైద్యుడు డా. జావేద్ అక్తర్ కేబిన్ వద్దకు వెళ్లారు. జావేద్ ఉనాని వైద్యునిగా ఆప్రాంతంలో క్లినికల్ సేవలు అందిస్తున్నాడు. కొన్ని నిమిషాల తర్వాత సిబ్బంది గజాలా ప్రవీణ్, ఎండి కమిల్‌లకు తుపాకీ కాల్పులు వినిపించాయి. వెంటనే డాక్టర్ కేబిన్‌వద్దకు పరుగులు తీయగా డాక్టరు తలనుంచి రక్తస్రావం అవుతున్నట్లు చూసారు. వెంటనే పోలీసులకు ఫోన్‌చేసారు. నిందితులు ఇద్దరూ కూడా 16 లేదా 17 ఏళ్లవయసు వారని తేలింది. ఈ హత్య ఒక టార్గెట్ హత్యగా భావిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ముందురోజురాత్రి నిందితులు వచ్చి రెక్కీ నిర్వహించారని తెలుసుకున్న పోలీసులు ముందు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. ఢిల్లీఆసుత్రిలో వైద్యుని హత్య ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి అస్త్రాన్ని అందించింది. ఢిల్లీలో శాంతిభద్రతల నిర్వహణలో కేంద్రం, లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనాలు విఫలం అయ్యారని ఆరోపణలు గుప్పించారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నేరరాజధానిగా మారుతోంది. గ్యాంగ్‌స్టర్లు యధేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. దోపిడీ బెదిరింపులు కాల్పులు నిత్యకృత్యం అయ్యాయి. ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యా యని విమర్శించారు. రెసిడెంట్ డాక్టర్ల సమాఖ్య ఇందుకు సంబంధించి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. డాక్టర్లనే ఎందుకు టార్గెట్‌చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. నిమా ఆసుపత్రిలోని డాక్టరును పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి హత్యచేసారని బియుఎంఎస్ వైద్యుడుగా డాక్టర్ అఖ్తర్ అందరికీ తెలుసునని అన్నారు.

## ముడా స్కాం.. సిద్ధరామయ్యపై మరో ఫిర్యాదు



**బెంగళూరు, అక్టోబరు 3:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్నది. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్య ముడా స్కామ్‌లో సాక్ష్యాలను తారుమారు చేశారనే ఫిర్యాదు నమోదైంది. ముడా కేసులో ఫిర్యాదుదారుల్లో ఒకరైన ప్రదీప్ కుమార్ ఈ మేరకు ఇడికి ఫిర్యాదు దాఖలు చేశారు. ఇక తాజా ఫిర్యాదులో సిఎం కుమారుడు యతీంద్ర పేరును సైతం జోడించడం గమనార్హం. ఇదిలా ఉండగా ముడా కుంభకోనం కేసులో విచారణ ఎదుర్కొంటున్న సిద్ధరామయ్య ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. మైసూరులోని చాముండేశ్వరి ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రజలు అమ్మవారి ఆశీస్సులు ఉన్నంత వరకు తనను ఎవరూ ఏమీ చేయలేరని తప్పు చేసి ఉంటే ఇంతకాలం రాజకీయాల్లో ఉండడం అసాధ్యమన్నారు. జెడిఎస్ ఎమ్మెల్యే ముడా సభ్యుడు జెటి దేవెగౌడకు నిజం ఏమిటో తెలుసు కాబట్టే వేరే పార్టీలో ఉన్నా నిజం మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. దేవెగౌడ సైతం సిద్ధరామయ్యకు మద్దతుగా మాట్లాడుతూ బిజెపిపై విరుచుకుపడ్డారు.

## నేడు అధికార నివాసం ఖాళీచేయనున్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ శుక్రవారం తన అధికారిక సిఎం నివాసాన్ని ఖాళీచేయనున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి అశోక్‌మిట్టల్ ఇంట్లో నివసించాలని నిర్ణయించారు. ఆయన నివాసం న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. కేజ్రీవాల్‌కు వివిధ పనుల నిర్వహణ పరంగా ఈ నివాసం ఎంతో అనువుగా ఉంటుందని ఈ ఇంటినే ఎంపిక చేసుకున్నారు. న్యూఢిల్లీ నియోజక వర్గానికి సమీపంలో ఉండే ఇంటికోసం అన్వేషించిన కేజ్రీవాల్‌కు అశోక్ మిట్టల్‌నివాసం ఎంపికఅనువుగా కనిపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే మిగిలి ఉన్నందున కేజ్రీవాల్ తన సమయాన్ని వనరులను ఉపయోగించుకునేందుకు అనువుగా ఉండే ఇంటికోసం వెతికి చివరకు మిట్టల్ ఇంటికి చేరుతున్నారు.

## ఐదుదేశాల్లోని బంగ్లా రాయబారుల రీకాల్

**ఢాకా,అక్టోబరు 3:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం వివిధ దేశాల్లో ఉన్న తమ దేశ రాయబారులను వెంటనే రీకాల్‌చేసింది. వీరంతా వెంటనే వెనక్కురావాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ఆదేశాలు జారీచేసింది. దక్షిణాసియా దేశంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితిలో ఏర్పడిన తాత్కాలి ప్రభుత్వం ఇపుడు విదేశాంగశాఖప్రక్షాళనలో పడింది. బ్రస్సెల్స్, కాన్‌బెర్రా, లిస్బన్, న్యూఢిల్లీ, ఐక్య రాజ్యసమితిలో శాశ్వత రాయబారులను వెంటనే వెనక్కురావాలని ఆదేశించింది. వారంతా వారి బాధ్యతలను అప్పగించి వెంటనే వెనక్కురావాలని విదేశాంగశాఖలోని అధికారి ఒకరు తెలిపారు. బ్రిటన్‌లోని సైదా మునా తస్నీమ్‌ను వెనక్కి పిలిపించిన ఢాకా ప్రభుత్వం ఇపుడు మరికొందరు దౌత్యవేత్తలను వెనక్కిపిలిచింది. రిజర్వేషన్ల ఘర్షణలు కాస్తా రాజకీయ రంగు పులుముకుని షేక్ హసీనా ప్రభుత్వం వైదొలిగేందుకు దారితీసిన సంగతి తెలిసిందే.

# ఈశా ఫౌండేషన్‌పై దర్యాప్తు ఆపండి

## మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే



**చెన్నై, అక్టోబర్ 3:** మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఈశా ఫౌండేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫౌండేషన్‌పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసుల్ని మద్రాస్ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది. దీనిపై తాజాగా కోర్టులో విచారణ జరిగింది. హైకోర్డు ఆదేశాలను అనుసరించి ఫౌండేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని వెల్లడించింది. ఇక ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసింది. కోయంబత్తూర్‌లో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూర్ వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంతి ప్రొఫెసర్ కామరాజ్ మద్రాస్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండిపోయాన్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని కోయంబత్తూర్ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదని కుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్యమానసికంగా ప్రభావితమైనట్లు పిటిషన్ తెలిపారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని, అలా చేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచి బయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలంఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు.

విచారణలో భాగంగా జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసినఫొటో చూసిన న్యాయమూర్తులు ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ పరిణామాల వేళ ఫౌండేషన్ ప్రకటన విడుదలచేసింది. పెళ్లిచేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది. అలాగే హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించింది. ఫౌండేషన్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ సుమారు 150 మంది పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించి, ప్రతి మూల శోధించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని కోరిన నేపథ్యంలో పోలీసు చర్యలను ఆపాలని సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

## జైలులో ఖైదీలపై కుల వివక్ష తగదు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** కారాగారాల్లో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదని సుప్రీం కోర్టు పేర్కొంది. తమ నిబంధనల ప్రకారం ఖైదీలతో ఆయా రాష్ట్రాలు ప్రవర్తిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. జైలులో కులప్రాతిపదికగా వివక్ష, పని విభజన ఉందంటూ ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కులం ఆధారంగా ఊడ్చడం, శుభ్రంచేయడం వంటి పనులను అప్పగిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. వీటిలో ఊడ్చడం, మురుగు శుభ్రం చేయడం వంటి పనులను అట్టడుగువర్గాలకు అప్పగిస్తున్నారని.. వంట చేయడం వంటి ఇతర పనులను అగ్ర వర్ణాలకు కేటాయిస్తున్నట్లు ఆరోపించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది.

కులం ఆధారంగా పనుల్లో వివక్ష చూపడం అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 15ను అతిక్రమించడమేనని వ్యాఖ్యానించింది. ఇలాంటి నిబంధనలను అమలుచేస్తున్న ఆయా రాష్ట్రాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పనులు విభజనకు దారితీస్తాయని.. కులం ఆధారంగా పనులు కేటాయించడం ఆమోదయోగ్యం కాదని హితవు పలికింది. ఇది సమానత్వానికి వ్యతిరేకమని తెలిపింది. ప్రమాదకర పరిస్థితుల్లో ఖైదీలను మురుగు ట్యాంకులు శుభ్రంచేయడానికి అనుమతించరాదని పేర్కొంది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రంతోపాటు యుపి, పశ్చిమ బెంగాల్ సహా 11 రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వివక్షకు సంబంధించి కేసులను పరిష్కరించడంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. ఖైదీలను న్యాయప్రకారం.. పనులను కేటాయించాలని సుప్రీం ఆదేశించింది. ఇలాంటి నిబంధనలను సవరించాలని ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.

## మణిపూర్‌లో ఇద్దరు బందీల విడుదల

### తొలిసారి హత్తుకున్న మైతీ, కుకీలు

**ఇంఫాల్, అక్టోబరు 3:** జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో అరుదైన సంఘటన జరిగింది. పొరపాటున కుకీ ప్రాంతంలోకి ప్రవేశించిన మైతీ యువకులను ప్రాణాలతో విడిచి పెట్టారు. ఈ నేపథ్యంలో ఘర్షణలు మొదలైన తర్వాత తొలిసారి మైతీ, కుకీ సభ్యులు ఒకరినొకరు హత్తుకున్నారు. సెప్టెంబరు 27న మైతీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరో మైతీ వ్యక్తితో కలిసి జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు హాజరయ్యేందుకు అస్సాం రైఫిల్స్ క్యాంప్‌నకు బయలు దేరారు. అయితే గూగుల్ వ ా ్య ఎ్ ్ ఎ ఆధారపడిన వారు పొరపాటున కాంగ్‌పోక్పిలోని కుకీ ఆధిపత్య గ్రామంలోకి ప్రవేశించారు.

ఈ నేపథ్యంలో కుకీ గ్రామ వలంటీర్లు వారిని నిర్బంధించారు. ఒక వ్యక్తిని తర్వాత విడుదల చేశారు. కాగా, ఇద్దరు మైతీ వ్యక్తుల నిర్బంధం గురించి సిఎం బీరెన్ సింగ్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో వారి విడుదల కోసం అన్ని ప్రయత్నాలు చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని కుకీ సివిల్ సొసైటీ గ్రూప్ కమిటీల గిరిజన ఐక్యత సంఘం మధ్యవర్తిత్వం వహించింది. ఇంఫాల్ జైలులో ఉన్నకుకీ జో ఖైదీలందరిని వారి ఆధిపత్య ప్రాంతమైన చురచంద్‌పూర్‌కు తరలించాలని, కాంగ్‌పోక్పి జిల్లాలోని ఫైలెంగ్ మోంగ్‌లో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇద్దరు మైతీలను నిర్బంధించిన కుకీ గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

**e-Proc.Short (3days) /NIT No.756/09/E/TO/2024-25, Dt.01-10-2024**

Battery Chargers repair various pump houses, Paintings, Concrete Blocks, MS Grills, Public Address Systems, Traffic Signal Repairs, Compound Wall, School toilet Repairs, 1 to 25 divisions fountain Maintainance, Mural Arts, CC Roads, Drains, Culvert, Zebra crossing, Sign boards, Speed breakers Motor repairs, O&M etc., Est.Rs.241.54 Lakhs.

| | | |
|---|---|---|
| Download start date & time | 04-10-2024 from 10.30 A.M. | 05-10-2024 from 3.30 P.M. |
| Download end date & time | 08-10-2024 upto 10.30 A.M. | 21-10-2024 upto 10.30 A.M. |
| Bid Submission Closing Date&Time | 08-10-2024 upto 11.00 A.M. | 21-10-2024 upto 11.00 A.M. |
| Bid opening date & time | 08-10-2024 after 11.30 A.M. | 21-10-2024 after 11.30 A.M. |

**Contact Nos. 9849906481, 9849908296.**
Further details can be seen at www.apeprocurement.gov.in
COMMISSIONER

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆదిలక్ష్మీ అమ్మవారి రూపంలో కొలువుతీరిన అమ్మవారికి కుంకుమార్చన చేసి ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారి కరుణా కటాక్ష వీక్షణలుకు భక్తులు పాత్రులు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఈఓ శోభారాణి, ఆలయ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం పూర్ణమార్కెట్ దగ్గర గల శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయ ఈవో సిబ్బంది స్వాగతం పలికారు. అమ్మవారి తీర్థప్రసాదములు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో కోట వీధి యూత్ స్టార్స్ ఆధ్వర్యంలో శ్రీ విజయదుర్గాదేవి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. 34వ వార్డు పరిధిలో శ్రీమనోరమ థియేటర్ దరి శ్రీషిరిడి సాయిబాబా ధ్యాన మందిరంలో జరిగిన విజయదశమి వేడుకలు షిరిడి సాయిబాబా వారి 106వ సమాధి మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్: పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ హరిబాబుకు..

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున పరామర్శించారు. ఇటీవల హరిబాబు గుండె సంబంధించిన శాస్త్రచికిత్స చేయుంచుకున్నారు. ఈనేపథ్యంలో విశాఖపట్నంలోని ఆయన నివాసానికి నాగార్జున వెళ్లియోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఉన్నారు.

## శరన్నవరాత్రుల ఉత్సవాలను ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మండపంలో శ్రీ గణపతి పూజ పుణ్యా వచనం దీక్షసంకల్పం కలశస్థాపన, అగ్ని ప్రతిష్ట హోమాలు అమ్మవారు కుంకుమ పూజలు ప్రారంభించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు డిసి, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.సుజాత ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు మొదటి రోజు ఉచిత భోజనం, విరాళదాత దాడి ఆదిశివ నూకరాజు, కాంద్రేగుల యోగ వినోద్‌కుమార్, అన్న సమారాదాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఅర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నకర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు బిజెపి జిల్లా అధ్యక్షుడు డి పరమేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు బోట్ ఇంజన్ల పంపిణీ

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

భీమిలి మండలం పెద్ద నాగమయ్యపాలెంలో రూ.59.40 వ్యయంతో 11యూనిట్ల పెద్ద బోట్ ఇంజన్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం మత్స్యకారులకు అందజేశారు. మత్స్యకారులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. పెద్ద బోట్ ఇంజన్లు బిగించడం వల్ల మరింత అధిక మత్స్యసంపద లభిస్తుందని చెప్పారు కార్పరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఈ బోట్ ఇంజన్లు సమకూర్చిన దివీస్ సంస్థను ఎమ్మెల్యే గంటా అభినందించారు. దివీస్ జనరల్ మేనేజర్ డి సురేష్‌కుమార్, భీమిలి టిడిపి అధ్యక్షుడు డిఎవన్ రాజు జెడ్పిటీసీ గాదు వెంకటప్పుడు, గరికిన పరుశురాం శరగడం అప్పారావు, యరబాల అనీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఓ. ప్లాంట్ ప్రారంభం

ఆనందపురం మండలం గంభీరంలో రూ.13.55లక్షలతో ఏర్పాటు చేసిన మంచినీటి ఆర్ఓ ప్లాంట్‌ను కూడా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈప్లాంట్ వల్ల చుట్టుపక్కల ప్రజలను రక్షిత మంచినీటి భరోసా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దివీస్ సంస్థ ఆర్ఓ ప్లాంట్‌కు నిధులు సమకూర్చింది ఈకార్యక్రమంలో గంభీరం సర్పంచ్ వానపల్లి లక్ష్మీ ఈశ్వరరావు బిఆర్‌బి నాయుడు తాత్రాజు అప్పారావు పి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ..

నక్కపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం ఉపమాకలో బ్రహోత్సవాలు గురువారం వందలాది మంది భక్తులు నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి ఉదయం స్వామి వారి ఉత్సవ కావిడను మాడ వీధుల్లో వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు పసుపు కుంకుమ కొబ్బరి కాయలు సమర్పించుకున్నారు. పల్లకిలో తిరువీధి సేవ జరిగింది. సాయంత్రం పల్లకి లో సుదర్శన పెరుమాళ్లను పుట్టమన్ను తీసుకువచ్చేందుకు వెళ్లారు. విశ్వాక్షేణ పూజ నిర్వహించి అంకురార్పణ పూజ చేశారు. రాత్రి తిరువీధి సేవ జరిగింది. ఈకార్యక్రమంలో బ్రహ్మోత్సవాల లాంచనం ప్రారంభం అయ్యాయని ప్రధాన అర్చకులు వరప్రసాద్ తెలిపారు. ఈ పూజల్లో కృష్ణమాచార్యులు శేషాచార్యులు భక్తులు పాల్గొన్నారు. మూడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని అర్చకులు చెప్పారు. టీటీడీ ఘనంగా ఏర్పాటుచేసింది. ఉత్సవాలు చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకోవడంతో గోవింద నామస్మరణతో మారుమ్రోగింది.

## రోజుకు 90ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

7వ పేజీ తరువాయి..

అప్రమత్తం చేస్తూపనుల్లో జోరు పెంచాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించుకొని ముందు కెళ్లాలని మరింత పురోగతి సాధించాలని సూచించారు. లేఅవుట్ల వారీగా సాంకేతిక సమస్యలను అధిగమించాలని జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎమినిటీస్ సెక్రటరీ లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా స్థాయి అధికారులకు చెప్పారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఆర్జ శ్రీనివాస్ ఈఈ రమణ, మూర్తి, డీఈలు మండల ప్రత్యేక అధికారులు ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానం

7వ పేజీ తరువాయి..

వ్యాప్తంగా 93 శాతం మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన సచివాలయసిబ్బంది ప్రజల మన్ననలు పొందారు. ఈసందర్భంగా పింఛన్ల పంపిణీ ని నిరంతరం పర్యవేక్షించిన డీఆర్డిఏ పిడి వి మురళిని కలెక్టర్ అభినందించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎంపిడిఓలను క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలను ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. గత నెలలో కూడా జిల్లా మొదటి స్థానం సాధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో జికె వీధి మండలం 99.75శాతం పంపిణీ చేసి మొదటి స్థానం సాధించగా కూనవరం మండలం 99.29 శాతం పంపిణీతో పింఛన్ల పంపిణీ చేసి ఆఖరి 22వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ వివరించారు. ఇందులో కేవలం 588మందికి మాత్రమే వివిధ కారణాలవల్ల పంపిణీ జరగలేదని ప్రస్తుతం మరోక్కసారి గ్రామస్థాయిలో పంపిణీకి సచివాలయం సిబ్బంది కసరత్తు చేస్తున్నారని, తదుపరి ఆయా కారణాలను విశ్లేషించి నివేదికలు సమర్పిస్తే తదుపరి నెలలో వాటిపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

మదురవాడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

మారికవలస సభ స్టేషన్ నందు గల 11కేవి మారికవలస ఇండస్ట్రీయల్ ఫీడర్ మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కేవీ జెకె లేవుట్ ఫీడర్‌లపై మరమ్మత్తుల నిమిత్తము ఈ క్రింద ప్రాంతాలకు విద్యుత్ నిలువుదల చేబడునని ఆ ప్రాంతాలు మారిక వలస జంక్షన్, గ్రామం, బోర వాని పాలెం, మారిక వలస జన్నర్ కోలనీ, బోరవాని పాలెం డ్రైవర్స్ కాలనీ జెకె లేఅవుట్ కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదు కావున ప్రజలకు ఈ అసౌకర్యానికి సహకరించాలని ఆపరేషన్ జోన్ 3 విశాఖ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు.


VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **RAJAMANARGUDI RAMNATHAN RAMAMURTHY** S/O RAJAMANARGUDI KUPPUSWAMY RAMNATHAN previously called RAJAMANARGUDI RAMNATHAN RAMMURTY Resident of D.NO.43-21-7, FNO.2,ASENA TOWERS, VENKATARAJU-NAGAR, VIZAG now changed my name from RAJAMANARGUDI RAMNATHAN RAMMURTY to RAJAMANARGUDI RAMNATHAN RAMAMURTHY Henceforth I will be called as **RAJAMANARGUDI RAMNATHAN RAMAMURTHY** for all purposes.
(Ro.26151)

★ I, **POTHARA LAKSHMI** W/O POTHARA GOVIND previously called POTRA LAKSHMIO Resident of 59-4-14, NAGARALA STREET, MALKAPURAM, VIZAG now changed my name from POTRA LAKSHMIO to POTHARA LAKSHMI Henceforth I will be called as **POTHARA LAKSHMI** for all purposes.
(Ro.No.26152)

★ I, **POTHARA GOVIND** S/O POTHARA BABU previously called POTRA GOVINDHA Resident of 59-4-14, NAGARALA STREET, MALKAPURAM, VIZAG now changed my name from POTRA GOVINDHA to POTHARA GOVIND Henceforth I will be called as **POTHARA GOVIND** for all purposes.
(Ro.No.26154)

★ I, **KANCHIPATI ARUN JYOTHI** W/O KANCHIPATI SADASIVA RAO previously called GORAPALLI ARUNA JYOTHI Resident of 1-138, GORAPALLE, PENDURTHI, VIZAG now changed my name from GORAPALLI ARUNA JYOTHI to KANCHIPATI ARUN JYOTHI Henceforth I will be called as **KANCHIPATI ARUN JYOTHI** for all purposes.
(Ro.No.26155)

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## బాలాత్రిపుర సుందరి అవతారంలో శ్రీమహాలక్ష్మి దుర్గ అమ్మవారు



విశాఖపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

బాలా త్రిపుర సుందరి అవతారంలో శ్రీ మహాలక్ష్మి దుర్గ అమ్మవారు, రామ అవతారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శినం ఇచ్చారు. సీతమ్మధారలో వేంచేసియున్న శ్రీమహా గణపతి ప్రసన్నవేంకటేశ్వర శ్రీ అయ్యప్ప ,శ్రీ షిర్డిసాయిబాబా వారి దేవాలంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రులతోపాటు శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి బ్రహోత్సవాలు గురువారం నుండి ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఉదయం 6 గంటలనుండి దుర్గాహోమం, ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం తోపాటు మహాలక్ష్మి దుర్గ అమ్మవారికి అభిషేకం ,బ్రహోత్సవాలు నిర వ్రహిస్తూన్నారు. మధ్యాహ్నాం 12 గంటలకు నారాయణసేవ (అన్నధాన )కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం జి.సుశీల వారి శిష్యబృందంచే భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు,మిఠాయిలు పంపిణి



జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రముఖ గాయనీమణి అప్పాయమ్మ ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని 'అన్న సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు, ఎస్‌బిఐ మాజీ అధికారి డి.భూపతి రావు దంపతులు నగరపాలెం మథర్ థెరిస్సా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వస్త్రాలు,పండ్లు, రొట్టెలు, టవల్స్ పంపిణి చేసి ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో కొనప్రకాష్,భూపతి వెంకటరత్నం పాల్గొన్నారు.

## సీనియర్ గాయనీమణి అప్పాయమ్మకు సేవాకార్యక్రమాలతో ఘననివాళి



### -అలరించిన ఆమెకు నచ్చిన,మెచ్చిన సినీ గీతాలు

జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త

నగరానికి చెందిన సీనియర్ గాయనీమణి దెందేటి అప్పాయమ్మ ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని బాలత్రిపుర సుందరి సహితమల్లేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు ప్రసాదవితరణకు ఆర్థిక సహాయం అందచేసారు. స్వరాంజలి కృష్ణంరాజు భూషన్‌బ్రదర్స్ ఫణిభూషణ్ కళాభిమాని పట్టం వెంకటేష్, ఎఎస్‌ఐ వెంకట్, కోనాప్రకాష్ భూపతివెంకటరత్నం దంపతులు పాల్గొన్నారు. అనంతరం గురువారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో స్వర్గీయ సీనియర్ గాయణిమణి దెందేటి అప్పాయమ్మకు నచ్చిన, మెచ్చిన సినీ పాటలను 'అన్న సంగీత సాహిత్య సేవా సాంస్కృతిక అనే నూతన సంస్థ ఆధ్వర్యంలో సోమేష్ వాయిద్యసహకారంతో సినీ గీతాలు నిర్వహించి కొంత మంది మహిళా గాయనీమణులకు నూతన వస్త్రాలు అదచేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కెజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్‌అర్జున, మేడామస్తాన్‌రెడ్డి, నాంచారయ్య,గాయకుడు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ఈవెంట్ వ్యాఖ్యాతగా ఎంవిఆర్ నాగేశ్వరరావు వ్యవహరించారు.

## ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం



జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ టూటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీశివరామకృష్ణ దేవాలయంలో వేంచేఉన్న శ్రీ ఉమాదేవి అమ్మవారు శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా గురువారం బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు జి.భార్గవశర్మ సాంప్రదాయరీతిలో అమ్మవారికి కుంకుమార్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యము సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీలలితా సహస్రనామం పారాయణం చేసారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ జివి.రమాభాయి, మన్మధరెడ్డి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్ సిటీ సెక్యూరిటీ ఎండీని విధుల నుంచి తొలగింపు



### మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.రాజగోపాల్‌రెడ్డి వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

విశాఖకుచెందిన అన్ని స్టాక్ ఎక్స్చేంజిలలో మెంబర్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంగ్‌లో లిస్టెడ్ కంపెనీ అయిన స్టీల్ సిటీ సెక్యూరిటీ లిమిటెడ్ ఎండి ఆర్యను సెబీ నెలరోజుల పాటు విధులనుంచి తొలగించినట్లు ఎస్సీఎస్ఎల్ ప్రమోటర్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెకర్ జి.రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు అనంతరం సెబీ ఈ నిర్ణయం తీసుకుందని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు. ఆర్యసెబీకి సమర్పించిన తనవిద్యార్హతల సర్టిఫికేట్‌లు అన్ని నకిలీవి అని స్పష్టంగా తెలటంతో సెబీ ఈ నిర్ణయం తీసుకుంద న్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వాడుకున్న కంపెనీ డబ్బులు తిరిగి కట్టించి విధుల నుంచి పూర్తిగా వైదొలగాలని డిమాండ్ చేశారు.

## విశాఖ ఎయిర్‌పోర్ట్ క్యాబ్ సర్వీస్‌ను ప్రారంభించిన రాపిడో



విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రముఖ రైడ్ షేరింగ్ ఫ్లాట్ ఫారమ్ రాపిడో విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ప్రయాణికులకు సరసమైన సౌకర్యవంతమైన ప్రయాణ పరిష్కారాలను అందించడానికి ఎయిర్‌పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియాతో భాగాస్వామ్యాన్ని చేసుకుంది కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ రాపిడో ఎయిర్‌పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఇండియా మధ్య భాగస్వామ్యం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణీకులకు అపూర్వమైన ప్రయోజనం చేకూర్చే ఒక స్వాగతించే కార్యక్రమం అన్నారు. రాపిడో వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యంతో విమానాశ్రయంలో రాపిడో అతి తక్కువ ధర క్యాబ్‌లను పరిచయం చేయడం సాధ్యమవుతుందన్నారు. ఈత్రైమాసికం చివరి నాటికి ఈ సేవలను మరో 10 విమానాశ్రయాలకు విస్తరించాలని ప్రణాళిక వేసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా రాపిడో విమానాశ్రయాలలో ప్రత్యేక క్యాబ్ సర్వీస్ జోన్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రయాణికులు రాపిడో ప్లాట్‌పారమ్ ద్వారా సురక్షింతమైన నమ్మదగిన, తక్కువ ధర కలిగి రైడ్‌లను పొందవచ్చునని చెప్పారు.

## పండుగ కాంపైన్ ను విడుదల చేసిన సీగ్రామ్ ఆర్ఎస్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

భారతదేశంలో పండుగ ఉల్లాసాన్ని రాయల స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ కొత్త కాంపైన్ సెలబ్రేట్ లార్జ్‌ను ప్రారంభించిందితమ విలక్షణమైన స్టైల్ డిజైన్‌లను వివిధ పండుగ సంబరాలలో చేర్చాలని నేటి యువతరం ఏ విధంగా కోరుకుంటొంది కాంపైన్ చూపిస్తుంది బ్రాండ్ లివ్ ఇట్ లార్జ్‌ను ప్రారంబించింది తమ విలక్షణమైన డిజైన్‌లను వివిద పండుగ సంబరాలలో చేర్చాలని భారతదేశపు టి 20క్రికెట్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాల్గొన్న 360కాంపైన్‌ను చూపిస్తుంది దీనిలో భాగంగా సీగ్రామ్ రాయల్‌స్టాగ్ ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ ఇంటరాక్టివ్ ఏఐ ఫిల్మ్ వినూత్నమైన ఏఆర్ సదుపాయం పండగ కాన్వాస్ భారతదేశపు క్రికెట్ సూపర్‌స్టార్‌సూర్య కుమార్‌తో సంబరం చేసుకునే అవకాశం ఉంటాయి. సృజనాత్మక ఏజెన్సీ భాగస్వామి ఎఫ్‌సిబి ఇండియా సహాకాంతో రూపొందించబడింది. కాంపైన్‌లో ప్రతి అంశం యువతను లివ్ ఇట్ లార్జ్‌గా ప్రేరేపించి వారి పండుగ సంబరాన్ని కొత్త స్థాయికి తీసుకువెళ్లే లక్ష్యాన్ని కలిగి ఉంది.

## అనఘలక్ష్మి వారాహి రాజశ్యామల సన్నిదానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం



జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త

నగరంలోని విద్యోదయ పాఠశాల ప్రక్కన గల సాయి శ్రీ మేరుట్రస్ట్ సాయిదర్బార్ ప్రాంగణంలో వేంచేసి ఉన్న అనఘలక్ష్మి వారాహి రాజశ్యామల అమ్మవార్ల సన్నిధానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు మంగళధ్వని గోపూజ గణపతి పూజ వేదమంత్రాలతో అత్యంత వైభవంగా ప్రారంభించారు. శ్రీవారాహి అమ్మవారు శ్రీబాలా త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో సామూహిక కుంకుమ పూజ,శ్రీలలితా సహస్రనామం మహిళలచే నిర్వహించారు. బాలాత్రిపురసుందరి హోమం ఘనంగా నిర్వహించారు. బుధవారం నుంచి విజయదశమి వరకు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తారని అలాగే కుంకుమ పూజలు, హోమాలు ఘనంగా జరుగుతాయని మహిళలు, భక్తులు యావన్మంది పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పై కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహాన్ని పొందాలని ట్రస్టుసభ్యులు పీసపాటి శ్రీనివాస సుబ్రహ్మణ్య శాస్త్రి కోరారు. ఇతర వివరాలకోసం ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.

## వరద సహాయంలో మా గ్రామానికి తీరని అన్యాయం



### ఐటిడిఎ అధికారులకు మొరపెట్టుకున్న రత్నపురం గ్రామస్తులు

చింతూరు అక్టోబర్ 03ప్రభాతవార్త

వరద సహాయంలో తమ గ్రామానికి అధికారులు తీరని అన్యాయం చేశారని రత్నాపురం గ్రామస్తులు గురువారం ఐటిడిఎ అధికారులకు మొరపెట్టుకున్నారు. వరద ముంపులో ఉన్న తమ గ్రామానికి వరద సహాయం క్రింత నిత్యవసరాలు కాని,బియ్యం కాని,ప్రభుత్వం నష్ట పరిహారంగా మొదటి దశ ఇచ్చిన రూ.3వేలు కాని తమకు అందలేదని,తామేమి పాపం చేశామని,తమ గ్రామము కూడా వరద ముంపులో ఉందని,వాగు నీరు వెనక్కు వచ్చి తాము వరదల్లో ఇబ్బంది పడ్డామని ఐటిడిఎ ప్రాజక్టు అధికారి తమ విన్నపాన్ని మన్నించి వరద సహాయం అందజేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామస్తులు వంజం పాపరావు,వంజం రాజయ్య,కన్నారావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సుందరం ఫైనాన్స్‌తో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ భాగస్వామ్యం

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

బీమా సంస్థలో ఒకటైన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సుందరం ఫైనాన్స్‌తో తన భాగస్వామ్యం ద్వారా సుందరం ఫైనాన్స్ వినియోగదారులకు వాణిజ్య వాహనాలు కార్లు ట్రాక్టర్‌లతో సహ వివిధ రుణ విభాగాలలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అందిస్తుందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ విస్తృత శ్రేణి ఆర్థిక సేవలు ఉత్పత్తులను అందించడానికిప్రసిద్ది చెందిందని కంపెనీ బలమైన అసెట్‌బేస్ అగ్రస్థాయి క్రెడిట్ రేటింగ్ లు పటిష్ట విలువలకు పేరు పొందిందన్నారు. కంపెనీ భారతదేశం అంతటా 700బ్రాంచీల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉందని హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరరెన్స ప్లాన్ అనేది రుణగ్రహీతకు కీలకమైన ఆర్థిక రక్షణ. రుణగ్రహీత మరణించిన సందర్భంగా బకాయి ఉన్న రుణ మొత్తాన్ని జీవిత భీమా సంస్థ పూర్తిగా సెటిల్ చేస్తుందని తద్వారా కుటుంబాన్ని తిరిగి చెల్లించే ఒత్తిడి నుంచి కాపాడుతుందన్నారు. జీవిత బీమా వ్యాప్తి జీడీపీలో 3.2శాతం దాదాపు 91శాతం రక్షణ అందరంతో ఉందని ఆర్థిక భద్రతకు పెరుగుతున్న అవసరం ఉందన్నారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరెన్స ప్లాన్‌ను కస్టమర్ బేస్‌కు అందించడానికివీలు ఉంటుందన్నారు.

## మారికవలసలో గాయత్రీ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీలు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీష్‌రరావు



మధురవాడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు వారి టీంతో కలిసి మారికవలస లోగల గాయిత్రీ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ రిజిస్ట్రేషన్ ఉన్నది లేనిదీ తనిఖీ చేసి ఫారం ఎఫ్‌లు ఆన్లైన్‌లో అప్లోడ్ చేస్తున్నారో లేదో అని 5శాతం ఉచిత స్కానింగ్స్ చేస్తున్నారో లేదో అని అడిగి తెలుసుకున్నారు. 5శాతం ఉచిత స్కాన్స్‌కు విడిగా రిజిస్టర్ మైంటైన్ చేయాలని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అని తెలిపే సైన్ బోర్డు నిర్ధారణ చట్ట రీత్య నేరం అని తెలిపే సైన్‌బోర్డు ప్రతీ స్కాన్ సెంటర్ వారు నిర్దేశిత ప్రదేశాలు డిస్ప్లే నిర్ధేశిత సైజులో ప్రదర్శించాలని అదేశిస్తూ పలు సూచనలు చేశారు. డా.బి ఉమావతి, డిపిఎంఒ బి నాగేశ్వరరావు డెమో నాగభూషనం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 5న సినీ నటుడు మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారం

### -పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

జగదాంబ,అక్టోబర్ 3, ప్రభాతవార్త



అక్కినేని శత జయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపి మురళీమోహన్‌కు డా.అక్కినేని స్మారక పురస్కారం ప్రదానం చేయ నున్నట్టు హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ కన్వీనర్ కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంవిపి కాలనీలో గల ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చేతులమీదుగా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, సిహెచ్.వి.సత్యనారాయణ, చెన్నా తిరుమలరావు, కళాంజలి సభ్యులు కెఎస్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## గెర్కిన్ ఉత్పాదకతను స్థిరత్వాన్ని పెంచుతూ యారా నిర్వహించిన ఇన్నోవేటివ్ క్రాప్ న్యూట్రిషన్ ప్రోగ్రామ్ రైతులను ఉద్ధరించింది

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

గెర్కిన్ మార్కెట్‌లో ప్రపంచ నాయకునిగా ఉండగా విజయగాధలో దక్షిణ భారతదేశానికి చెందిన రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏపీలో 12వందల మంది గెర్కిన్ పెంపకందారులు వినూత్న వ్యవసాయ పద్ధతులను స్థిరమైన పద్ధతులను స్వీకరించారు ఫలితంగా గెర్కిన్ ఉత్పాదకతలో 20శాతం వృద్ధి పంట నాణ్యతలో గణనీయమైన మెరుగుదల ఉంది. పంట పోషణలలో ప్రపంచ నాయకునిగా ఉన్న యారా భారతేధశంతో పాటు పలు వాటాదారుల సహకారంతో అభివృద్ధి చేసిన ప్రత్యేక కార్యక్రమం ఎరువుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం ద్వారా రైతులు 32శాతం తక్కువ నత్రజని 52శాతం తక్కువ భాస్వరం 49శాతం తక్కువ పొటాషియంను ఉపయోగిస్తున్నారు. ఈ స్థిరమైన పద్ధతులను విస్తృతంగా స్వీకరించేలా చేస్తుంది. యారా వంటి పరిశ్రమల నాయకులు భారతదేశ వ్యవసాయ విజయగాధకు వెన్నెముఖగా నిలిచే రైతుల మధ్య సహకారం సానుకూల ప్రభావానిన కార్యక్రమం విజయాన్ని హైలైట్ చేస్తుంది.

## వనిత వర్కర్స్ క్లబ్ పర్యవేక్షణలో మెడికల్ క్యాంప్

మధురవాడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ అనిత వర్కర్స్ క్లబ్ పర్య వేక్షణలో రోసిరెడ్డి కళావేదిక నందు మో గా మెడికల్ క్యాంప్ మెడికవర్ సౌజ న్యంతో వైద్య పరీక్షలు బ్లడ్ టెస్ట్, బీపీ టెస్ట్, ఈసీజీ చేసి తగు సూచనలు ఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రెసిడెంట్ జ్యోతికమల పాల్గొ న్నారు. డాక్టర్స్ బి.వెంకటేష్, జనరల్ ఫిజీషియన్ డా. కె సత్యసాయి చందు చక్కగా సూచనలు ఇవ్వడం జరిగింది 80మంది వరకు ఈ అవకాశాన్ని వినియోగిం చుకు న్నారు. వనిత వాకర్ సభ్యులు చాలామంది వచ్చి ఈకార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. సెక్రటరీ చిన్నారి ట్రెసరర్ విజయలక్ష్మీ, భ్రమరా పుష్పలత సోమేశ్వరి పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవల్లో కొలువుదీరిన శ్రీకనకదుర్గ అమ్మవారు

అగనంపూడి, అక్టోబర్ 3, ప్రభాతవార్త



జీవీఎంసీ 79, 85వ వార్డుల అనుసం ధానంగా ఉన్న అంగనంపూడి ఏరియాలో శ్రీదుర్గా దేవి నవనవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీకనకదుర్గ అమ్మవారి విగ్రహా లనిమేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి మండపాల్లో దేవాలయాల్లో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసితిరి చాలామంది భక్తులు అమ్మవారి భవానీలు స్త్రీలు పురుషులు ఎర్ర బట్టలతో అగనంపూడి ఏరియాలో ఏ మూల చూసినా ఎర్రబారింది శ్రీ బొర్రమాంబ ఆలయ కమిటీ చైర్మన్ గణేష్ ఆధ్వ ర్యంలో అగనంపూడి దుర్గాల అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీబాలా త్రిపురి సుందరి దేవి అవతారంలో మూలవిరాట్‌ని అలంకరించారు. దిబ్బపాలెం గ్రామంలో బొర్ర మాంబ స్టార్ గాయ్స్ ఆధ్వర్యంలో మండపం వేసి శ్రీదుర్గాలమ్మతల్లి చూత్ ఆధ్వ ర్యంలో బంగారమ్మ గుడి ఆవరణలో మంపంవేసి ప్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదుర్గాదేవి అన్ని మండపాలను ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికారి ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. పై మండపాల నిర్వాహకులు పూజల్లో పాల్గొన్న పెద్దలు మహిళలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పుష్ప-2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం

### అల్లు అర్జున్ ముఖ చిత్రంతో అగరుబత్తి ప్యాక్ విడుదల

విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ అగరబత్తిల బ్రండ్‌లలో ఒకటైన ఐటిసి మంగళదీప్ ప్రముఖ తెలుగునటుడు అల్లు అర్జున్ నటించిన త్వరలో విడుదల కానున్న చిత్రం పుష్ప 2 ది రూల్‌తో అధికారిక భక్తి భాగస్వామిగా జట్టు కట్టినట్లు వెల్లడించింది. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని ఐటిసి మంగళ్‌దీప్ తమ కోబ్రాండెడ్ లిమిటెడ్ ఎడిషన్ సెంట్ అగర్భత్తి ప్యాక్ ను విడుదల చేసింది. ఈసంద్భంగా ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్ అగర్భత్తి వ్యాపార విభాగ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ గౌదవ్‌తాయల్ మాట్లాడుతూ ఈ ప్యాక్ మొదటి దక్షిణ భారత మార్కెట్లో విడుదల చేయబడుతుందని తర్వాత ఇ కామర్స్ చానెళ్ళ ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఇతర మార్కెట్‌లకు విస్తరించబడుతుందన్నారు. ప్రజలను వారిభక్తి భావముతో అనుసంధానించాలనే మంగళ్‌దీప్ నిబద్ధతను ఈ భాగస్వామ్యం అనేదితో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సినిమా ఉత్తేజకరమైన ప్రపంచంతో సమ్మి ళితం చేస్తుందన్నారు. అల్లు అర్జున్ ముఖ చిత్రంతో వచ్చేటటువంటి పరిమితి ఎడిషన్ సెంట్ 3ఇన్ 1 అగరబత్తి ప్యాక్ భక్తులు అభిమానులను ఆకట్టుకునేలా ఉంటుందని తెలిపారు. మైత్రీ మూవీ మేకర్స్ సహా వ్యవస్థాపకుడు రవి మాట్లాడుతూ ఈ భాగస్వా మ్యం తమ చిత్రం స్ఫూర్తిని మంగళదీప్ వారసత్వం గొప్ప సంప్రదాయంతో విలీనం చేస్తుందన్నారు.


SBI భారతీయ స్టేట్ బ్యాంక్

రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

తేది: 29.08.2024

టు, ఋణగ్రహీత: శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా, 14-24-30/18, భవాని నగర్, బిసి రోడ్డు, కొత్త గాజువాక, విశాఖపట్నం-530026 మరియొక చిరునామా: శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా, ఫ్లాట్ నెం. G-2, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం. 31-2-24/13, శ్రీ రాఘవేంద్ర నిలయం, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం-530046.

సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి **తేది. 29.04.2024**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 29.04.2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. **28,29,957/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయలు) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది. 04.07.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.10-07-2024**న (వార్త: విశాఖపట్నం జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది. 29.04.2024** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:**

శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా పేరున గల ఆస్తి:

(ఎ) విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం. 135/3C, ప్లాట్ నెం. 5 & 6 కలిగిన 594.45 చ॥గ॥ లేదా 497.037 చ॥మీ॥ స్థలం. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** ప్లాట్ నెం. 7 & 8, **పడమర:** 30 అ. వెడల్పు రోడ్డు (ఈమధ్యనే 40 అ॥ వెడల్పు రోడ్డు ఉద్దేశించబడినది), ఉత్తరం: 30 అ॥ వెడల్పు రోడ్డు.

(బి) పైన తెలిపిన మొత్తం ఆస్తిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.15 చ॥గ॥ లేదా 31.062 చ॥మీ॥ల స్థలం వాటాతో డోర్ నెం. 31-2-24/13, అసెస్‌మెంట్ నెం. 1086348654, ఎలక్ట్రిసిటీ మీటరు సర్వీస్ నెం.6865 కలిగిన "శ్రీ రాఘవేంద్ర నిలయం", గ్రౌండ్ ఫ్లోర్‌లోని 950 చ॥అ॥ల (కామన్ ఏరియాలు కలుపుకొని), స్టిల్ట్ ఫ్లోర్‌లో 60 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియా కలిగిన **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.G-2** శ్రీ షా కుసుం కుమారి, తండ్రి: లక్ష్మణ్ షా పేరున గలదు. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** ఫ్లాట్ నెం. G-1 ఉమ్మడి గోడ, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** శూన్యాకాశం.

తేది: 03.10.2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



# బాల త్రిపుర సుందరిగా కన్యకా పరమేశ్వరి

**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

విశాఖ నగరంలోని 147 సంవత్సరాల చరిత్రకలిగిన శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభసూచికగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి కనకమహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి అక్కడ నుండి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు వైశ్యుల 102 గోత్రీకులకు సూచికగా 102 మంది మహిళలు ఏకరూప వస్త్రధారణతో అమ్మవారి వోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారుఝామున మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు, వివిధ రకాల పండ్లరసాలతో మొత్తం 108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వ హించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా బాలత్రిపురసుందరి అవతార రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్గించారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చేసిన దుర్గాదేవికి విగ్రహ ప్రదాత పాలూరి వర్ధన్‌బాబు దంపతులు కంకణధారణ గావించి ప్రథమ పూజ చేసి దసరాఉత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్లు కరిమిశెట్టి వెంకటరమణ, వెదుళ్లపల్లి శ్రీనివాసరావు,పూసర్ల సంజీవి, పిఆర్‌ఒ బాబూరావు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ సంఘం మహిళా సభ్యులచే చండీపారాయణం, దేవీభాగవతం, బాలాత్రిపురసుందరి జపం ఆలయ ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమార్‌శర్మ సామూహికంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాధికాలతోపాటు పరోక్ష పద్ధతి లోతమ గోత్రనామాలు ముందుగా నమోదుచేసుకున్న భక్తుల పేరిట పూజాధికాలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్ష,కార్యదర్శులు ఆరిశెట్టిదినకర్, పెనుగొండకామరాజు తెలిపారు.

# రోజుకు 90 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హారేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని రోజుకు 90ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధ్రిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం స్దానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇప్పటి వరకు జరిగిన ఇళ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు లేఅవుట్ల్ వారిగా చేపట్టిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. జిల్లాలోని అన్ని లేఅవుట్లలో కలిపి రోజుకు 700 స్టేజ్ కన్వెర్షన్ జరగాలని 90ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ధేశించారు. మండల ప్రత్యేక అధికారులు లేఅవుట్ ఇన్‌చార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని క్షేత్ర స్దాయి అధికారులకు తగిన సహ కారం అందించాలని సూచించారు. లబ్దిదారులను ప్రోత్స హిస్తూ గుత్తేదార్లను మిగతా 6లో

ఘనంగా ప్రారంభమైన

తొమ్మిది రోజులపాటు ఉత్సవశోభ -శోభాయమానంగా ఆలయాలు అలంకరణ

# కనకదుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు



**విశాఖపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త**

దసరా పండుగ సందర్భంగా నగరంలో గురువారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. వేకువజాము నుండే అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అభిషేకములు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసర ఉత్సవాలు సందర్భంగా ఆలయాలు శోభాయమానంగా అలంకరించారు. పూలు మామిడి ఆకుల తోరణాలతో అలకరించారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శినం ఇచ్చారు. వేకువ జామునుండి అభిషేకములు నిర్వహించారు. కన్యాకాపరమేశ్వరి ఆలయంలో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతమ్మధారలో గల శ్రీ సాయి బాబా ఆలయంలో శ్రీ మహాలక్ష్మిదుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలుతోపాటు భక్తులకు నారాయణసేవ, సాయంత్రం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శరన్నవరాత్రుల ఉత్సవాలను ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్


6లో

గవర్నర్ హరిబాబుకు

# హీరో నాగార్జున పరామర్శ


6లో

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్


6లో

# అన్నా క్యాంటిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్


11లో

# పింఛన్ల పంపిణీలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానం

## అభినందించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



**పాడేరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

పింఛన్ల పంపిణీలో జిల్లా ప్రథమ స్దానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో 1,24,778 మది లబ్దిదారులకు పంచన్ల విడుదల కాగా 1,24,190 మందికి పంపిణీ చేసి 99,75 శాతం పంపిణీతో అల్లూరి సీతా రామారాజు జిల్లా ప్రధమ స్దానంలో నిలిచింది. మొదటి రోజైన సెప్టెంబర్ ఒకటవ తేదీ రాత్రి 11గంటల సమయానికి జిల్లా మిగతా 6లో

# మత్స్యకారులకు బోట్ ఇంజన్ల పంపిణీ

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


6లో

ఘనంగా ప్రారంభమైన

# ఉపమాక వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు


6లో

# జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌ని కలిసిన జనసేన పార్టీ నాయకులు

## స్వచ్ఛత భాగిదారిలో విశాఖ మొదటి స్ధానం -ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే వంశీ, జనసేన శ్రేణులు

**విశాఖపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ని విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు సౌట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశాఖ జనసేన పార్ట వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు కమిషనర్‌కి శాలువా వేసి పూలబొకే అందజేశారు. అనంతరం జీవీఎంసీ పరిధిలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. వార్డు పరిదిలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు ఉషాకిరణ్ సందీప్, శివప్రసాద్‌రెడ్డి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి, జీకే, కార్పొరేటర్లు, నాగరాజు, గోవిందరెడ్డి, ఉష సూర్యకుమారి, కామేశ్వరి పుర్రె సురేష్ పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదులో పేట నియోజకవర్గం

# జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండాలి


11లో

# డ్రగ్స్ నిర్మూలనకై శిక్షణ

డ్రగ్స్ చట్టాలపై అవగాహన కల్పించిన ఎన్.సి.బి



11లో

# అంకురార్పణతో ఘనంగా బ్రహోత్సవాలు ప్రారంభం



**నక్కపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

ఉపమాక వెంకన్న బ్రహోత్సవాలని పురస్కరించుకొని గురువారం రాత్రి అంకుర్పాణ ఘనంగా జరిగింది. పల్లకిలో సుదర్శన్ పెరుమాళ్ళ ణి తీసుకుని వెళ్లి పుట్టామన్ను తెచ్చేరు అనంతరం యాగశాలలో విశ్వక్షేణ పూజ పుణ్యాహవచనం రూత్విక్ వరుణ్ కంకణం ధారణ వంటి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గరుడప్పాలా నివేదన చేశారు. తదుపరి స్వామి వారికి అశ్వావాహనంలో తిరువీధి సేవ నిర్వహించారు ఈకార్యక్రమం లో గొట్టు ముక్కలు ప్రసాద్, కృష్ణమాచారీ శేషచార్యులు గోపాల ఆచార్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీరామగిరిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### - కన్నుల పండువగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ



వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పెట్టింది పేరైన వి.ఆర్.పురం మండలంలో, భక్తులు దుర్గాదేవి మాలాధారణ ప్రారంభించారు. భక్తులు అత్యంత నియమ నిష్ఠలతో జరుపుకునే కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలకు వి.ఆర్.పురం మండలంలో ఒ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో గురువారం శ్రీరామగిరి గ్రామంలో ప్రముఖ పురోహితులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు వేద మంత్రోత్సవాల నడుమ, దుర్గాదేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని, మండపం వద్ద మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ప్రతిమలన ఏర్పాటు చేశారు. అమ్మవారికి అత్యంత ప్రీతి పత్రమైన రకరకాల పుష్పాలను మహిళలు సమీపంలోని అడవుల నుండి సేకరించి తెచ్చి, అమ్మవారి ఎదుట ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గురు భవానీలు, పుర ప్రముఖులు,అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితులందరికీ జీవన భృతి కల్పించేందుకు సిఫార్సు చేయండి

### - తహసీల్దార్‌కు టిడిపి నేతల వినతి

వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త



గోదావరి వరదలకు ఉపాధి కోల్పోయిన వి.ఆర్.పురం, వి.ఆర్.పురం బిసి కాలనీ గ్రామాల ప్రజలకు జీవన భృతి కల్పించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు తహసిల్దార్ సుబ్బారావు కు వినతి పత్రం అందించారు. ఇందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని వారు తహేసీల్దార్ ను కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ విషయాన్ని వెంటనే ప్రభుత్వం తీసుకొని వెళ్తామని, బాధితులందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**బాధితులకు జీవన భృతి అందించి తీరుతాం జడ్.పిటిసి**

ఈ సందర్భంగా వరద బాధితుల విషయమై జడ్.పిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. బాధితులందరికీ ప్రభుత్వం నుండి ప్రకృతి విపత్తుల జీవన భృతి పరిహారం రూ.4.800 అందించి తీరుతామని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రా నరేష్ కుమార్,టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, బొర్రా నరసింహారావు,ఐటిడిపి మండల కన్వీనర్ ముత్యాల సిద్దార్థ (సిద్దు), ముత్యాల చంద్రశేఖర్, నాయకులు ముత్యాల శంకరరావు,బొర్రా సూరిబాబు, బొర్రా ఆది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన గిరిజనులు



వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త

మండలంలోని చింతరేవుపల్లి (గుండుగూడెం) గ్రామంలో స్థానిక ఆదివాసీ గిరిజనులు తమ గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి గురువారం మొక్కులు చెల్లించుకున్నారు. 1952.లో గ్రామ శివారున ముత్యాలమ్మ తల్లి, కొడలమ తల్లి వెలిశారని పూర్వీకులు చెప్తుంటారు. అప్పటి నుండి ఇక్కడి గిరిజనులు ప్రతీ ఏటా సాంప్రదాయ భద్దంగా పచ్చల పండుగ జరుపుకుంటుంటారు. అదే అనువాయితి ప్రకారం గ్రామ పటేల్ మాడివి దుర్గారావు, గ్రామ పూజారులు పిట్టా లక్ష్మయ్య, బజారుల ఆద్వర్యంలో గిరిజనులు పచ్చల పండుగ నిర్వహించి, తమ ఇలవేల్పు దేవతలకు నైవేద్యం పెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా రామారావు, కోటం జయరాజు, ఉయాక లక్ష్మణరావు, ముర్రం రాజులు, కట్టి రాజులు, కట్టి రామారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు మహిళాశక్తిగా ఎదగాలి : ఎమ్మెల్యే సుందరపు







ఎలమంచిలి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

ఎలమంచిలి మండల సమైక్య 18వ వార్షికోత్సవ మహాజన సభ గురువారం లైన్ కొత్తూరు కార్యాలయంలో నిర్వహించారు ఈ మహాజన సభకు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాష్ట్రానికి దేశానికి మన నియోజకవర్గ మహిళా సంఘాలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో మహిళలు మహిళా శక్తిగా ఎదగాలని అన్నారు. మహిళలు తమంతట తాము నిలబడితే ఆ కుటుంబానికి కూడా ఎంతో ఆదర్శంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమాన్ని మండల సమాఖ్య అధ్యక్షులు కందిపప్పు సంధ్య అధ్యక్షతన ఈ మహాజనసభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లవుడు లవ రాజు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అన్నం బాబ్జి, ఏబీఎన్ రాణి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు

## ఊహించని రీతిలో టిడిపి సభ్యత్వ నమోదు : ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, అక్టోబర్, 03, ప్రభాతవార్త





ఎలమంచిలి నియోజకవర్గ అచ్చుతాపురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడుతూ విజయవాడలో వచ్చిన వరదలు 15 రోజుల్లోనే చేసి ఇది మంచి ప్రభుత్వం అని నిరూపించుకున్నారని . కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మరని అందుకే ఇచ్చిన మాట ప్రకారం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి 4000 రూపాయలు ప్రతినెల ఒకటో తారీఖున ఉదయాన్నే అందజేస్తున్నారని, 1500 రూపాయల పథకం కూడా రెండు మూడు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా నిర్వహించేలా కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు .ఎలమంచిలి నియోజకవర్గ సభ్యత్వంలో నెంబర్వన్ గా చేయాలని మొత్తం తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఎలమంచి నియోజకవర్గం లో ఎక్కువగా నమోదయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎవరికైనా ఏదైనా సభ్యత్వ నమోదులో సమస్య వచ్చినట్లు వెంటనే సంప్రదించాలని తెలిపారు ఈనెల ఏడో తారీఖు నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మొదలు పెడతారని ఆ రోజు నుండి సభ్యత్ కార్యక్రమం నమోదు అవుతుందని తెలియజేశారు సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ నియోజవర్గంలోనే సభ్యత్వం ఎక్కువగా నమోదయ్యేటట్లు చూడాలని రాష్ట్రం మొత్తం మీద ఎలమంచిలి నియోజకవర్గ సభ్యత్వ నమోదులో ముందు వరుసలో ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ధూళి రంగనాయకులు రాజన రమేష్ సాయికృష్ణ, మాజీ జెడ్పీ చైర్మన్ లాలం భవాని, రాష్ట్ర జిల్లా ప్రతినిధులు రాజన్న నారాయణమ్మ దాడి ముసలి నాయుడు ఆడారి మంజు కొటారు సాంబ, నాలుగు మండల అధ్యక్షులు దిన్ బాబు, ఇత్తంశెట్టి రాజు, దాడి శ్రీను,నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రారంభమైన దుర్గమ్మ నవరాత్రులు..



ఎలమంచిలి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం నుండి దుర్గ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి గురువారం ఉదయం దుర్గమ్మ తల్లిని నెలకొల్పి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తొమ్మిదో రోజున ఊరేగింపుతో నవరాత్రులు పూర్తి చేస్తారు ఈ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ ఏ అవరోధం లేకుండా నవరాత్రులు ప్రశాంతంగా జరిగేటట్లు ఆ అమ్మవారి దీవెనలతో పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు ఆ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో భారీ దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేశారు

## ఎమ్మెల్యే శిరీషదేవి చొరవతో ఓ అభాగ్యురాలి సమస్య పరిష్కారం

వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త



మండలంలోని వి.ఆర్.పురం బిసి కాలని గ్రామానికి చెందిన గేదెల.మంగమ్మ అనే ఆభాగ్యురాలి దీర్ఘ కాలిక సమస్య (కుల దృవీకర్ణ) పత్రం, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి చొరవతో పరిష్కారమైంది. గురువారం బాధిత మహిళ కు స్థానిక జడ్.పిటిసి వాళ్ళ రంగారెడ్డి సమక్షంలో, తహసీల్దార్ సుబ్బారావు మంగమ్మకు కుల ధ్రువీకరణ,ఆదాయం పత్రాలను అందించారు. ఈ సంధర్భంగా మంగమ్మ తన మనోగతాన్ని వెల్లడించింది. తన భర్త సూరిబాబు మరణించి 6.సంవత్సరాలు కావాస్తుందని, అప్పటి నుండి కుల దృవీకరణ, ఆదాయం సర్టిఫికెట్ల కోసం కాళ్ళ చెప్పులు అరిగేలా కార్యాలయాల చుట్టు తిరిగానంది. ఇటీవల ఎమ్మెల్యే శిరీషదేవి మండల పర్యటనకు వచ్చినప్పుడు, తన బాధ ఆమెకు చెప్పుకొని,వాపోయానంది. సాటి మహిళగా, బాధ్యత గల ఎమ్మెల్యే గా తక్షణమే స్పందించి, 6.ఏళ్ళుగా పరిష్కారానికి నోచుకోని తన సమస్యను, ఎమ్మెల్యే పది రోజుల్లో పరిష్కరించారని ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మంగమ్మ ఎమ్మెల్యే శిరీషదేవి కి ప్రభాతవార్త ద్వారా కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీను, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రా నరేష్, కోట్ల బాలయ్య, బీరకా సూర్యప్రకాష్ రావు, రంగాచారి, మరిడి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట, పాటలతో అలరించిన అబ్దుల్ కలాం పాఠశాల చిన్నారులు

వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త



మండల కేంద్రం వి.ఆర్.పురంలోని అబ్దుల్ కలాం పాఠశాల చిన్నారులు గురువారం బతుకమ్మ ఆట,పాటలతో అలరించారు. చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి, రకరకాల పూలతో అటుకుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో చిన్నారులు నిర్వహించిన, బతుకమ్మ సంబరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆట, పాటలతో కోలాటం ఆడారు. కార్యక్రమంలో అబ్దుల్ కలాం పాఠశాల చైర్మన్ ఎస్ కె.సాదత్, ప్రిన్సిపాల్ రామలక్ష్మి , ఉపాధ్యాయులు రమ్య,లహరి,మీన, హేమ,వైష్ణవి,భార్గవి,జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ ఎంపీడీవోగా లవరాజు

అరకులోయ, అక్టోబర్, 03 ప్రభాతవార్త



అరకులోయ ఎంపీడీవో గా ఏ లవరాజు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆనందపురం లో పనిచేసిన లవరాజు బదిలీ పై అరకులోయ కు వచ్చారు. కాగా అరకులోయ లో ఎంపీడీవో పనిచేసిన సిహెచ్ వెంకటేష్ కృష్ణ జిల్లాకు బదిలీ అయ్యారు. ఇదిలా ఉండగా నూతన ఎంపీడీవో పదవి బాధ్యతలు చేపట్టిన లవరాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన రాజుపేట మాజీ సర్పంచ్ జానయ్య

వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త



మండలంలోని ముద్దులగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మడకం జానయ్య గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేలి లీలాకృష్ణనాగేంద్రప్రసాద్, ఆ పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి కుంజా రమేష్ లు జానయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కుటుంభానికి చెందిన జానయ్య,గత నాలుగేళ్ళ క్రితం బిజెపి పార్టీలో చేరి, బిజెపి మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఆ తదాంతర పరిణామలతో, బిజెపికి దూరంగా ఉంటు వచ్చారు. ఎట్టకేలకు సొంత గూటికి చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కదుపు సత్యనారాయణ,తెల్లం సాయిబాబు, గాంధీ, దుర్గారావు, కుంజా శ్యామల, కుంజా బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా "శ్రీనివాస్"

నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త



గతంలో ఎక్కడ పనిచేసే అనుభవం ఉన్న శ్రీనివాస్ మళ్లీ నక్కపల్లి ఏపిఎంగా గురువారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన ఏపిఎం రోలుగుంట మండలానికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలు అనుగుణంగా డ్వాక్రా సంఘాల బలోపేతానికి స్త్రీలు ఆర్థికంగా ఎదుగుదల సాధించినట్లు పొదుపు సంఘాల బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు.

## బ్లాస్టింగ్‌లతో గ్రామానికి పొంచి ఉన్న ప్రమాదం



అనకాపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

అనధికారిక బ్లాస్టింగ్ లతో గ్రామానికి ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఎవరికీ అనుమతులు మంజూరు చేయరాదంటూ మండలంలోని మార్టూరు గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభలో ఈ మేరకు గ్రామ పెద్దలు డిమాండ్ చేశారు. గ్రామ సభలో మండలం జనసేన నాయకులు పోల్నాటి అప్పారావు మాట్లాడుతూ గ్రామం చుట్టూ క్రషర్లు, క్వారీలు ఉండడం వలన గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో బ్లాస్టింగ్ లు 20 లేక 30 హెూల్స్ పెట్టి బ్లాస్టింగ్ లు జరిపేవారని, నేడు 500 వరకూ హెూల్స్ పెట్టి బ్లాస్టింగ్ లు చేయడం వలన గ్రామం ప్రకంపనాలతో దద్దరిల్లుతుందని అన్నారు. ఈ బ్లాస్టింగ్ ల భూకంపం వలన నివాస గృహాలు బీటలు వారుతున్నాయని, ఇళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు పాడవుతున్నాయని అన్నారు. బ్లాస్టింగ్ ల కారణంగా ఏర్పడే ధూళి వలన శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, ఈ క్వారీలను నియంత్రించే విధంగా గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రముఖ సినీ దర్శకుడు నక్కిన త్రినాథరావు ప్రత్యేక పూజలు

అనకాపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త



: గవరపాలెం శతకం పట్టు కనకదుర్గ ఆలయం లో దేవీ నవరాత్రులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి మాల ధరించారు. అమ్మవారి సన్నిధిలో ప్రముఖ సినీ దర్శకుడు నక్కిన త్రినాథరావు భవాని మాల ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారికి శ్రీ స్వర్ణ కవచ దుర్గాదేవిగా అలంకరణ చేసారు. ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు, అభిషేక జరుగుతాయని, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %ఒ% పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.

## నేడు హోంమంత్రి వంగలపూడి అనిత వేటలో పర్యటన

నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గం లో జరిగే వివిధ కార్యక్రమాల్లో శుక్రవారం పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గురువారం తెలిపారు ఉదయం 10 గంటలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే విజన్-2047 కార్యక్రమంలో పాల్గొంటారని. అనంతరం నక్కపల్లి కి చేరుకొని మద్యాహ్నం 3 గంటలకు పాయకరావుపేట శ్రీప్రకాష్ లో జరుగుతున్న సి.బి.ఎస్.ఈ (క్లస్టర్-7)ఆంధ్రా-తెలంగాణా కబడ్డీ,వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మేరకు సాయంత్రం 4:30 గంటలకు నక్కపల్లి మండలం కాగిత గ్రామంలో దుర్గాదేవి ఆలయంలో దీపారాధన కార్యక్రమంలో పాల్గొంటారు.

## నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్‌కు తరలింపు...

నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

ఒక యువతని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన ఒక యువకుడు పై ఎస్. రాయవరం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఎస్సై విభూషణరావు స్థానిక విలేకరులతో గురువారం మాట్లాడుతూ ఎస్. రాయవరం మండలం వమ్మవరం గ్రామానికి చెందిన ఒక యువతి నీ నక్కపల్లి మండలం జి. జగన్నాధపురం గ్రామానికి చెందిన కొత్తూరు నాగదేవ అనే వ్యక్తి మోసం చేశారని, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఆ మేరకు దర్యాప్తు అనంతరం నాగదేవను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఆయన చెప్పారు.

## గోదావరి వరద బాధితులకు జీవన భృతి చెల్లించాలి : సిపిఎం

వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రేఖపల్లి, గొల్లగూడెం, సుద్ధగూడెం గ్రామాల వరద బాధితులకు, ప్రభుత్వం జీవన భృతి పరిహారం చెల్లించాలని, ఎంపిపి, సిపిఎం నాయకురాలు కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ పూనెం సరోజినిలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు స్థానిక తహసీల్దార్ సుబ్బారావుకు వారు వినతి పత్రం అందించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన తహసీల్దార్, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి తగు న్యాయం చేస్తానన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. గోదావరి వరదల నెలరోజుల పాటు, పై గ్రామాల ప్రజలు ఎటు పనులకు వెళ్లటానికి రహదారి మార్గం లేక ఉపాధి కోల్పోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విపత్తుల సహాయ నిధి నుండి, ఉపాధి కోల్పోయిన బాధితులందరికీ జీవన భృతి కింద రూ.4,800 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,సిపిఎం నాయకులు కారం సుందరయ్య, కమ్మచిచ్చు సత్యనారాయణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అరకు స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు

అరకులోయ, అక్టోబర్, 03 ప్రభాతవార్త



తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణం లో నేటి నుండి ఈనెల 6 వ తేదీ వరకు జరగనున్న జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అరకులోయ స్పోర్ట్స్ స్కూల్ కి చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అరకు స్పోర్ట్స్ స్కూల్ కి చెందిన టి గణేష్ , టి సూర్యనారాయణ , వై రితిన్, ఎస్ కుమారస్వామి, ఎస్ మల్లేష్, జే బాలాజీ , కే సాయికిరణ్, కె సాయి చరణ్, లు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. కాగా అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను, కోచ్ లను ప్రిన్సిపాల్ మూర్తి అబినందించారు.

## అమ్మవారి ఆలయానికి పూజా సామగ్రి వస్తువుల వితరణ

అనకాపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త



సత్యనారాయణపురం లో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రులు మహెూత్సవం సందర్భంగా భక్తులకి ముఖ్యంగా దుర్గాదేవి మాల ధరించిన వారికి ఉపయోగపడే విధముగా ప్లాస్టిక్ బాస్కెట్ లను పూజా సామగ్రి, పత్రాలు ,మాలధారణ కార్యక్రమాలు తదితర వస్తువులను ఉపయోగించుకోవడానికి ప్లాస్టిక్ బాస్కెట్లను వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి సరోజినీ దంపతులు వితరణ చేశారు. ప్రతి ఏటా కనకదుర్గ దేవి ఆలయానికి ప్లాస్టిక్ బాస్కెట్లను అందించడం జరుగుతుందని వీరు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయ కనకదుర్గ దేవస్థానం చైర్మన్ బోయన రమణాజి సాలువతో ఘనంగా స్వాగతం పలికిరి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి ధర్మాచార్యులు అమ్మవారికి కుంకుమ పూజతో ఆడారి కుమారస్వామి సరోజిని దంపతులను ఆశీర్వదించారు.

## నేడు సత్యవరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం సత్యవరం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గునుపూడి పీడర్ నందు మరమ్మత్తుల నిమిత్తం పలు గ్రామా లకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా శుక్రవారం విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని ఏఈ కృష్ణ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామం బంగారమ్మ పేట కు ఉదయం 8 గంటల నుంచి12 గంటల వరకు ఈ ఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

## పొదుపు సంఘాలు తయారుచేసిన వస్తువులకు త్వరలోనే డిజిటల్ ఆన్లైన్ మార్కెటింగ్ ...





ఎలమంచిలి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు ఓ ఎన్ డి సి ఓపెన్ డిజిటల్ నెట్వర్క్ ద్వారా ప్రాచుర్యం పొందేలా చర్యలు చేపట్టారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచనలతో పట్టణంలోని ఉన్న మహిళ సంఘాల ఉత్పత్తులను డిఆర్పి ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి ఉత్పత్తులను ఆన్లైన్లో పొందుపరిచేయడం జరిగింది దీనికి మెప్మాలోని సన్ చర్య యాప్ ద్వారా ద్వారా అందరూ కొనుగోలు చేసుకొనుటకు వీలుంటుందని తెలియజేశారు స్వయం సహాయక సంఘ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు మట్టి బొమ్మలు హ్యాండ్ క్రాఫ్ట్ వస్తువులు ఎంబ్రాయిడింగ్ బ్లౌజులు మగ్గం వర్క్ బ్లౌజులు కొవ్వొత్తులు పింగాణి బొమ్మలు వన్ గ్రామ్ గోల్డ్ నగలు గాజులు ఫోటో చిత్రికను చేశారు వీటికి ఢిల్లీ నుండి ఆమోదం కొరకు పంపి తరువాత వీటిని ఆన్లైన్లో ఓఎన్డిసి ద్వారా కొనుగోలు చేసుకోవచ్చుని ఈ విధముగా తయారుచేసిన ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చుని వీటికి చాలా డిమాండ్ ఉంటుందని డిఆర్ఎఫ్ బాల శేఖర్ వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొని వివరాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మెప్మా సీఎం పద్మావతి సి ఓ ఉమా క్లస్టర్ సత్య కృష్ణవేణి డిఆర్పి బాల శేఖర్ ఆర్పీలు , ఎస్ఏ జి ఉత్పత్తిదారులు పాల్గొన్నారు

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దంపతులు





నర్సీపట్నం అక్టోబర్, 03 ప్రభాతవార్త

నర్సీపట్నంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు తొలిరోజు ప్రారంభమయ్యాయి. స్పీకర్ అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్ కోడలు దివ్యశ్రీ కలశ స్థాపన చేసి దుర్గమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. పండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ, నవరాత్రులు తొమ్మిది రోజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో అన్నప్రసాదం వితరణ జరగనున్నట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత, మున్సిపాలిటీ ప్రాంతంలోని బలిఘట్టం దుర్గమల్లేశ్వర ఆలయం, పెదబొడ్డేపల్లి జ్ఞాన సరస్వతి ఆలయం, వెంకునాయుడుపేట రామాలయం, వెలమవీధి ప్రాంతాల్లో దుర్గమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ, టీడీపీ వార్డ్ కౌన్సిలర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఊరేగింపును ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఊరేగింపును పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఊరేగింపులు ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను స్వాగతం పలికి కామాక్షి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, వెదురుపతి బాబి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శౌంత్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పేటలో బిజెపి పార్టీ కార్యాలయయి ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్



నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణంలో గల చెక్కా నగరంలో బిజెపి నియోజకవర్గస్థాయి పార్టీ కార్యాలయాన్ని కార్యాలయాన్ని అనకాపల్లి ఎంపీ, రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి పాయకరావుపేటకు వచ్చిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు పి.ఎం.జె.కె.కె.వై. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.రత్న భరత్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, బీ.జే.వై.ఎం. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ బిజెపి పాయకరావుపేట నియోజకవర్గంలో రానున్న కాలంలో ఒక బలమైన శక్తిగా ఎదగాలని అందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరరావు, డాక్టర్ ప్రభాకర్ రావు, పాకలపాటి రవిరాజు, పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల పార్టీ మండల అధ్యక్షులు, వేముల వెంకటేశ్వరరావు, కోసూరు శ్రీనివాసరావు, పైలా కనకరాజు, పట్టణ అధ్యక్షులు కువల కుమార్, మంచాల గాంధీ, దాసరి జగదీష్, పంపరబోయిన హరిబాబు, గింజల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న వెలుగు ఎపిఎం జి.కిషోర్ బాబుకు సన్మానం



వి.ఆర్.పురం, అక్టోబర్, 03, ప్రభాతవార్త

బదిలి పై వెళ్తున్న వెలుగు ఎపిఎం జి.కిషోర్ బాబు, సిసిలు ఎన్.మాధవిలత, శ్రీరామ్, అల్లాడి రత్నకుమారి లను గురువారం మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పాయం లక్ష్మీ, కార్యాదర్శి గొర్రె లక్ష్మీ, కోశాధికారి కట్టం సరిత, సహచర ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బుక్ కీపర్లు సరిహద్దు రాజేశ్వరరావు,జి.అనిత కుమారి, అనసూయ, డి.దుర్గాదేవి, మంగమ్మ, ఎల్.శివ, రైతు ఉత్పత్తి దారుల సంఘం సిసి కుర్సం సీతారామయ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు తాగడం వల్ల వచ్చే నష్టాలపై పోస్టర్ల ఆవిష్కరణ..



రాజవొమ్మంగి అక్టోబర్, 03, ప్రభాతవార్త

పొగాకు ను త్రాగడం వలన వచ్చే అనర్థాలపై గురువారం పోస్టర్స్ ను మండల కేంద్రం లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద సంబంధిత అధికారులు, జన సమాచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కూటమి నాయకులతో ఆవిష్కరించడం జరిగిందని రాజవొమ్మంగి పి.హెచ్.సి వైద్యులు డా.సుష్మ, డా.ముఖర్జీ తెలిపారు. నేషనల్ టుబాకో కంట్రోల్ పోగ్రామ్ పై పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. పొగాకు త్రాగటం వలన వచ్చే పరిణామాలు పై ప్రజలకు అవగాహనా కల్పించుట, పొగాకు త్రాగటం వలన నోటి క్యాన్సర్, ఇతర వ్యాధులు వచ్చి ఇబ్బందులను పడాల్సి వస్తాదని వైద్యులు వివరించారు. పొగాకు త్రాగడం చట్ట రీత్యా నేరమని, బహిరంగ ప్రదేశాల్లో పొగాకు త్రాగిన వారికి రూ. 200లు జరిమానాను విధిస్తారని డా.సుష్మ, డా.ముఖర్జీ ప్రజలకు అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు కరక సత్యనారాయణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ ,టిడిపి నాయకులు జెట్టి మధు, ముప్పన మోహన్ , కొసిరెడ్డి రామకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, నాయకులు పళ్ళ అప్పారావు, ఏమ్మార్పీఎస్ నాయకులు మోర్త బుజ్జి, వైద్య సిబ్బంది లోసుల లక్ష్మమ్మ, నానిబాబు, లక్ష్మయ్య, యంపీపీఓ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి అక్టోబర్, 03, ప్రభాతవార్త

4 తేదీ శుక్రవారం నేషనల్ హైవే రోడ్ల విస్తరణ లో భాగంగా 33/ 11 కె.వి విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా వై.రామవరం, అడ్డతీగల ,రాజవొమ్మంగి మండలాల పరిధిలో గల అన్ని గ్రామాలకు ఉ.08.00 గం. నుండి మ.02.00 గం.వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డి.ఇ.ఇ. దివాకరరావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకరరావు కోరుతున్నారు.

## రెండు పంచాయతీ కేంద్రాల్లో ఉపాధిహామీ గ్రామసభలు

రాజవొమ్మంగి అక్టోబర్, 03, ప్రభాతవార్త



గురువారం అమినాబాద్, చెరుకుంపాలెం సచివాలయాల్లో ఉపాధిహామీ పథక గ్రామసభలను సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన ఉపాధిహామీ పథక గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా సెక్రటరీ కొచ్చా రాంబాబు మాట్లాడుతూ 2025..26 సం. లో ఉపాధి హామీ పథకం లో 78 రకాలు పనులు చేసే అవకాశం ఉందని అన్నారు.రెండో గ్రామసభ నాటికి అవసరమైన ఉపాధి హామీ పనులపై అర్జీలను ఇవ్వాలన్నారు.కొత్తగా ఓటు నమోదు జరుగుతుందని అన్నారు.ఓటర్ల పేర్ల మార్పులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు జరుగుతున్నట్లు వెల్లడించారు. 100 రోజులు ఉపాధిహామీ పనిదినాలు కల్పన, కొండపోడు రైతులకు 150 రోజులు పని కల్పించడం జరుగుతుందని బి.ఎఫ్.టి లోవకుమారి అన్నారు..ఈకార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు గంగిరెడ్ల బుజ్జిబాబు,మొండెం రాజుబాబు, కార్యదర్శి కొచ్చా రాంబాబు, టి.ఏ లోవకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ డి. జగదీష్, మేట్లు , గ్రామస్తులు పాల్గొన్నారు..చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రత్యేకాధికారి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథక గ్రామసభ సచివాలయం వద్ద జరిగింది. ప్రతీ ఉపాది హామీ వేతనదారునికి 100 రోజులు, కొండపోడు లబ్ధిదారులకు 150 రోజులు పనిని కల్పించడం జరుగుతుందని అన్నారు. రాబోయి 2025..26 సంవత్సర కాలంలో ఉపాదిహామీ పనులు చేయడానికి అర్జీలను ఇవ్వాలని రమేష్ నాయుడు కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, రమేష్ నాయుడు, జనసేన నాయకులు మడకం సత్యనారాయణ, వీరబాబు, ఉపాధి హామీ బిఎఫ్ టిలు ఉల్లి దుర్గ శ్రీను, తులసి తేజస్వని, సి.ఓ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, మేట్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### ఎంపీ సీఎం రమేష్ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు



నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అనకాపల్లి ఎంపీ, రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వివిధ పత్రికలు, చానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గతంలో మంజూరు చేసిన రైల్వే పాసులను పునరుద్దించాలని, పాయకరావుపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి, భవనం నిర్మించాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రానా, సీనియర్ జర్నలిస్టులు గెద్దాడ వెంకట దుర్గాప్రసాద్, కిల్లాడ జ్యోతి రాజు, పెదిరెడ్డి చంద్రశేఖర్, కోదండ, కే.నాగార్జున, సఖిలేటి రాము లు కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు.

## కొయ్యూరులో ప్రారంభమైన దేవినవరాత్రులు

కొయ్యూరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు శ్రీ కనకదుర్గ ఆలయం లో గురువారం దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారభించారు. ఆలయ ధర్మ కర్త ఎంవివి ప్రసాద్, సీత దంపతులు గ్రామస్తులు ఆధ్వర్యంలో అమ్మవారికి తొలి రోజు పూజలు అత్యంత ఘనంగా ప్రారంభం చేశారు. అమ్మవారికి ఎం వి వి ప్రసాద్,సీత దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. తొలి రోజు కలసపూజను విల్లా శివప్రసాద్ సుప్రియ దంపతులచే వరాహగిరి కృష్ణ శర్మ గారిచే మొదలు పెట్టారు. తొమ్మిది రోజుల పాటు జరిపే నవరాత్రి వేడుకల్లో అమ్మవారికి మహా రుద్రాభిషేకం, అనిశెట్టి చిరంజీవి శ్రీలక్ష్మి దంపతులచే జరిపించుటకు ఉత్సవ కమిటీ నిర్ణయం చేశారు. ఈ కార్యక్రమం లో మెడిబోయిన చక్రరావు (చిన్న), సర్పంచ్ మాకాడ బాలరాజు, ప్రభుదాస్, రాజశేఖర్, నాగేశ్వరావు భవానీలు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో భాగంగా గ్రామసభ ఏర్పాటు

ఎలమంచిలి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజవర్గం రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు కందుకూరి ప్రసాద్ సర్పంచ్ వేగి అచ్చి నాయుడు పాలు ఈ సందర్భంగా రాబోయే కాలంలో ఏఏ పనులు చేయాలని నిర్ధారించి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లీల వీఆర్పి పిల్లా రూప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై..

## న్యాయ విజ్ఞాన సదస్సు..

### ప్రస్తుతం అమలవుతున్న చట్టాలపై వివరించిన జిల్లా జడ్జి.. యం వెంకట శేషమ్మ



గొలుగొండ అక్టోబర్, 03 ప్రభాతవార్త

సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చట్టపరంగా... న్యాయంగా...ఏ విధంగా ప్రతిఘటించాలో అవగాహన కల్పించిన విశాఖపట్నం జిల్లా మెజిస్ట్రేట్( జడ్జి ఎం వెంకట శేషమ్మ. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విదాన్ సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మహిళ చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులు పడుతున్న ఇబ్బందులపై ఏ విధంగా రక్షణ పొందాలి ఏ చట్టంలో ఏమి పొందుపరిచారో వివరించారు. చట్టాలను సద్వినియోగం చేసుకొని న్యాయపరమైన హక్కులను పొందే అర్హత ప్రతి ఒక్క మహిళకు. ఉందన్నారు ముఖ్యంగా బాలికల్లో ఈ చట్టాలపై అవగాహన పెరగాలని బ్యాడ్ టచ్.. గుడ్ టచ్.. అంటే ఏమిటో తెలియజేయాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ప్రతి సందర్భంలో బాలికలు మహిళలు ఈ విధమైన వేధింపులకు గురవుతున్నారని అన్నారు. చట్టాలన్నిటిపై మహిళా కల్పిస్తున్న రక్షణ తద్వారా పొందే న్యాయం పై విస్తృతంగా చర్చి జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సీపట్నం టౌన్ ఇన్చార్జి సీఐ కుమారస్వామి మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా తమ సమస్యలపై న్యాయం పొందే అవకాశం చట్టాలు కల్పించాయని అన్నారు. తమ పిల్లల ఎదుగుదలలో ఎదుర్కొనే అనేక దాడులు సమస్యలపై ధైర్యంగా ఎదిరించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి అనంతలక్ష్మి, డిఆర్ డిఏ ఏ పి డి డైజీ, నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ జై సురేంద్ర, నర్సీపట్నం ఎస్సై రాజారావు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ గొలుగొండ ప్రాజెక్ట్ పి వో శ్రీ గౌరీ, అంగన్వాడీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ సభలతోని సమస్యలు పరిష్కారం

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 03, ప్రభాతవార్త





గ్రామసభలతోని సమస్యలు పరిష్కారం అవుతుందని అరకు పంచాయతీ సర్పంచ్ గుడ్డు శారద అన్నారు. గురువారం అరకు సంత వేలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి గాంధీ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి సభ్యురాలు జానకమ్మ మాట్లాడుతూ గ్రామసభలు పంచాయతీ పెట్టుకుంటేనే గ్రామ సమస్యల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే మార్గం ఉంటుందని వారు అన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులకు సాలు వద్దు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లి భాయ్, జీవన్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 575 కేజీలు గంజాయి స్వాధీనం

### నలుగురు అరెస్ట్: రాత్రి 11 దాటితే రోడ్లపై కనిపిస్తే చర్యలు: పాడేరు ఎ ఎస్పీ ధీరజ్

పాడేరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త



పెబయలు మండలం సీతగుంట పంచాయతీ రోగులపేట కూడలిలో ముందస్తుగా అందిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీలు చేస్తుండగా ముంచింగిపుట్టు మార్గం నుంచి వస్తున్న బోలోరో వాహనం ఆపి తనిఖీ చేయగా ఆ వాహనంలో 18 బస్తాల్లో 455 కేజీలు గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న గుర్తించి గంజాయి స్వాధీనం చేసుకుని మూడు ద్విచక్ర వాహనాలను అలాగే ఆరు సెల్ ఫోన్లను, .5300 రూపాయలు నగదును, ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నామని అలాగే ముంచ%శీ%గిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయితీ నేతాజీ పాఠశాల వద్ద బోలోరో పైనా ప్రత్యేక అరలు ఏర్పాటు చేసి 120 కేజీలు గంజాయి అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని అయితే వాహనం నడుపుతున్న వ్యక్తి పరారు కాగా ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నామని,పరారీలో ఉన్న వ్యక్తి కోసం గాలిస్తున్నామని పాడేరు అదనపు ఎస్పీ ధీరజ్ తెలిపారు.గురువారం పాడేరు సర్కిల్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎ ఎస్పీ ధీరజ్ మాట్లాడారు. ఈ రెండు వేర్వేరు ఘటనలో నలుగుర్ని అరెస్టు అరెస్ట్ చేసినట్టు ఆయన తెలిపారు.ఈ కేసుల్లో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని ఏ ఎస్పీ ధీరజ్ తెలిపారు. పాడేరు, చింతపల్లి డివిజన్ పరిధిలో ప్రజలకు విజ్ఞప్తి రాత్రి 11 గంటల తర్వాత రోడ్లుపై తిరిగిన, కనిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాడేరు అదనపు ఎస్పీ ధీరజ్ హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఏజెన్సీలో గంజాయి రావాణా, ద్విచక్రవాహనాలు దొంగతనాలు, ఇంట్లో చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేశామని, అత్యవసర సేవలకు మినహాయింపు తప్ప అనసరంగా రోడ్లపై 11 గంటల తర్వాత తిగిరితే వారిని ప్రశ్నిస్తామని సరైన సమాధానం చెప్పకోపోతే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎ ఎస్పీ ధీరజ్ హెచ్చరించారు. ఎవరైన గంజాయి సాగు చేయడం గాని, రవాణా చేయడం, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్ప వని అయన హెచ్చరించారు. గంజాయి రవాణా ఒడిశాలో రవాణా జరుగుతుందన్నారు. మల్కాన్గారి జిల్లా నుంచి కోరాపుట్ మార్గంలో తరలిస్తున్నారన్నారు ముంచింగిపుట్టు, పెదబయలు మండలాల్లో ప్రధాన మార్గలు రవాణాకు వినియోగిస్తున్నారని దీనిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. పాడేరు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జి.మాడుగుల సీఐ వెంకటరావు,పాడేరు ఎస్ఐ సూర్యనారాయణ,పెదబయలు ఎస్ ఐ రమణ పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం.. వారి నైజం

### బదిలీ పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం





కొయ్యూరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేవారని, వారి నైజం ఎంతో అభినందనీయమని బదిలీ కాబడిన పలువురు పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి పలువురు వక్తలు కొనియాడారు. గురువారం మండలంలోని కొమ్మిక పంచాయితీలో గ్రామ సభ ఏర్పాటుచేసి, ఈ సందర్భంగా బదిలీ కార్యదర్శులను స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఐదేళ్ళు విధులు నిర్వహించి కాలపరిమితి పూర్తి చేసుకుని బదిలీ కాబోతున్న సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ఆర్పీ నాయుడు, సచివాలయ కార్యదర్శి సుర్ల వెంకటేశ్వర్లు లను గ్రామ సర్పంచ్, పంచాయితీ ఎన్డీఏ కూటమి నాయకులు, ఇతర పార్టీల నాయకులు దుశాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభ, అలాగే బదిలీ కార్యదర్శులను ఉద్దేశించి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యదర్శులు చేసిన సేవలను కొనియాడారు. పంచాయితీ అభివృద్ధి పథంలో నడవాలంటే, కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీలు తారతమ్యాలు లేకుండా కలిసి కట్టుగా పనిచేయాలని పంచాయితీ అభివృద్ధి కోసం యువత బాధ్యత తీసుకోవాలని అర్జున్ రెడ్డి అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు,వార్డు సభ్యులు సతీష్ మాట్లాడుతూ... స్థానికంగా ఉన్న సమస్యలు గుర్తించడంలో గ్రామాల యువత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్రామ సభను ఉద్దేశించి అన్ని ప్రభుత్వ శాఖల పంచాయితీ అధికారులు అందిస్తున్న సేవలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సెగ్గె సూరిబాబు, సీదరి నాగరాజు మాజీ ఎంపి టీసీ, మాజీ సర్పంచ్ లోవరాజు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు దర్శి సతీష్, లోచల రాంబాబు అఖిల పక్షం నాయకులు, బంటు లక్ష్మయ్య అఖిల పక్షం నాయకులు, సాలేబు నూకరాజు,కేదరి బాలరాజు, దోని భూలోకం, వైసిపి నాయకులు గంగరాజు, సుధాకర్,సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, పంచాయితీ వీఆర్పీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నల్లగొండ పంచాయతీ కార్యదర్శి ఎస్ ఎస్ గౌరీ వరహాలు చీడిగుమ్మలకు బదిలీ అవ్వడంతో మాజీ ఏఎంసీ చైర్మన్ జైత్ రాజులమ్మ, మాజీ సర్పంచ్ జగదీశ్వరి, వార్డు మెంబర్ లక్ష్మి, అచ్యుత్, సాగరి భూపతమ్మ, చిట్టెమ్మ, పుష్ప, అంజలి, చిన్న తల్లి, రాజేశ్వరి, మణి తదితరులు ఘనంగా సన్మానించారు.

# వంద రూపాయల అప్పుపై ఇద్దరి మధ్య ఘర్షణ ఒకరికి తీవ్ర గాయాలు...



ఎలమంచిలి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం కొత్తలి గ్రామం బ్లేడుతో ఒకరిపై దాడి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు వివరాల్లోకెళ్తే రూరల్ ఎస్సై ఫణీంద్ర తెలిపిన వివరాలు ప్రకారం నూకిరెడ్డి శ్రీనివాస్ అనే వ్యక్తి బంగారు వెంకటరమణకు గతంలో ఇచ్చిన వంద రూపాయలు అప్పు గురించి ఇవ్వమని అతని అడగగా ఇద్దరూ ఘర్షణ పడి సదరు బంగారు వెంకటరమణ వ్యక్తి షాపు వద్దకెళ్లి బ్లేడు తీసుకొని వచ్చి ఆ బ్లేడులతో శ్రీనివాస్ కి గాయపరచడం వలన అతనికి మెడ భాగమున తలపైన చేతికి గాయాలవ్వడంతో అతనిని 108 వాహనంలోఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం నిమిత్తం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించినట్లు రూరల్ ఎస్సై ఫణీంద్ర తెలియజేశారు. శ్రీనివాస వద్ద నుండి ఫిర్యాదు తీసుకుని కొత్తలి గ్రామానికి వెళ్లిన రూరల్ ఎస్సై ఫనీంద్ర పెద్దల సమక్షంలో నిందితుడిని రైల్వే గేటు దగ్గర అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ తెలియజేశారు.

# పింఛన్ల పంపిణీలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానం

## అభినందించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త



పించన్ల పంపిణీలో జిల్లా ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో 1,24,778 మంది లబ్దిదారులకు పించన్లు విడుదల కాగా 1,24,190 మందికి పంపిణీ చేసి 99.75 శాతం పంపిణీతో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. మొదటి రోజైన సెప్టెంబర్ ఒకటవ తేదీ రాత్రి 11.00 గంటల సమయానికి జిల్లా వ్యాప్తంగా 93 శాతమ మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఎ పిడి వి. మురళిని కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. గత నెలలో కూడా జిల్లా మొదటి స్థానం సాధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. కాగా జిల్లాలో జికె వీధి మండలం 99.75 శాతం పంపిణీ చేసి మొదటి స్థానం సాధించగా, కూనవరం మండలం 99.29 శాతం పంపిణీ తో పించన్లు పంపిణీ చేసి ఆఖరి 22వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ వివరించారు. ఇందులో కేవలం 588 మందికి మాత్రమె వివిధ కారణాల వల్ల పంపిణీ జరగలేదని, ప్రస్తుతం మరొక్కసారి గ్రామ స్థాయిలో పంపిణీకి సచివాలయ సిబ్బంది కసరత్తు చేస్తున్నారని, తదుపరి ఆయా కారణాలను విశ్లేషించి నివేదికలు సమర్పిస్తే తదుపరి నెలలో వాటిపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రమాదవశాత్తు ఇరువురు వ్యక్తులు మృతి...



నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త

సంఘటనలో ఇరువురు వ్యక్తులు మృతి చెందారు. మండలంలోని డొంకాడ గ్రామానికి చెందిన కడింపల్లి సత్యనారాయణ( 62) గేదెల మేపేందుకు పోలవరం కాలువ వద్దకు బుధవారం సాయంత్రం వెళ్లగా ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా వడ్డాది మాడుగుల మండలం వీరవల్లి అగ్రహారం గ్రామానికి చెందిన హె ట్టిరో కార్మికుడు గోవిందరావు (40 పనిచేస్తున్నాడు బహిర్భూమి కోసం ఉపమాక శివారు కొండ వెనుక పాలెం వెనుకకు వెళ్ళగా గోతిలో పడిపోవడంతో ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్సీ సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీ క్రిమిసంహారక మందులతో జాగ్రత్త సుమీ...!

## మండల వ్యవసాయాదికారిణి ఉమాదేవి.

కొయ్యూరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త



రైతులు తమ పంటలకు ప్రబలిన చీడపీడల నివారణకై వాడే పురుగుమందుల కొనుగోలులో దుకాణదారుల వద్ద కొనిమోసపోవద్దని విలేజ్ వ్యవసాయ సిబ్బంది లేదా మండల వ్యవసాయాదికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఏ ఓ ఉమాదేవి కోరారు. మండలం లోని రేవళ్లు, చీడిపాలెంలలో "పొలంబడి పిలుస్తుంది' ' కార్యక్రమం నిర్వహించారు. ఏ ఓ ఉమాదేవి స్థానిక సిబ్బంది, తో రైతులు వేసిన పంటలను క్షేత్ర సందర్శన లో పరిశీలించి వరి పంటలో దోమఉధృతి ఎక్కువగా ఉంటే దాని నివారణకు ఇదాచలోప్రిడ్ 17.8 మరియు 50 ఎంఎల్ ఒక ఎకరానికి వాడాలని సూచించారు. అలాగే వచ్చే నెల 15 తేది నాటికి ధ్యానం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు ఏ ఓ తెలిపారు. చీడిపాలెం లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ ఓ ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం లో చీడిపాలెం, రేవళ్లు సర్పంచ్ లు వెంకటలక్ష్మి, నత్తూరు సోమన్న దొర, వీఏవోలు రూప, ఉష, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామసభలు

నక్కపల్లి, అక్టోబర్, 03, ప్రభాతవార్త





మండలంలోని వివిధ పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు నేపథ్యంలో ప్రశాంతంగా ఆయా గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల ఆధ్వర్యంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈవోపీఆర్డి సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు సారద్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశారు. నక్కపల్లి పంచాయతీ పరిధిలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తదితరులు సమక్షంలో అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు పలు తీర్మానాలు చేశారు. ఈవో పీవీపీ రాజశేఖర్ జరిగిన గ్రామసభలో కుమారస్వామి పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు ఆరోగ్య సూచనలు

కశింకోట అక్టోబర్, 03, ప్రభాతవార్త



కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వయో వృద్దులు సూచనల ఆరోగ్య కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నీలిమ రాణి ఆధ్వర్యంలో వయో వృద్దులకు అందరికి ఆరోగ్య కార్యక్రమం ల మీద అవగాహన కల్పించారు. వృద్ధులకు డయాబెటిస్ మీద హైపర్టెన్షన్ మీద అవగాహన కల్పించారు. ఉదరకోస, శ్వాస కోస, మూత్రపిండ సమస్య వ్యాధులపై మరియు గ్యాస్ట్రిక్, సమస్యల మీద అవగాహన ఆరోగ్య సూత్రాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ రావు సత్యవతి, విజయలక్ష్మి, పారామెడికల్ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

# చెరుకుంపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



రాజవొమ్మంగి అక్టోబర్, 03, ప్రభాతవార్త

చెరుకుంపాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అనుబంధ శాఖల తో కలిసి రైతుల పొలాలను పరిశీలించారు. రైతులకు ఆయా శాఖల వారీగా అందించే ప్రభుత్వ సేవలపై అవగాహనను కల్పించారు. ఈసందర్భంగా ఏ. ఓ రమేష్ నాయుడు మాట్లాడుతూ కోతుల బారి నుండి పంట పొలాలను రక్షించేందుకు సోలార్ కంచెను వేయించుకోవాలన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవామృతం, పచ్చిరొట్ట, సేంద్రియ ఎరువులను ఎక్కువగా వాడాలన్నారు. భూసార పరీక్షలు చేయించుకొని తర్వాత వ్యవసాయ శాఖ అధికారులు సూచనలపై ఎరువులు వాడాలన్నారు, ఈ పంట నమోదు పై చర్చించారు. పంట రుణాలు, పంటల బీమా, పెట్టుబడి సాయం, సబ్సిడీ, ఎస్ టి రైతులకు 90 శాతం సబ్సిడీ మీద డ్రిప్ ఇరిగేషన్ పైపులు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఏ. ఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, వ్యవసాయాధికారి పి రమేష్ నాయుడు, పశువైద్యాధికారి డా. తరుణ్,, సచివాలయ వ్యవసాయశాఖ సహాయకులు ఎ.కోటేశ్వరరావు, సచివాలయ పశు వైద్య సహాయకులు సుబ్బరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

# దసరా నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

## ఇలా నుండి భోగి దిగిన దుర్గమ్మ తల్లి

కశింకోట అక్టోబర్, 03, ప్రభాతవార్త



దసరా ఉత్సవాలలో భాగంగా గురువారం దుర్గమ్మ తల్లి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రతి గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాలు ప్రతిష్ట చేసి పూజలు జరిపారు. అంతకుముందు అమ్మవారి విగ్రహాలను భాజా భజంత్రీలతో డప్పు వాయిద్యాలతో ప్రత్యేక అలంకరణ చేసి గ్రామాల పురవీధులలో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టించారు.అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి మాల ధారణ చేశారు.

# ఘనంగా శ్రీ సత్తమ్మ తల్లి పండగ మహోత్సవం

కశింకోట అక్టోబర్, 03, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోర్టులోని సత్య నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ సత్తమ్మ తల్లి పండగ మహోత్సవం గురువారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్ద ఉదయం నుండి గ్రామస్తులు భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం సత్యా నగర్ కాలనీలో సాంస్కృతిక. కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో.. నాటి ప్రభుత్వం.. నేటి ప్రభుత్వం

## చేపట్టిన పనులపై చర్చ



గొలుగొండ అక్టోబర్, 03 ప్రభాతవార్త

పంచాయతీల్లో గ్రామసభలు సర్పంచులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో నాటి ప్రభుత్వం చేపట్టి కార్యక్రమాలు, నీటి ప్రభుత్వంలో అమలు జరిగే అంశాలపై చర్చ నిర్వహించారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాలు పరిష్కారం పై మొదటిగా చర్చ జరగగా అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగింపు పై అధికార పార్టీ నాయకులు తమ ప్రభుత్వంలో అమలు జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. 2014 నుంచి 19 మధ్యలో నిలిచిన ఎన్టీఆర్ గృహాలకు నిధులు మంజూరు అవుతున్నట్లు, జగనన్న కాలనీలో నిర్మాణాలకు నిధులు కొనసా కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, ప్రజల నుండి అందిన వినతల పరిష్కారం పై చర్చలు జరిగాయి. గ్రామసభలో లేవనెత్తిన అంశాలను తదుపరి జరిగే గ్రామసభ నాటికి ఏ చర్యలు తీసుకున్నారు వాటికి తగిన పరిష్కారం లేక అధికారులు చూపుతున్న అంశాలపై వివరించాలని అధికార ప్రతిపక్షాలు లేవనెత్తారు. 27 గ్రామపంచాయతీలో జరిగిన సమావేశాల్లో వాళ్ళ అంశాలను తీర్మానంలో పొందుపరిచారు. పప్పుశెట్టిపాలెం గ్రామపంచాయతీలో సమావేశం జరిగినప్పటికీ రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు హాజరు కాకపోవడంతో వాయిదా వేయాలని అధికార పార్టీ నాయకులు కోరారు. దీనిపై కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ హాజరు కాకపోవడం పై తగు చర్యలకు నోటీసులు అందజేయడం జరుగుతుందని గ్రామసభ కొనసాగించాలని కోరారు. హాజరైన సభ్యులు సమావేశం జరిగిన అంశాల చర్చిపై తీర్మానం పొందుపరచడంపై సంతకాలు చేయకుండా వెనిజురుగారు. అన్ని గ్రామ పంచాయతీల్లో సజా సజావుగానే సమావేశాలు జరిగాయి. సర్పంచులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు, అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త ఎల్లవరం.. కసిమిలో... 'పొలం పిలుస్తుంది కార్యక్రమం'

గొలుగొండ అక్టోబర్, 03 ప్రభాతవార్త



రైతులు సాగు చేసే వరి పంటను ప్రస్తుత ఖరీఫ్ లో సాగు పద్ధతులు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు వివరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుధారాణి అన్నారు. కొత్త ఎల్లవరం కసిమి గ్రామపంచాయతీలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా సాగు విధానంలో రైతులు అవలంబించవలసిన పద్ధతులపై తెలియజేశారు. నేరుగా పంట పొలాల్లోనే రైతులతో కలియతిరిగి వరి పైరును ఆశిస్తున్న చీడపీడలను ఏ విధంగా ఎదుర్కోవాలో అక్కడే తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎల్లవరం గ్రామంలో రైతులతో సర్పంచ్ కొల్లు రాంబాబు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సాగు విధానంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వారిలో ఆకు ముడత దోమకాటు కనిపిస్తుందని వీటికి తగిన మందులను కూడా రైతులకు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ సహాయకులు,సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దేవీ ఆలయాల్లో శరన్నవరాత్రులు పూజలు ప్రారంభం

రాజవొమ్మంగి అక్టోబర్, 03, ప్రభాతవార్త





గురువారం దేవీశరన్నరాత్రులు సందర్భంగా మండలంలో అన్ని దుర్గాదేవి ఆలయాల్లో ఉదయం నుండే పూజలు ప్రారంభించారు. రాజవొమ్మంగి, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకుంటపురం, ఏ. బి.కాలనీ, చికిలింత, వట్టిగడ్డ, దూసరపాము, లబ్బర్తి, కిర్రాబు,గింజర్తి, శరభవరం పలు గ్రామాల్లో పూజలను చేశారు.జడ్డంగి ఆలయంలో కాళ్ళకూరి వెంకట నాగలక్ష్మి ఆధ్వర్యంలో పూజారి జలసూత్రం సాంబశివరావు భక్తులతో కుంకుమ పూజలను చేయించారు. భజనలను చేశారు. జడ్డంగి, లబ్బర్తి, దూసరపాము పలు గ్రామాల్లో దసరా భవానీ దీక్షలను చేపట్టారు. లబ్బర్తి దుర్గాదేవి ఆలయంలో పండితులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో పూజలను చేయగా గురుభవాని కళ్యాణం భవానీలకు మాలధారణను చేశారు.రాజవొమ్మంగి లో భవానీలు పూజలను చేశారు.

# కృష్ణాదేవిపేట రేంజ్ అధికారిగా శ్రీనివాసరావు

గొలుగొండ అక్టోబర్, 03 ప్రభాతవార్త



నర్సీపట్నం అటవీ డివిజన్ పరిధిలో గల కృష్ణ దేవి పేట అటవీ రేంజ్ అధికారిగా శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. సీలేరు రేంజ్ నుండి కృష్ణ దేవి పేటకు బదిలీపై వచ్చినట్లుగా తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన రేంజ్ అధికారి వెంకట్రావు సీలేరుకు రేంజ్ అధికారిగా బదిలీ అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేంజ్ అటవీ సంరక్షణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని అన్నారు. అక్రమంగా కలప తరలించిన, అడవిని నరికిన అటవీ చట్టం ప్రకారం చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన, పర్యవేక్షణ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కలప వస్తువులు తయారు చేసే వారు తప్పనిసరిగా అధికారికంగా కొనుగోలు చేసిన కల్పన మాత్రం వినియోగించాలని అలా కాకుండా అక్రమంగా కలపనిలువచేసినా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారికి డిఆర్ఓ వి సత్యనారాయణ, గోల్కొండ సెక్షన్ అధికారి లక్ష్మణ్, బీట్ ఆఫీసర్ ఎరుకులమ్మ, సత్యనారాయణ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయవాడ వరద బాధితులకు మాజీ సెంట్రల్ ఫోర్స్ పాతికవేలు అందజేత



కశింకోట అక్టోబర్, 03, ప్రభాతవార్త

విజయవాడ వరద బాధితులకు విశాఖపట్నం అనకాపల్లి మాజీ సెంట్రల్ హార్మడు కోర్సెస్ వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి 25,000 చెక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే అయిన పల్లా శ్రీనివాసరావుకు గాజువాక లోని ఆయన కార్యాలయంలో గురువారం అందజేశారు. అదేవిధంగా విశాఖపట్నం అనకాపల్లి మాజీ సెంట్రల్ ఫోర్సెస్ సంఘ అధ్యక్షుడు వి. హరినాథ్, కార్యదర్శి జి ఎస్ బి సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షుడు రామారావు మరియు సంఘ సభ్యులు కలిసి వీరి అసోసియేషన్కు స్థలం మంజూరు చేయమని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారి వినతి పత్రాన్ని పరిశీలించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్టేట్ కార్పొరేషన్ లో తగు న్యాయం చేస్తానని చెప్పారు.

## పాడేరు ఆర్టీసీ దుర్గ గుడి వద్ద ఘనంగా ప్రారభమైన

# నవరాత్రి మహోత్సవాలు

పాడేరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త





దసరా నవరాత్రి మహొత్సవాలు సందర్భంగా పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం లో శ్రీ దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి మహొత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం ప్రారంభం అయ్యాయి.ఆలయం ప్రక్కన హెూమం మండపంలో నిలువెత్తు దుర్గాదేవి ప్రతిమను ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు.అలాగే దుర్గాదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ప్రతిమను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, ఆలయ కమిటీ అధ్యక్షులు రొబ్బి రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి మహొత్సవాలు ఆలయ కమిటీ అధ్యక్షులు రొబ్బి రాము,శ్రీను,నాగరాజు, బుజ్జి,నాగు,అప్పారావు,చిన్ని,వైస్ ఎంపిపి గంగాపూజారి శివ కుమార్,ఎంపీటీసీ గుడెపు ఉషారాణి,వార్డు మెంబర్ వర్తన వరలక్ష్మి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయానికి భవాని భక్తులు తాకిడి



పాడేరు, అక్టోబర్, 03, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి భవాని భక్తులు అమ్మవారు దర్శనానికి అధిక సంఖ్యలో రావడంతో ఆలయం భవానీ భక్తులతో కిక్కిరిసి పోయింది.దీంతో అమ్మవారి ఆలయం భవానీ భక్తులతో సందడిగా మారింది.

# టమోట, ఉల్లి ధరల నియంత్రణపై దృష్టి సారించాలి


## ధరల నియంత్రణ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

విశాఖపట్నం, అక్టోబర్, 03, ప్రభాతవార్త



మార్కెట్లో టమోటా, ఉల్లిపాయల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వినియోగదారుల అవసరాల మేరకు నిల్వలను అందుబాటులో ఉంచాలని, ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యులతో సమావేశమైన ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం ఉల్లిపాయలు, టమోటా ధరలు అధికంగా ఉన్నాయని వాటిని నియంత్రించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. చిత్తూరు నుంచి టమోటాలను తీసుకు రావాలని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్ స్థితిగతులను అంచనా వేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతు బజార్లు, బయట మార్కెట్లలో ధరలను పరిశీలించాలని, కమిటీ సభ్యులు, అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని చెప్పారు. రైతు బజార్లలో ఉండే ఎస్టేట్ అధికారులు బాధ్యతగా పని చేయాలని జేసీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో మార్కెటింగ్ ఏడీ యాసిన్, హార్టికల్చర్, డీఎస్వో, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు, ధరల నియంత్రణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వివాహితుడు ఆత్మహత్య



గాజువాక, అక్టోబర్, 03, ప్రభాతవార్త

కుటుంబ కలహాలు కారణంగా మనస్తాపానికి గురైన వివాహితుడు చెట్టుకు ఊరిపోసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి మల్కాపురం ప్రధాన రహదారి వద్ద గురువారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.......జీవీఎంసీ 61 వ వార్డు వెంకన్నపాలెంలో నివాసం ఉంటున్న పిల్లి సన్యాసిరావు (50) స్థానికంగా చికెన్ షాప్ లో పనిచేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు భార్యలు ఒకరు మల్కాపురంలో ఉండగా ఇంకొకరు కాకినాడలో నివాసం ఉంటున్నారు. ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రెండు రోజులుగా సన్యాసిరావు భార్య భాగ్యలక్ష్మి తో వివాదం పడుతూనే ఉన్నాడు. దీంతో బుధవారం రాత్రి ఇంట్లోంచి వచ్చేసిన సన్యాసిరావు మనస్థాపానికి గురై హెచ్పిసిఎల్ గోడ కు ఆనుకొని ఉన్న చెట్టుకు పైకి ఎక్కి ఉరిపోసుకుని ఆత్మ చేసుకున్నాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులఫిర్యాదుమేరకు మల్కాపురం సిఐ విద్యాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని వివరాలు కారణాలు తెలుసుకున్నారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించామని కేసు నమోచేసి చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా మృతుడి మొదట భార్యకు పాప బాబు,రెండొవ భార్యకు పాప అని సమాచారం.



## అట్టహాసంగా మొదలైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

మాధవధార, అక్టోబర్ 03, ప్రభాతవార్త

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాధవధార, సీతన్నగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నాడు ఘనంగా మొదలు అయ్యాయి. ఆలయ ధర్మకర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాటులతో మొదటి రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలి రోజు వేడుకలలో భాగంగా శ్రీ బాల త్రిపుర సుందరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రుల్లో భాగంగా మొదటిరోజు కావడంతో ఉదయం 6గంటల నుండే వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు తమ స్వహస్తాలతో పాలాభిషేకం నిర్వహించారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కీర్తి మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో పది రోజుల పాటు అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని, శరన్నవరాత్రుల్లో మొదటి రోజు దుర్గమ్మ 'బాలత్రిపుర సుందరి'గా దర్శనమిస్తున్నారని అమ్మవారు దర్శనంతో పుణ్యం కలుగుతుందని, సద్బుద్ధి కార్యసిద్ధి లభిస్తుందని, మానసిక బాధలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారని, త్రిపురసుందరీ దేవి అనుగ్రహం కోసం ఈరోజు బాలార్చన చేస్తారని,ఈ దేవత అనుగ్రహిస్తే సంతానం కలుగుతుందని పండితులు అన్నారని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేసినట్లు సనపల కీర్తి తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ స్తులు, మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఆలయం అంతటా విద్యుత్ వెలుగులతో, పూలు,పండ్లతో అందంగా ముస్తాబు చేశారు.

## లీలా మాధవ స్వామిని దర్శించుకున్న జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము

మాధవధార,అక్టోబర్ 3, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక ప్రాంతంగా పేరొందిన మాధవధారలో గల శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంను జీవీఎంసీ జోన్-5 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము వార్డు పర్యటనలో భాగంగా గురు వారం సందర్శించి మాధవస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి అందాల మధ్యలో ఉన్న లీలా మాధవస్వామి ఆలయం సందర్శించడం ఆహ్లాదంగా ఉందని, పర్యాటకులు, భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా పారిశుధ్యం సంబంధిత అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా 50వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ బోడేపల్లి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకటాపురంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆనందపురం అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయితీ వెంకటాపురంలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక యువకులు సుమారు 30 మంది మండపం ఏర్పాటు చేసి అందులో కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి మాలలు ధరించారు. తొమ్మిది రోజులు పాటు అమ్మవారికి పూజలు చేసి అనంతరం విజయవాడ వెళ్లి కనకదుర్గమ్మను దర్శించుకుంటామని ఆమె అనుగ్రహం పొందడానికి మొక్కులను చెల్లించుకుంటామని యువకులు తెలిపారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఎలమంచిలి, అక్టోబర్ 03, ప్రభాతవార్త



పట్టణంలోని కొంబాయిగుండం పార్క్ పక్కన మెయిన్ రోడ్డు వద్ద అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ 2014 2019 సంవత్సరంలో దిగ్విజయంగా నడిచిన అన్న క్యాంటీన్ మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెరుస్తామని మాట ఇచ్చిన ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ ప్రారంభించారని దీనికి అనుగుణంగా ఎలమంచిలి పట్టణంలో పేదవాడి కడుపు నింపడం కోసం ఐదు రూపాయలకే నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈరోజు నుండి అన్న క్యాంటీన్ అందుబాటులోకి వచ్చినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు పేదవాడికి అన్నం పెట్టే మంచి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నమాట ప్రకారం ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రమకుమారి ఎలమంచిలి జనసేన పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు జిల్లా జనసేన నాయకులు కొట్టారు నరేష్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు నానాజీ తెలుగుదేశం నాయకులు ఆదారి ఆదినారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలి

ఆనందపురం అక్టోబర్ 3, ప్రభాతవార్త



సమాజంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములై తమ వంతు సహకారం అందిస్తే మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని గంభీరం పంచాయతీ బోయపాలెం, రెడ్డిపాలెం కాలనీలలో దివీస్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి కేంద్రాల (ఆర్వో ప్లాంట్లు) ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేస్తున్న ఆర్వో ప్లాంట్లను స్థానికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు రక్షిత మంచినీరు ప్రజలకు అన్నివేళల అందుబాటులో ఉన్నట్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దివీస్ జనరల్ మేనేజర్ ఎంఎస్ఎన్ రావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా రెండు ప్లాంట్లకు రూ. 8.25 లక్షలు వెచ్చించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఉప సర్పంచ్ బొట్ల శ్రీనివాసరావు, దివీస్ కంపెనీ ప్రతినిధులు సురేష్ కుమార్, శేఖర్ బాబు కార్యదర్శి చలపతిరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 65వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక,అక్టోబర్ 3,ప్రభాతవార్త



జీవీఎంసీ 65వ వార్డు, భానోజీ తోటలో రూ.39 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, వరదనీటి కాలువ నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచన మేరకు వార్డులో పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కొండవాలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వార్డులో ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వార్డులో ఇండోర్ స్టేడియం ఆధునీకరణ చేపట్టాలని,ఈత కొలను నిర్మించాలని వాటిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు తెదేపా సీనియర్ నాయకులు, భానోజీ తోట అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం గోడపత్రిక ఆవిష్కరణ

గాజువాక,అక్టోబర్ 3,ప్రభాతవార్త



గాజువాక బీసీరోడ్ కాకతీయ ఆర్చ్ దగ్గర టీడీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న మెగా రక్తదాన శిబిరం పోస్టర్ను పాతకర్నవాని పాలెంలో బీజేపీ కార్యాలయంలో గురువారం గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి. నరసింగరావు చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని అన్నారు. టిడిఎస్ ఆధ్వర్యంలో జరగబోతున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత ఆరు సంవత్సరాలుగా ట్రస్ట్ సభ్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీడీఎస్ ఫౌండేషన్ సభ్యులు ఢిల్లీ సనపల, అనిల్ కుమార్, చందు శ్రీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా దేవీనవరాత్రుల తొలిరోజు పూజలు ప్రారంభం

### భక్తులతో కిట కిటలాడిన అమ్మవారి దేవాలయాలు -వేల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



గాజువాక, అక్టోబర్ 3,ప్రభాతవార్త

గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వాడవాడలా దేవీ నవరాత్రుల ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. గాజువాక, పెదగంట్యాడ, అక్కిరెడ్డిపాలెం, కుర్మన్నపాలెం, స్టీల్‌ప్లాంట్, అగనంపూడి, సింధియా, శ్రీహరిపురం తదితర ప్రాంతాలలో ఉన్న అమ్మవారి ఆలయాలలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు దేవాలయాలను విద్యుత్ దీపాలతో అత్యంతసుందరంగా తీర్చిదిద్దారు. శరన్నవరాత్రులు తొలిరోజులో భాగంగా అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితుల సమక్షంలో అమ్మవారికి ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక, కుంకుమ పూజలు నిర్వహించారు. పెదగంట్యాడ, సీకువని పాలెం, సీతానగరం, చిన గంట్యాడ ప్రాంతాలలో ప్రారంభ మైన శరన్నవరాత్రి ఉత్సవాలకు గాజువాక బీజేపీ కన్వినర్ కర్ణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీఎస్‌ఆర్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులు తొలిరోజు శ్రీ బాల త్రిపురసుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారని అన్నారు. నేటి నుండి విజయదశమి వరకు ప్రతి రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని అన్నారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి మాల ధారన చేసి నిష్టగా పూజలు హోమ గుండాలు ఏర్పాటు చేశారని అన్నారు. అన్నసమారాధన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలకర్ర రమణ, భువనేశ్వరి, ములకలపల్లి ఈశ్వరరావు, రామచంద్ర రావు, వంశీ, సత్యనారాయణ, కృష్ణారావు, మనోహర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా విజయదుర్గమ్మ అమ్మవారు

గాజువాక,అక్టోబర్ 3,ప్రభాతవార్త

గాజువాక కొత్తనక్క వానిపాలెం ఆర్‌టిసి డిపో రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ విజయదుర్గ ఆలయంలో డిపో యూనియన్ సెక్రటరీ, ఆలయ వ్యవస్థాపకులు, కమిటీ చైర్మన్ పిల్ల శంకర్రావు ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం దుర్గదేవి అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గాజువాక నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 58వ వార్డు టిడిపి అధ్యక్షులు కోరాడ శ్రీను పిల్ల శంకర్రావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని తొలిపూజను ప్రారంభించారు. మొదటిరోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి దుర్గాదేవి ఆలయంలో ఉదయం నుంచి భక్తులు పూజలు నిర్వ హిస్తూ భజనలు చేశారు. ఈ నవరాత్రుల సందర్భంగా 3 నుండి 12 వరకు రోజుకు ఒక్క అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని అన్న సమారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ వ్యవస్థాపకులు చైర్మన్ పిల్ల శంకర్రావు తెలిపారు.

## జీవీఎంసీ 67వ వార్డ్‌లో ఘనంగా విజయదుర్గా శరన్నవరాత్రి మహోత్సవాలు



గాజువాక, అక్టోబర్ 3,ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు హైస్కూల్ రోడ్డు కృష్ణానగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయదుర్గా దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన ప్రత్యేకపూజ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీ ఎస్ఎండీ గౌస్, తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పల్లా పెంటరావు, పైడిరాజు, రవి, మహేష్, భూషణ్, నరేష్, లక్కీ, కుమార్, సురేష్ బాబు, సాయి, పవన్, గణేష్ ప్రశాంత్, సందీప్, ప్రసాద్, శ్యాం కుమార్, శ్రీను,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు

ఆనందపురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త



పంటల సాగులో సేంద్రియ పద్ధతలను పాటిస్తే నాణ్యమైన అధిక ఉత్పత్తులు సాధించ వచ్చని జిల్లా వ్యవసాయ పరిశోధన కేంద్రం సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆనంద పురం మండలంలోని కణమాం, గిడిజాల గ్రామాలలో గురు వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిందు సేద్యం వలన సమయం, నీరు ఆదా అవుతుందని వివరించారు. వ్యవసాయ అధికారి సిహెచ్ సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ వరిలో ఎరువులు యాజమాన్యం, మట్టి నమూనాల ఫలితాలు విశ్లేషణ గురించి తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఆవశ్యత గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో పంటలను పండించే విధానం, పురుగులు, తెగుళ్లు నివారణ, కషాయాలు తయారీ గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో గిడిజాల హార్టికల్చర్ అసిస్టెంట్ పి.సరోజ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి స్వచ్ఛంద సంస్థల సాయం



ఆనందపురం అక్టోబర్ 3, ప్రభాతవార్త

ఆరోగ్యపరమైన సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న ఓ పేద కుటుంబానికి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం పాపయ్యపాలెం గ్రామానికి చెందిన రామలక్ష్మికి గత నెలలో ప్రసవ నొప్పులు వచ్చి నీరసించిపోవడంతో నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. నెలలు నిండకుండానే ఆమెకు తక్కువ బరువుతో కవలలు జన్మించడంతో చిన్నారులకు వెంటిలేషన్ మీద ఉంచి చికిత్స అందించాలని డాక్టర్లు సూచించారు. అయితే కొద్ది రోజులు వెంటిలేషన్ పై ఉంచడంతో లక్షలు ఖర్చు కావడంతో తండ్రి లోవరాజు ఆర్థిక సాయం అర్థించాడు. ఈ మేరకు మండలంలోని గంభీరంలో ఉన్న ఓఎస్ జీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దళాయి శివ, సభ్యులు స్పందించి వివిధ మార్గాలు ద్వారా రూ. 29 వేలను సేకరించి తండ్రి లోవరాజుకి అందజేశారు.

## మతోన్మాద శక్తులతో భారతదేశ అస్తిత్వానికి ఎన్నటికైనా పెను ప్రమాదమే

### లౌకిక వాదం కోసం పోరాడిన వ్యక్తి ఏచూరి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



కూనవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త

దేశంలోని మతోన్మాద శక్తులతో భారతదేశ అస్తిత్వానికి ఎన్నటికైనా పెను ప్రమాదమేనని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం టేకులబోరు గ్రాంలోని భాస్కర ఫంక్షన్ హాల్‌లో సీతారాం ఏచూరి సంస్మరణ సభ మండలంలోని టేకులబోరు భాస్కర ఫంక్షన్ హాల్‌లో సిపిఎం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్ అధ్యక్షత, సిపిఎం జాతీయ కార్యాదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మంతెన సీతారాం లు హాజరయ్యారు. సభకు ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి, సిపిఎం, వైసిపి, జనసేన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. సీతారాం ఏచూరి దేశంలో మత సామ్రాశ్యం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, తుది శ్వాస వరకు పోరాడారన్నారు. వారి పోరాట స్ఫూర్తి యువతకు మార్గదర్శకం కావాలన్నారు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని, గెలుపు కోసమే కాకుండా, ప్రజల కోసమే పోరాడే వారు కమ్యూనిస్టులని శ్రీనివాస రావు అన్నారు. అలాంటి గొప్ప లక్షణాలు కలిగిన మహోన్నత వ్యక్తే, సీతారాం ఏచూరి అని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ముంపు ప్రాంత వాసులకు జీవన్మరణ సమస్య అని భావించి, గత 20.ఏళ్ళుగా పోలవరం నిర్వాసితుల కోసం తనదైన శైలిలో ఏచూరి పోరాట ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడారు. పోలవరం ముంపు ప్రాంత ప్రజల గురించి నిత్యం ఆలోచించే ఏచూరి, తన చివరి పర్యటన ముంపు ప్రాతంలోని కూనవరంలోనే మే 9న అశేష జనసందోహం నడుమ సాగిందన్నారు. మతోన్మాద బిజెపిని ఓడించాలని సీతారాం ఏచూరి ఇచ్చిన పిలుపు, ఆ పార్టీ దేశంలో అధికారం చేపట్టిన, ఓటమి అంచులకు మాత్రం తీసుకొని వెళ్లిందని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్ మాట్లాడారు. అమరజీవి సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం, ప్రజా ఉద్యమాలను బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ ఎండి హాబీబ్, ఎ.ఎస్.డి.ఎస్ డైరెక్టర్ వి.గాంధీ బాబు, సిపిఐ నాయకులు గుజ్జా మోహన్ రావు, టిడిపి నాయకులు ఎడవల్లి భాస్కర్. విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జనసేన నాయకులు సాంబశివ, సిపిఎం నాయకులు కార్యవర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, లోత రామారావు, వి ఆర్ పురం జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ, పాయం సీతారామయ్య, ఎటపాక ఐ వి వెంకటేశ్వర్లు, చింతూరు సీసం సురేష్, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు సిఐటియు నాయకులు పల్లపు వెంకట్. వి ఆర్ పురం కార్యదర్శి సోయం చిన్నబాబు, ప్రతినిధులు శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, పెద్దార్కుర్ సర్పంచ్ నాగమణి, రామారావు, శంకర్, సిపిఎం నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## రేసింగ్ చేస్తున్న కొంతమందిపై కేసు నమోదు.. ఎం.వి యాక్ట్ చట్టం ప్రయోగం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పనోరమా హిల్స్ రోడ్‌లో కొందరు ఆకతా యులు బైక్ రేసింగ్ పోటీలు బుధవారం నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు పి.ఎం పాలెం ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు స్థలానికి వెళ్లి కాపు కాయగా, నాలుగు ద్విచక్రవాహనాలపై ఆరుగురు వ్యక్తులు పనోరమా ఐ.టి సెజ్ రోడ్ నుండి ఋషికొండ వైపు వారి వాహనాలపై అతివేగముగా, నిర్లక్ష్యంగా, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ, విన్యాసాలు చేస్తూ వాహనదారులకు, ప్రజలకు హాని తలపెట్టే విధంగా రేసింగ్‌లకు పాల్పడుతుండగా పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వారిని ఆపి అదుపులోనికి తీసుకోవడం జరిగిందన్నారు. వారు నడుపు తున్న వాహనాలు అదుపులోనికి తీసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకుని వచ్చి వారి వారి తల్లిదండ్రులను స్టేషన్‌కి పిలిపించి పోలీసు అధికారులతో వారికి కౌన్సిలింగ్ చేసి అరుగురుపైన లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసినట్టు తెలిపారు. ఈ ఘటన పై సెక్షన్ 206 ఎంవి యాక్ట్ ప్రకారం బైక్ రేసింగ్ చేస్తున్నవారిని సెక్షన్ 189 ప్రకారం, వారి లైసెన్సు మూడు నెలలు రద్దు చేయుటకు లైసెన్సు అథారిటీకి రికమెండ్ చేయడం జరిగినందన్నారు. రెండవ సారి రేసింగ్ చేస్తు దొరికితే శాశ్వతంగా వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయుటకు లైసెన్సు అథారిటీకి సిఫార్సు చేస్తామన్నారు. బైక్ రేసింగ్ లకు పాల్పడడం చట్ట రీత్యా నేరం మరియు వారు తమ ప్రాణాలే పణంగా పెట్టాల్సి వస్తాదని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందన్నారు. కేసుల ద్వారా వారి భవిష్యత్తు నాశనం అవుతుంది, కావునా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఖరీదైన బైకులు కొనేటప్పుడు ఇటువంటి విషయం పరిగణలోనికి తీసుకోవాలని నగర పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చీమలాపల్లిలో రెండు అంతస్తుల కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని సందర్శించిన మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



వేపగుంట, చీమలాపల్లిలో విఎంఆర్డిఏ చే నూతనంగా నిర్మించబడుతున్న రెండు అంతస్తుల కన్వెన్షన్ సెంటర్ భవనాన్ని క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం వీఎమ్మార్డీయే మెట్రోపాలిటన్ కమీషనర్ కేఎస్ విశ్వ నాథన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మార్పులు చేర్పులు సూచించి, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పెదగంట్యాడ ఓపెన్ ఆడిటోరియం, కెఎల్ రావ్ నగర్, కుర్మాన్నపాలెం, ఆగనంపూడి వద్ద సంస్థకు చెందిన భూములను పరిశీలించేరు. అనంతరం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తితో కలిసి మాడుగులలో అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య ప్రణాళికా అధికారి శిల్పా, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్ సింగ్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో పేట నియోజకవర్గం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండాలి : ఎంపీ సీఎం రమేష్

(నక్కపల్లి, ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గంలో అత్యధిక పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి అనకాపల్లి జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉండాలని పార్టీ శ్రేణులకు అనకాపల్లి ఎంపీ, రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయి సమావేశం పి.ఎల్.పురం వద్ద ఒక ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రమేష్ మాట్లాడుతూ ఎంపీగా తన గెలుపుకు కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు అంతే కష్టపడి పార్టీ అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించాలని తెలిపారు. రాష్ట్రంలోనే అనకాపల్లి జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించి అనకాపల్లి జిల్లాకు పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. దీని ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు కనిపిస్తాయన్నారు. అలాగే జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించామని ప్రధాన మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని సీఎం రమేష్ తెలిపారు. ప్రపంచంలో భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ కనుమరుగవుతుందని అన్నారు. ఒక్కసారి ఛాన్స్ అని ఐదేళ్లపాటు రాష్ట్రంలో జగన్ పాపాలు, నేరాలు, ఘోరాలు చేశారని విమర్శించారు. వీటన్నిటి నుండి ప్రజలను రక్షించాలని టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడ్డాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో మంచి ప్రభుత్వంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. అంతకుముందు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ చైర్మన్గా పదవి వచ్చిన సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ ను కలిసి ఘనంగా సత్కరించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, పాయకరావుపేట, నక్కపల్లి, కోటవురట్ల పార్టీ మండల అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు, కోసూరు శ్రీనివాసరావు, పైలా కనకరాజు, పట్టణ అధ్యక్షులు కువల కుమార్, దాసరి జగదీష్, పంపరబోయిన హరిబాబు, మంచాల గాంధీ, పోలినాటి నానాజీ, గింజల నాగమణి పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకై శిక్షణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీసు కాన్ఫరెన్స్ నందు ప్రతిష్టాత్మక నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో(ఎన్.సి.బి)కు చెందిన నలుగురు పోలీస్ ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్.సి.బి అధికారులతో 50 మంది నగర పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బందికి ఈ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిపి బాగ్చి అన్నారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఈ సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ శిక్షణలో భాగముగా నగరంలో డ్రగ్స్ కట్టడి కై ఎన్.సి.బి 5డ్రగ్ డిటెక్షన్ కిట్స్ ను నగర పోలీసు శాఖకు సిపి సమక్షంలో గురువారం అందజేయడం జరిగినది. ఈ సందర్భముగా సిపి బాగ్చి మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా ఎన్.సి.బి ఆధ్వర్యంలో ఎన్.డి.పి.ఎస్ యాక్ట్, వాటి సంబంధిత అంశాలపై ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, ముఖ్యముగా ఎన్.సి.బి డి.జీ వారి అధికారులతో కలిసి ఈ శిక్షణ ఇవ్వడం పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేశారు. 5వ డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌ను అందించారని, అదేవిధంగా ప్రతీ స్టేషన్‌కు ఒక డ్రగ్ డిటెక్షన్ కిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. ప్రతీ కిట్ 6 నెలల తరువాత కాలం చెల్లుతుందని, తరువాత వాటి స్థానంలో కొత్తవి అందజేస్తామని తెలిపారని, తమ శాఖ ప్రధాన ఉద్దేశ్యం, ఎన్.సి.బి విశాఖ పోలీసులు కలిపి డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి, డ్రగ్స్ వ్యాపారం, రవాణా, వినియోగం వంటి మాదక ద్రవ్య సంబంధిత చర్యలను ఉపేక్షించేది లేదని, ఎన్.సి.బి, నగర పోలీసుల పరస్పర లక్ష్యం ఒకటే నగరంలో డ్రగ్స్ పూర్తిగా నిర్వీర్యం చేయడం, ఆ వ్యాపారం చేసే వారు జైలులో ఉండాలి లేదా దేశం వదిలి పారిపోవాలన్నారు. సదరు లక్ష్యం సాధించాలంటే మనం మరింత అవగాహన పెంచుకొని, సమర్ధవంతంగా పనిచేయాలని సిబ్బందిని ఉద్దేశించి ఆదేశాలు జారీ చేశారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎన్.సి.బి నగర పోలీసులకు మరిన్ని నిర్వహించాలని తద్వారా నగర పోలీసు శాఖ డ్రగ్స్ కట్టిడిలో దుర్భేద్యంగా మారుతుందని తెలిపారు. డ్రగ్ అంటే గంజా మాత్రమే కాదు. అని నగరానికి పోర్టులు ఉన్నాయి కాబట్టి ఎక్కువ విలువ ఉండే సింతటిక్ డ్రగ్స్ కూడా వచ్చే ఆస్కారం ఉంది, కాబట్టి మన ఇన్ఫర్మేషన్ మరింత పెంచుకోవడం, చాకచక్యంగా పని చేయడం ఈ శిక్షణ ద్వారా మీరందరూ నేర్చుకోవాలని, శ్రద్ధగా విని నైపుణ్యాలను పెంచుకోవాలని, మీ స్టేషన్‌కు వెళ్లి అక్కడి సిబ్బందికి కూడా నేర్పించాలని తెలుపుతూ పోలీసులకు ఎన్.సి.బి అధికారులు తెలిపారు.

## గీత కార్మికుల కులాలకు మద్యం దుకాణాల కేటాయింపు నోటిఫికేషన్ సత్వరమే జారీ చేయాలి

### ఏపీ ప్రభుత్వానికి విశాఖలో నేతల విజ్ఞప్తి

విశాఖపట్నం, అక్టోబర్3 ప్రభాతవార్త



మద్యం పాలసీలో భాగంగా కల్లు గీత కార్మికుల కులాలకు 10శాతం దుకాణాల కేటాయింపు నిర్ణయంపై ఆయా సంఘాల ఉప కులాలన్నీ హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు విశాఖలోని ఓ హొటల్ లో శెట్టిబలిజ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు గుత్తుల మధుసూదన్ తదితరుల ఆధ్వర్యంలో సమావేశ మయ్యారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో సుమారు 3336 దుకాణాలకు (జనరల్ కేటగిరీలో ఉంచి) అదనంగా 10 శాతం దుకాణాల సంఖ్య పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఈ పెంచిన 10శాతానికి సంబంధించి త్వరగా నోటిఫికేషన్ ఇవ్వనందున గీత కులాల కు వారు నష్టపోతున్నారని, 3336 దుకాణాలకు సంబంధించి నోటిఫికేషన్‌తోపాటు, 10% గీత కులా లకు ఇచ్చిన షాపులు కూడా త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ కేటాయింపులకు సంబంధించిన వాటిలో కొంతమంది సిండికేట్లు దక్కించుకోవాలని చూస్తున్నారని, అలా జరగకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలకు దరఖాస్తుల సమర్పణ ప్రక్రియ వేగవంతమైందని, సిండికేట్, కూటమి పార్టీల నేతల ప్రభావం, ఒత్తిళ్లు అధికమయ్యాయని తెలియవచ్చిందని నేతలు తెలిపారు. తమకు కేటాయిస్తామన్న దుకాణాల సంఖ్యకు ఇంకెప్పుడు నోటి ఫికేషన్ ఇస్తారని ప్రశ్నించారు. ఆలస్యమయ్యేకొద్దీ తాము నష్టపోయే ప్రమాదముందని, ఆ నోటిఫికేషన్ వెంటనే జారీ చేసి ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని హితవు పలికారు. అదే విధంగా ప్రభుత్వ నిర్ణయం ప్రకారం దుకాణాల 10శాతం దుకాణాల కేటాయింపు విషయంలో గీత కార్మికుల ఉప కులా లకే వ్యక్తిగతంగా దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమకు దక్కాల్సిన దుకాణాల విషయంలో సిం డికేట్లు, రాజకీయ నేతల ప్రభావం లేకుండా ప్రభుత్వమే చూడాలని వారంతా ముక్తఖంటంతో డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు ఈ విషయంలో తక్షణేమే జోక్యం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శెట్టి బలిజ సంఘం విశాఖ జిల్లా కార్యదర్శి జయరాం, గీత కార్మిక ఉప కులాల మాజీ యూత్ ప్రెసిడెంట్ జీ శ్రీనివాస్, యాత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి.రమణ, దొమ్మేటి అప్పారావు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ కాల్ ఫ్రాడ్ కేసులో ఇద్దరు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మధ్యప్రదేశ్‌కు చెందిన సత్యం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరేంద్ర అనే ఇద్దరు వ్యక్తులను ఆరోగ్య శ్రీ ఫ్రాడ్ కేసులో విశాఖ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు.. సత్యం, నరేంద్రలు కొంతమంది తెలుగు వ్యక్తులతో కలిసి ఢిల్లీ ప్రాంతంలో ఆరోగ్య యాదృచ్ఛిక మొబైల్ నంబర్‌లకు కాల్ చేసి, ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి వ్యక్తి ఏదైనా ప్రభుత్వ సహాయం పొందారా అని వారు అడుగుతారు. మోసగాళ్లు వారు ప్రభుత్వం నుండి వాపసు మొత్తాన్ని స్వీకరిస్తారని, వారి యూపిఐని అభ్యర్థిస్తారని వారికి తెలియజేస్తారు. దీన్ని నమ్మిన బాధితులు తమ మొబైల్ నంబర్లను అందజేస్తున్నారు. తదనంతరం, మోసగాళ్ళు బాధితుల నుండి నిందితులకు డబ్బును బదిలీ చేసే లింక్‌ను పంపుతారు. ఈ తరహా మోసానికి పాల్పడుతున్నట్లు వెలుగులోకి వచ్చిందని సైబర్ క్రైం పోలీసులకు అందిన ఫిర్యాదు ఆదారంగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు.


## దోపిడి చేసిన ముగ్గురు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రోడ్డుపై నడిచి వెళ్తున్న వ్యక్తులను ఆపి దౌర్జన్యం చేసి దోపిడి చేసిన ముగ్గరు వ్యక్తులను ఎం.వి.పి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ముద్దాయిలలో ఏ1 దాసరి సూర్యకుమార్(28) ఆరిలోవ ఎస్.కె.ఎం.ఎల్ కేటరింగ్ వద్ద కేటరింగ్ బాయ్ గా పనిచేస్తుంటాడు. ఏ2 కారి అప్పన్న(21) చేపల వేట చేస్తుంటాడు. ఏ3 జమ్మిశెట్టి హేమంత్(29) వుడ్ పాలిషింగ్ వర్క్ చేస్తుంటాడు. వీరు చెడు అలవాట్లకు బానిసై అందుకు సరిపడా డబ్బులు వారి వద్ద లేకపోవడంతో ఈ నెల 1వతేది రాత్రి పన్నెండు గంటలు దాటిన తరువాత కృష్ణ కాలేజీ రోడ్‌లో ముగ్గరూ బైక్ మీద వెళుతుండగా ఫిర్యాది ఏరుకొండ రాహుల్ వాటర్ బాటిల్ కోసం నడుచుకుంటూ వస్తున్న సమయంలో ముద్దాయిలు ఫిర్యాది వద్ద బైక్ ఆపి అడ్రసు అడిగినట్లు నటించి అతనిని బలంగా తోసేసి అతని జేబులో ఉన్న సెల్ ఫోన్ లాక్కొని వెళ్లిపోయారు. దీంతో ఎం.వి.పి పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫూటేజి ఆధారంగా నిందితులను అరెస్ట్ చేశారు.

## బైక్ రేసర్లపై కొరడా .. రూల్స్ బ్రేకర్స్‌పై కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పనోరమా హిల్స్ రోడ్‌లో కొందరు ఆకతాయులు బైక్ రేసింగ్ పోటీలు బుధవారం నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు పి.ఎం పాలెం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు స్థలానికి వెళ్లి కాపు కాయగా, నాలుగు ద్విచక్రవాహనాలపై ఆరుగురు వ్యక్తులు పనోరమా ఐ.టి సెజ్ రోడ్ నుండి ఋషికొండ వైపు వారి యొక్క వాహనాలపై అతివేగముగా, నిర్లక్ష్యంగా, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ, విన్యాసాలు చేస్తూ వాహనదారులకు, ప్రజలకు హాని తలపెట్టే విధంగా రేసింగ్ లకు పాల్పడుతుండగా పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వారిని ఆపి అదుపులోనికి తీసుకోవడం జరిగిందన్నారు. వారు నడుపు తున్న వాహనాలు అదుపులోనికి తీసుకుని పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వచ్చి వారి వారి తల్లిదండ్రులను స్టేషన్‌కి పిలిపించి పోలీసు అధికారులతో వారికి కౌన్సిలింగ్ చేసి అరుగురుపైన లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసినట్టు తెలిపారు. ఈ ఘటన పై సెక్షన్ 206 ఎంవి యాక్ట్ ప్రకారం బైక్ రేసింగ్ చేస్తున్నవారిని సెక్షన్ 189 ప్రకారం, వారి లైసెన్సు మూడు నెలలు రద్దు చేయుటకు లైసెన్సు అథారిటీకి రికమెండ్ చేయడం జరిగినందన్నారు. రెండవ సారి రేసింగ్ చేస్తు దొరికితే శాశ్వతంగా వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయుటకు లైసెన్సు అథారిటీకి సిఫార్సు చేస్తామన్నారు. బైక్ రేసింగ్ లకు పాల్పడడం చట్ట రీత్యా నేరం, వారు తమ ప్రాణాలే పణంగా పెట్టాల్సి వస్తాదని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందన్నారు. కేసుల ద్వారా వారి భవిష్యత్తు నాశనం అవుతుంది, కావునా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఖరీదైన బైకులు కొనేటప్పుడు ఇటువంటి విషయం పరిగణలోనికి తీసుకోవాలని నగర పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వంద రోజుల్లో ఏం చేశారు బాబూ..?



విజయనగరం, అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి : వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు సీఎం చంద్రబాబు నాయుడిని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని, దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని బీరాలు పలికిన, పలుకుతున్న కూటమి ప్రభుత్వం నిర్మాణదారులకు ఇసుక అందించడంలో విఫలమైందని మజ్జి శ్రీనివాసరావు ఆరోపించారు. ఎస్.కోట, బొబ్బిలి తదితర ప్రాంతాల్లో మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులు అస్వస్థతకు లోనవడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతోందన్నారు. ఇలాంటి సంఘటనలతో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలంటేనే భయపడుతున్నారని, వారిని ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించాల్సిన దుస్థితికి తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మజ్జి శ్రీనివాసరావు ఆక్షేపించారు. గడచిన వంద రోజుల్లో జిల్లాలో అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించేందుకు వస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమానాశ్రయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధుల కోసం వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# 2,800 కేజీల పిడిఎఫ్ రైస్, మూడు వాహనాలు సీజ్



చీపురుపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

వేర్వేరు ప్రాంతాల నుంచి చీపురుపల్లిలో గల జి.ఆగ్రహారం నందు ఒక వ్యాపారానికి విక్రయిం చేందుకు అక్రమంగా మూడు వాహనాల ద్వారా తరలిస్తున్న 2,800 కేజీల పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న మూడు వాహనాలను సీజ్ చేసినట్లు చీపురుపల్లి ఎస్.ఐ ఎల.దామోదరరావు తెలిపారు. గురువారం ఉదయం తెల్లవారుజామున గస్తీలో ఉంటుండగా మూడు రోడ్ల జంక్షన్ వద్ద నుంచి తరలిపోతన్న వాహనాలను తనిఖీ చేయగా మూడు వాహనాల ద్వారా 2,800 కేజిల పిడిఎస్ బియ్యాన్ని తమ సిబ్బంది పట్టుకన్నట్లు ఆయన తెలిపారు.

# తప్పు చేయకుండా తప్పించేశారు : విలేజ్ బుక్ కీపర్



దత్తిరాజేరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

ఏ తప్పు చేయకుండా ఎటువంటి కారణం లేకుండా రాజకీయ నెపంతో ఉద్యోగం నుంచి నన్ను తొలగించారని మజ్జి వెంకటరత్నం అధికారులు ముందు ఆవేదన వెల్లిబుచ్చారు. ఎం.లింగాలవలస గ్రామంలో బుక్ కీపర్‌గా విధులు నిర్వహిస్తున్నానని డ్వాక్రా సంఘా లను బలపేతం చేసి కొత్త గ్రూపులు తయారు చేసి శ్రీనిధి ద్వారా డ్వాక్రా సంఘాలకు లోన్ ఇప్పించి అన్ని గ్రూపుల సభ్యలతో ప్రతి నెల డబ్బులు కట్టించి ఏ గ్రూపు సభ్యులు నన్ను తప్పుకోమని చెప్పకపోయినా రాజకీయ కక్షతో బుక్‌కీపర్‌గా ఎలా తొలగించారని గ్రామసభలో ఎంపిడివో సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ పి.విజయ బాస్కర్ ముందు ఆమె గోడు వెల్లిబుచ్చుకుంది. మేము వెలుగు అధికారులతో మాట్లాడి నీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమాలపై విచారణ

పార్వతీపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారి అక్రమాలపై దర్యాప్తునకు ఆదేశించినట్లు ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. గురువారం ఆయన విలే కర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. విఏలకర్లు ఇటీవల టౌన్ ప్లానింగ్ అధికారి కనకరావుపై వచ్చిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకుంటున్నారని అడుగుగా సమాధానంగా మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమాలపై ఆరోపణలు దృష్టికి వచ్చాయని పట్టణంలో చాలామంది వద్ద డబ్బులు తీసుకుని నిబంధనలు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తీవ్ర ఆరోపనలు వచ్చాయన్నారు. ఆయనపై విచారణకు ఆదేశించామని విచారణ అధికారి టౌన్ ప్లానింగ్ అధికారి వల్ల ఎవరెవరు ఇబ్బంది పడ్డారు వారంతా ముందుకొచ్చి తెలియజేస్తే చర్యలు తీసుకునేందుకు సిద్దంగా ఉన్నట్లు ఎమ్మెల్యే అన్నారు.

# శతాబి చిట్టిలబలో పొలం పిలుస్తోంది



పాచిపెంట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

పోడు వ్యవసాయంలో దిగుబడులు పెరిగి ఎక్కువ సంవత్సరాలు పోడు సాగు చేయాలంటే ఘన, ద్రవ జీవామృతాలను వేసుకోవాలని వీలైనంతవరకు పశువులు పెంటను కూడా సేకరించి వేసుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో శతాబి చిట్టెలబ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ గిరిజనులు చిరుధాన్యాల సాగును మరింత పెంచాలని గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం చిరుధాన్యాల సాగు పెరిగిందని ఇంకా విస్తీర్ణం పెంచాల్సిన అవశ్యకత ఉందని విస్తీర్ణంతో పాటు దిగుబడులు కూడా పెంచాలని దీని కోసం మన ద్రువజీవామృతాలతో పాటుగా అవసరానిన బట్టి కషాయాలు పిచికారి చేసుకోవాలని విత్తనాలు గుళికలను తయారు చేసుకుని విత్తుకోవాలని సూచించారు. అలాగే గ్రామం మొత్తానికి కనీసం ఒక ట్రాక్టర్ మంజూరు చేయాలని దీంతో పాటుగా ఇక్కడ కాపీ తోటల ఆదాయం బాగుంటుందని దీనికోసం సిల్వర్ వర్క్ ముక్కలను సరఫరా చేయాల్సిందిగా సర్పంచ్ రామయ్య కోరారు. అనంతరం రైతులు ప్రకృతి సేద్య స్టాళ్ళను ఆసక్తిగా తిలకించారు. దేశి దాన్య విత్తనానలు తక్కువ రోజులు పంట విత్తనాఉల పండిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్, ప్రకృతి సేద్య ప్రతినిధులు సురేష, విజయ్ గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఐఆర్డీఏ నిబంధనలపై జీవిత బీమా ఏజెంట్లు ధర్నా

గరివిడి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



ఐఆర్డీఏ నూతన నిబంధనలపై జీవిత బీమా ఏజెంట్లు విరుచుకుపడ్డారు. ఏజెంట్లు పాలసీ దారులకు నష్టం జరిపి విధానాలపై వారు గళం విప్పారు. తమకు కడుపు కొట్టి చర్యలపై వారు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక జీవిత బీమా కార్యాలయం ప్రాంగణంలో సుమారు మూడు గంటలు పాటు దర్నా నిర్వహించిన ఏజెంట్లు తమ ఆవేదన వెళ్లగక్కారు. ఏజెంట్లు అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన దర్నాతో బీమా కార్యాలయ అధికారులు ఉలిక్కిపడ్డారు. ఐఆర్డీఏ చర్యలని వారు గర్జించారు. దర్నాలో ఏజెంట్ అసోసియేషన్ నాయకులు ఎస్.సత్యనారాయణ, నారాయణరావు, కుమిలి నాగేశ్వరరావు, మానాపురపు హరీష్‌కుమార్, కొయ్యానా సన్యాసిరావు, ఆదినారాయణ ఎల్లంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రులు ప్రారంభం



రామభద్రపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో దేవి నవరాత్రులు ప్రారంభమై అమ్మవారిని ఊరేగింపుగా మేళ తాళాలతో బిందెలు డ్యాన్స్ తీన్మార్ డప్పులతో దుర్గాదేవిని అట్టహసంగా కూరాకుల వీధికి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యానిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆద్వర్యంలో అమ్మవారు తీసుకొచ్చారు. ఈ రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనం శరననవరాత్రులు తొమ్మిది రోజులు అమ్మవారు రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మండల పరిధిలో అరికితోట గ్రామంలో నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మను అట్టహసంగా తీసుకొచ్చారు. గ్రామ ప్రజలంతా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దసరా ఉత్సవ కమిటీ పెద్దలు మహిళలు యువకులు అధికంగా పాల్గొన్నారు.

# తెరపైకి ప్రైవేటు వైన్‌షాపులు.. ఆత్రుతగా మద్యం ప్రియులు

సాలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



వైసిపి సర్కార్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం షాపులకు టిడిపి కూటమి ప్రభుత్వం ఈ నెల 11వ తేదీన చెక్ పెడుతుంది. అంతేకాకుండా కొత్త మద్యం పాలసీతో 12వ తేదీన నుంచి ప్రైవేటు మద్యం దుకణాలు తెరపైకి రానున్నాయి. ప్రైవేటు వైన్‌షాపులు కోసం ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో దరఖాస్తుదారుడు రెండు లక్షల రూపాయలు రుసుము కట్టాల్సి ఉంటుంది ఇది నాన్ రిఫండబుల్ అమౌంట్‌గాగా టిడిపి సర్కార్ ఇప్పటికి స్పష్టం చేసింది. ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అలాగే 11వ తేదీన లాటరీ ద్వారా ఎంపికైన ప్రైవేటు మద్యం దుఖానాలు 12వ తేదీన అందుబాటులోకి వచ్చి అత్రుతగా ఎదురు చూస్తున్న మందుబాబులకు పండుగనే చెప్పుకోవచ్చు. ఎందుకంటే 150 ఉన్న క్వాటర్ 99 రూపాయల ధరకే దొరుకుతుందని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అంతేకాకుండా ఇంతకుముందు ఉనన బ్రాండ్లు స్థానంలో పాత బ్రాండ్లు దొరకుతాయని మందుబాబులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# ఈ ప్రగతిని ఏమంటారు బాబూ..?



విజయనగరం, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి :

కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో సగం హామీలను కేవలం మూడు నెలల వ్యవధిలోనే అమలు చేశామని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున స్పష్టం చేశారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ఏం చేసిందని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలపై నాగార్జున తీవ్రంగా స్పందించారు. ఈమేరకు గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మజ్జి శ్రీనివాసరావుకి కౌంటర్ ఇచ్చారు. విమానాశ్రయాన్ని నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదేనని విమర్శిస్తూ విమానాశ్రయ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతీ నెలా పరిశీలనకు వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ చెప్పే తప్పుడు పనులు చెయ్యడం లేదని అధికారులను విమర్శిస్తున్నారా అని నిలదీశారు. వైసీపీ పాలన చూసి ప్రజలు కేవలం పదకొండు సీట్లకు పరిమితం చేశారని ఆక్షేపించారు. వంద రోజుల్లో ఏమీ జరగలేదని మజ్జి శ్రీనివాసరావు వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పింఛన్ మొత్తాన్ని మూడు వేలు చేస్తామని చెప్పిన వైసీపీ అధికారంలోకి రాగానే ఆ పని ఎందుకు చెయ్యలేకపోయిందని ప్రశ్నిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి పింఛన్ మొత్తాన్ని పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు కేవలం ఐదు రూపాయలకే కడుపు నిండా అన్నం పెడుతున్న అన్న క్యాంటీన్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దసరా అయిన వెంటనే మహిళలకు ఉచిత గ్యాస్ ఇవ్వబోతున్నామని నాగార్జున పేర్కొన్నారు. ఇవన్నీ హామీల అమలులో భాగం కాదా అని ప్రశ్నిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేయద్దని మజ్జి శ్రీనివాసరావుకి సూచించారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, ముద్దాడ చంద్రశేఖర్ తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



# ఎంపిడిఓగా రేగు రాంబాబు

తెర్లాం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

తెర్లాం మండల అభివృద్ధి అధికారిగా రేగు రాంబాబు గురు వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల నాయకులు సహాయసహకారాలతో మండలాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శులు ఆయనకు ఆహ్వానం పలుకుతూ శాలువతో స్కరించారు. పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

# గుర్లలో ప్రారంభమైన శరన్నవరాత్రులు

గుర్ల, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



మండలంలో పలు గ్రామాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గుజిజంగి వలస రగామంలో దేవి విగ్రహప్రతిమను గ్రామానికి చెందిన అట్టాడ చిన్నంనాయుడు దపంతులు ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ పెద్దలు మహిళలు ఈ పూజలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రగామ పెద్దలు అట్టాడ రామకృష్ణ, లక్ష్మీనారాయణ, అప్పలరాజు, అప్పలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలు పరిష్కారానికి కృషి



తెర్లాం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె రంగారావు అన్నారు. మండల ప్రజాపరిషత్ సమావేశ భవనంలో గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకుని రావాలని ఈ సందర్భంగా కోరారు. సమస్యలను పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం ముందు ఉంటుందని ప్రజాశ్రేయస్సు ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ రోజు పలు పంచాయతీల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశించారు.

# వాగ్దేవి డిఫెన్స్ అకాడమీలో ఘనంగా ఫ్రెషర్స్ వేడుకలు

కొత్తవలస, అక్టోబర్ 3 ప్రభాతవార్త :




వాగ్దేవి డిఫెన్స్ అకాడమీలో ఫ్రెషర్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.వెంకట్రావు పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా స్కిల్‌ని పెంచుకుంటూ తల్లిదండ్రులను గౌరవిస్తూ నిరంతరం శ్రమ పడుతూ ఉన్నత శిఖరాలను చేరాలని అన్నారు. నేటి యువత టెక్నాలజీను ఉపయోగిస్తూ సమాజ హితవు కోసం కాకుండా నేర ప్రవృత్తిని పెంపొందించే స్థాయిలో యువత ఉంటుందని, యువత ఆలోచన విధానంలో మార్పు రావాలని కాలానికి అనుగుణంగా మార్పులను గ్రహించాలని ప్రతి ఒక్కరూ కూడా పుస్తక పఠనం అలవరుచుకోవాలని కోరారు. జ్ఞానంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు, డైరెక్టర్ ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల లక్ష్మణరావు, ప్రసాదరావు అద్యాపకులు పాల్గొన్నారు.

# అగ్నివీర్‌కి ముగ్గురు విద్యార్థులు ఎంపిక



చీపురుపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

చీపురుపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 2020లో చీపురు పల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణు లైన వీరు ఎన్సిసి నావెల్ క్యారెట్స్‌గా పాఠశాలలోనే శిక్షణ తీసుకున్నారు. ఎన్‌సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు సారథ్యంల్లో ఉత్తమ శిక్షణ తీసుకున్న వీరు ముగ్గురు కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న అగ్ని వీర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# కురుపాం ఎస్ఐగా నారాయణరావు



కురుపాం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పి.నారాయణ రావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిదిలో శాంతి భద్రతలను కాపాడుతూ ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉంటానని ఆయన అన్నారు. గతంలో పని చేసిన ఎస్.ఐ షణ్ముఖరావు బదిలీపై వెళ్ళగా అతని స్థానంలో వచ్చారు.



# ఎక్సైజ్ ఏసీ బాధ్యతలు స్వీకరణ

విజయనగరం, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి :

విజయనగరం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్‌గా పైడా రామచంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ చిత్తూరులో పనిచేసిన ఆయన గతంలో విజయనగరం జిల్లాలో ఎక్సైజ్ ఏసీగా పనిచేశారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడిపి సీనియర్ నేత రవిశేఖర్

నెల్లిమర్ల,అక్టోబరు 3 ప్రభాతవార్త :



నెల్లిమర్లలోని పలు సమస్యలను పరిష్కంచేందుకు తగు ఆదేశాలు జారీ చేయాలని టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కోరారు. గురువారం రవిశేఖర్ జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కను అందజేసి పలు విషయాలపై కొద్దిసేపు చర్చించారు. నెల్లిమర్లలోని పేదలకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికి స్థలాలు అప్పగించలేదని, ఈ అంశంపై దృష్టి సారించాలని కలెక్టర్‌ను రవిశేఖర్ కోరారు.



# ఎఎస్పీ ఆకిస్మక తనిఖీ

మక్కువ, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గల పోలీస్‌స్టేషన్‌ను పార్వతీపురం మన్యం జిల్లా ఏఎస్పీ అంకిత సురాణ గురవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. స్థానిక ఎస్.ఐ మామిడి వెంకటరమణతో కలిసి పోలీస్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాలూరు రూరల్ సిఐ పి.రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# కురుపాం కోటలో ఘనంగా దసరా ఉత్సవాలు

కురుపాం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



కురుపాం కోటలో దసరా ఉత్సవాలను ఘనంగా కురుపాం రాజా, మాజీ కేంద్రమంత్రి కిశోర్‌చంద్రదేవ్ ప్రారంభించారు. గురువారం నవరాత్రులు ప్రారంభం చేసిన మాజీ కేంద్రమంత్రి కిశోర్‌చంద్రదేవ్ కుటుంబ సభ్యులైన భార్య ప్రీతిదేవి, కుమార్తె శృతి దేవిలతో ఆచారాబద్దంగా పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా దుర్గమ్మ ఆలయాన్ని తొమ్మిది రోజుల పాటు నిర్మించి ప్రజలకు చూసేందుకు ఏర్పాటు చేశారు. వారి పూర్వీక ఆయుధాలను సవారిపై వెళ్లి శుభ్రపరిచి గుడిలో ఉంచి సాంప్రదాయకంగా తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహిస్తారు. ఇది రాజుల ఆచార ప్రకారం పూజలు నిర్వహించి దసరా రోజున వాటిని ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళీ భద్రపరుస్తారు. ఈ పూజలలో కురుపాం చుట్టు పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌ను నిర్వహించిన ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



విజయనగరం, అక్టోబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి :

పట్టణంలో ఒకటో డివిజన్ నుంచి 15డివిజన్‌ల పరిధిలో గల ప్రజల నుంచి ఎమ్మెల్యే పి.అదితిగజపతిరాజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చిన సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యే సమర్పించడం జరిగింది. ప్రజల నుంచి తీసుకున్న వినతులను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# శరన్నవరాత్రి పూజలను ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్కవరపుకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



మండలంలోని దసరా ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కాగా ఎల్.కోట మండల కేంద్రంలో శ్రీ సీతారామ ఆలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలను ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి రాంప్రసాద్ దంపతులు మొదటి పూజ నిర్వహించి హోమంలో పాల్గొని నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు అమ్మవారి శ్రీశైల పుత్రిక అవతారంలో పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితుల అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో హోమం ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం నుంచి 14వ తేదీ వరకు అమ్మవారికి గ్రామపెద్దలు సహకారంతో పూజలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీహరిశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాసాపేట సర్పంచ్ భూపాల్ నాయుడు ఇతర గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



## సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణ

గజపతినగరం, అక్టోబరు 3 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలుతప్పవని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎవి రమణ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించరాదని అన్నారు. ఓవర్ లోడ్ ప్రయాణం ప్రమాదకరమని అన్నారు ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫారం ధరించాలని అన్నారు ఆటోకు సంబంధించి డ్రైవర్ల వద్ద అన్ని పత్రాలు ఉండాలని అన్నారు. మద్యం సేవించి ఆటోలు నడపరాదని అన్నారు. గంజాయి అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత, అనుమానిత వ్యక్తులు ప్రయాణ సమయంలో తారసపడితే తమకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.లక్ష్మణరావు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎస్.కోట ఎక్సైజ్ సిఐగా సి.హెచ్.రాజేష్

శృంగవరపుకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



ఎక్సైజ్ సిఐగా సి.హెచ్ రాజేష్ నూతన బాధ్యతలు చేపట్టారు. ఈయన కొత్తవలస నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. అలాగే ఎస్.ఐగా ఎస్‌జిసి దస్తగిర్ అలాగే ముగ్గురు హెచ్‌కానిస్టేబుల్స్ ముగ్గురు కానిస్టేబుల్స్ కూడా బాద్యతలు చేపట్టారు. అయితే అధికారులు నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు అందరూ స్టేషన్‌కు కొత్త ముఖాలు కావడం విశేషం. ఈ సందర్భంగా సిఐ రాజేష్ మాట్లాడుతూ అక్రమ నాటుసారా రవాణా గంజాయి ఇసుక రవాణా మద్యం బెల్ట్‌షాపుల ఏర్పాటుపై ప్రత్యేక నిఘా ఉంచామని చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

# చిరు ధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలి



గరుగుబిల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

ప్రకృతి వ్యవసాయ స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.దేవుళ్లు నందివానవలస గ్రామంలో చల్లపల్లి పోలననదొర పొలంలోకి శ్రీ రాగి పంటను పిలకల సంఖ్య వెన్ను పరిమాణం గమనించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రపంచ దేశాలు చిరు ధాన్యాలు ఆయన రాగులు, కొర్రలు, సామలు, గంటేలు, జొన్న, అరికలు, సజ్జ తదితర వాటి ప్రాముఖ్యత గుర్తించడం ప్రభుత్వం కూడా మద్దతు దర రాగి కేజికి 40 రూపాయలు ప్రకటించినందున రైతులకు పెట్టుబడులు తగ్గి ఆదాయం అధిక మొత్తంలో రావడం జరుగుతుందని, ఏ విధమైన పురుగులు, తెలుగుళ్ళను తట్టుకునే శక్తి కలగి ఉంటా యని, నేటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరుగుతుందని, సంపూర్ణ పోషకాలకు నిలయం చిరు ధాన్యాలతో సాధ్యపడుతుందని ప్రతి రైతు తమకున్న విస్తీర్ణంలో అవకాశం బట్టి చిరుధాన్యాలు సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎటిఎ జి.అన్నపూర్ణ, కామేష్, రైతులు శ్రీధర్, శ్రీకాంత్, హరికృష్ణ, సరోజని, లావణ్య పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏడిఏ

మక్కువ, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



నంద గ్రామంలో దెబ్బతిన్న ఉన్న మొక్క జొన్న పంటను సాలూరు వ్యవసాయశాఖ ఏడిఎ ఎం.మధుసూధనరావు తమ సిబ్బంది మండల వ్యవ సాయాధికారి బి.శ్రీనివాసరావు విహెచ్ఎ పెంట వేణుతోపాటు వెళ్ళి పరిశీలించారు. స్థానిక రైతులతో ఏడి మాట్లాడుతూ మొక్కజొన్న పంట పొలంలో వేరుశెనగా ఉండటాన్ని పరిశీలించారు. పంట నష్టానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఉన్నతాధికారులకు తెలియజేసి బ్రీడర్ సైంటిస్ట్ లచే టెస్టింగ్ చేయించి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అన్నారు.

**రశీదులను తప్పనిసరిగా తీసుకోవాలి :** రైతులకు మీరు ఏ రకమైనటువంటి పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు వ్యవసాయానికి సంబందించి ఏ వస్తువులు కొన్న దుఖాణదారుల వద్ద తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని గిరిజన రైతులకు ఏడి సూచించారు. ఈ దుఖానదారుడైన రశీదు ఇవ్వటానికి నిరాకరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు సూచించారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



నెల్లిమర్ల, అక్టోబరు 3 ప్రభాతవార్త :

మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నెల్లిమర్ల లోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద, రెల్లి వీధి, రామతీర్థం జంక్షన్, మొయిద జంక్షన్, జరజాపుపేటలతో పాటు సతివాడ, కొండవెలగాడ ప్రాంతాల్లో పలు చోట్ల ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నగర పంచాయితీ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి ప్రతిష్టా కార్యక్రమంలో జనసేన నాయకులు, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్‌చనమల్లు వెంకటరమణ, జనా ప్రసాద్,అప్పికొండ రవికుమార్,పలిశెట్టి దొరబాబు, కొండేటి రమేష్,వైసిపినాయకులు గంటా సతీష్, గంటా మధు,టి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన కొత్తమ్మ జాతర ఉత్సవాలు

## - కిలోమీటర్లు పొడవున పోటెత్తిన భక్త జన సందోహం





**కోటబొమ్మాళి, అక్టోబర్ 03, ప్రభాత వార్త :**

స్దానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులు పాటు జరిగిన ఈ ఉత్సావాలు చివరి రోజ్కైన గురువారం అత్యంత వైభవంగా ముగిసాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా గురువారం వేకువజాము నుండే భక్తులు వేలాది సంఖ్యలో క్యాల్కెన్లులో బారులు తీరి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. వేకువ జాము నుండే భక్తులు వేలాది సంఖ్యలో కొత్తమ్మతల్లిని దర్శించుకోని చీర, పళ్లుకాయలు, కోడిపుంజు, మేక, గొర్రె పోతులను బలి ఇచ్చి మ్రొక్కుబడులను తీర్చుకున్నారు. కొత్తపేట జంక్షన్ నుండి కోటబొమ్మాళి వరకు రెండు కిలోమీటర్లు దారి పొడవున అడుగు వేయడానికి వీలు లేని విదంగా భక్తుల రద్దీ ఉండడంతో పాదచారులు, వాహనదారులు నానా అవస్దలు పడవలసి వచ్చింది. పోలీస్ శాఖ వారు ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి పలు చోట్ల వాహనాలను పార్కింగ్ చేయించారు. పగటి పూట గ్రామంలో పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులు భక్తులను అలరించాయి. స్దానిక రెడ్డిక వీదిలో గల కమ్మకట్టు చిన్నఅప్పలస్వామి ఇంటి నుండి అమ్మవారి జంగిడిని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు మద్య తీసుకురాగా మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారి దండకం చదివి తల్లిని చల్లదనం చేసారు. మెయిన్‌రోడ్డులో పోస్టు ఆఫీస్ అవరణలో రైసు మిల్లర్ల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంకు చెందిన ఓంశాంతి వారు ఆద్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆలోచింపజేసాయి. రెండు కిలోమీటర్లు పొడవున పుట్‌పాత్ దుకాణాలు వెలవడంతో భక్తులు షాపింగ్ చేసుకోవడానికి మంచి అవకాశం కలగడంతో వారి వ్యాపారాలు బాగా జరిగాయి. ఈ సారి ఉత్సవాలకు ఎగ్జిబిషన్‌లో గల జ్కెంట్‌వీల్, శాంతారా, టోరాటోరా, సలంబో, బ్రేక్ డ్యాన్స్‌తో పాటు స్విమ్మింగ్, రైలు, బెలూన్ వంటివి చిన్న పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో భక్తులు మూడు రోజులు కూడా చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి అదిక సంఖ్యలో విచ్చేసారు. మొత్తం మీద ఈ సారి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరగడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేసారు.

**పోలీస్ సేవలు భేష్ :** జాతర సందర్బంగా పోలీసులు అందించిన సేవల పట్ల భక్తులు పోలీస్ శాఖకు మంచి కితాబు ఇచ్చారు. టెక్కలి సిఐ కె.శ్రీనివాస్‌రావు ఆద్వర్యంలో కోటబొమ్మాళి ఎస్ఐ సత్యన్నారాయణ పర్యవేక్షణలో సుమారు 450 మంది పోలీసులు బారీ బందోబస్తు నిర్వహించారు. కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి గ్రామమంతా సిసి కెమెరాలు, డ్రోన్‌లు ఏర్పాటు చేసి సిఐ ఎప్పటికప్పుడు పరిస్దితి తెలుసుకోని సిబ్బందిని అప్రమత్తం చేసారు. దీంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప రవాణా కమిషనర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 03, ప్రభాత వార్త :**

జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉప రవాణా (డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్) కమిషనర్ ఎ.విజయ సారథి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వారికి ఉప రవాణా కమిషనర్ పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.

# నూతన పోకడలతోనే వ్యవసాయాభివృద్ధి సాధ్యం



**వీరఘట్టం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

నూతన పోకడలతోనే వ్యవసాయ అభివృద్ధి సాధ్యమని ఆ దిశలోనే రైతులు ముందుకు సాగాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య అన్నారు మండలంలోని తెట్టంగి గ్రామంలో గురువారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది రా' కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం సాధించవచ్చని ఆమె అన్నారు రసాయనాలు, పురుగుమందులు వినియోగం తగ్గించాలని, వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులోనే పంటలకు రసాయన ఎరువులు వాడాలని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, మట్టి నాణ్యత పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఉత్పత్తితో పాటు రైతులకు ఆదాయం పెరుగుదలకు అనుసరించవలసిన పద్దతులను గూర్చి వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. నూతన విధానాలను రైతులందరూ ఆచరించాలని, తద్వారా వారి ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. ఆధునిక పద్దతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో నాలుగు నెలలపాటు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని రైతులు వారి సందేహాలను అధికారులను అడిగి నివృతి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వీరఘట్టంలో భవాని దీక్షలు ప్రారంభం



**వీరఘట్టం అక్టోబరు 3 ప్రభాతవార్త :**

వీరఘట్టం మండలంలో శ్రీ కోట దుర్గమ్మ తల్లి దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రముఖ యజ్ఞకర్త ఎస్. వి. ఎల్. ఎన్. శర్మ యాజి ఆధ్వర్యంలో వందలాదిమంది భవానీ దీక్షలు చేపట్టారు. వీరందరికీ శర్మ యాజి వేద మంత్రోచ్చరణతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మాలాధారణ చేశారు. వీరంతా తొమ్మిది రోజులు పాటు నిష్టతో భవాని దీక్ష చేసి దసరా రోజున దీక్ష విరమింప చేస్తారు.

# అధిక పోషకాలు కలిగిన బాదం ప్రతిరోజు తీసుకోవాలి

**అరసవిల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

రాబోవు పండుగ సీజన్లో చేసుకునే పిండివంటల్లో బాదం లాంటి పోషకాలు కలిగిన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు వక్తలు సూచించారు. పండుగ సీజన్ ఆహార ప్రాధాన్యత అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నవరాత్రులలో ప్రధాన భాగం ప్రత్యేక భోజనాలు, అయినప్పటికీ, పండుగ ఆహారాలలో చక్కెర, కొవ్వులు కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయని వాటికి బదులు తాజా పండ్లు, కూరగాయలు బాదం వంటి గింజలు సహా ఆరోగ్యకరమైన పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం అనేది అలవర్చుకోవాలన్నారు. బాదంపప్పును చేర్చడం వల్ల రుచి క్రంచ్ పెరగడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుందన్నారు. బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. బాదంతో గుండు వ్యాధులు దూరమవుతాయని షుగర్ వ్యాధి నిర్వహణకు సహాయపడుతుందని, అధిక బరువు తగ్గుతుందన్నారు.

# సరుబుజ్జిలి ఎంపీడీవోగా ఎం.పావని



**సరుబుజ్జిలి, అక్టోబర్ 03, ప్రభాతవార్త :**

సరుబుజ్జిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.పావని గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమె ఇదివరకు కొత్తూరు మండల ఎంపీడీవో అధికారినీగా విధులు నిర్వహించి సరుబుజ్జిలి మండలానికి బదిలీపై వచ్చారు. ఎక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన పి.మురళీమోహన్ కుమార్‌కు సారవకోట మండల ఎంపీడీవోగా బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల ఎంపీడీవో ఎం.పావనికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.

# అమ్మవారిని దర్శించుకున్న జనసేన నాయకుడు దానేటి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త :**

భక్తుల పాలిట కల్పవల్లిగా పేరొందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని జనసేన నాయకుడు డాక్టర్ దానేటి శ్రీధర్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదయశాఖ ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ స్వాగతం పలకగా వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చారణల మద్య ఆలయంలోనికి తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ముఖమండపంలో పురోహితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఇచ్చి కొత్తమ్మతల్లి విశిష్టతను వివరించారు. ఆయనతోపాటు జనసేన జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు, మండల పార్టీ అద్యక్షుడు పాగోటి అనిల్‌కుమార్, మండల నాయకులు చందు, వినోద్, సాయి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, అక్టోబర్ 03, ప్రభాత వార్త :**

కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాల్లో భాగంగా చివరరోజు గురువారం భక్తులకోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. మంత్రి అచ్చెన్నాయుడు సుమారు 40వేలు మందికి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాసేపు భక్తులను వడ్డించి ఆయన అన్నప్రసాదం స్వీకరించారు. అలాగే దేవి నవరాత్రులు సందర్భంగా మండల కళింగకోమటి సభ్యులు మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గ మాతను అయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, రాష్ట్ర కళింగ కోమటి అద్యక్షుడు బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభలు



**సరుబుజ్జిలి, అక్టోబర్ 03, ప్రభాత వార్త :**

మండల కేంద్రంలో విస్తృత స్థాయిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభకు సచివాలయ కార్యదర్శి బుడుమూరు అనిల్ కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద వేతన దారులు చెరువులు, వాగులు పంట భూములకు అనుగుణంగా సంబంధించి కాలువలను పూడికతీతలు సమృద్ధిగా నీటిని అందించే విధంగా పనులను చేపట్టాలని అలాగే మౌలిక వసతులు మరుగుదొడ్ల నిర్మాణం పై అవగాహన వినియోగం గూర్చి తెలియజేశారు. గ్రామంలో వేతనదారుల ఆర్జీ మేరకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గురువుబెల్లి రమాకాంత్ మాట్లాడుతూ వేతన దారుల ఆర్జి మేరకు వారికి పని చేకూరుస్తానని పంచాయతీలో గల అభివృద్ధి పనులను చేపడతానని పంట భూములకు అనుసంధానించే కాలువల యొక్క పూడికతీతలను కార్యక్రమాలను చేపడతానని తెలియజేశాడు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి హరిబాబు, పంచాయతీ టిడిపి నాయకులు ఎండ రామారావు, బెండి శ్రీనివాసరావు, పాతిన శ్రీనివాసరావు, మెట్ట బాబురావు, కొమనాపల్లి రవికుమార్, సరుబుజ్జిలి బూత్ కన్వీనర్ నాను పర్తిని రమేష్, సచివాలయ సిబ్బంది మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి వేతనదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# శైలపుత్రిగా స్వేచ్ఛావతి







**ఇచ్ఛాపురం, అక్టోబర్ 03, ప్రభాత వార్త :**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామ దేవత స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయంలో తొలిరోజు శైలపుత్రిగా భక్తులకు దర్శనమిచ్చారు. జగన్నాథ స్వామి దేవాలయంలో కొలువుదీరిన మహాలక్ష్మిదేవి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు అఖండ జ్యోతులు వెలిగించారు. మహాలక్ష్మి దేవికి పాలు, పంచామృతాభిషేకం, అలంకరణ అనంతరం 2008 చామంతి పూలతోనూ, కుంకుమతోనూ అర్చన నిర్వహించారు. సాయంత్రం జగన్నాథ స్వామి, మహాలక్ష్మీ దేవికి సహస్రనామ పూజలు నిర్వహించారు. ప్రముఖ వ్యాపార వేత్త వెచ్చా కేశవరావు పూజలు నిర్వహించారు. దుర్గాదేవి శరన్నవరాత్రి 22వ మహోత్సవ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం తొమ్మిదిరోజులు పాటు తొమ్మిది అవతారాలు పూజలు అందుకొని దశమి మరుసటిరోజున ఊరేగింపుగా భాహుదా నదిలో నిమజ్జనం జరుగుతుందని అలాగే నేటినుండి విజయదశమి వరకు భక్తులు దేవీ మండపం దర్శించుకోవచ్చును పూజా కమిటీ సభ్యులు తెలిపారు. డబ్బూరి వీధి దక్షిణ కాళీ మాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.దేవి నవరాత్రుల సందర్భంగా తులసిగాంలో బాలాత్రిపురరా సుందరి అవతారంలో బోయిదేవి అమ్మవారు దర్శనమిచ్చారు.

### ఓండ్రుజోల పంచాయతీ

# మొదటి గ్రామసభలో కొత్తపనులు గుర్తింపు



**కొత్తూరు, అక్టోబర్ 3,ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం ఓండ్రుజోల గ్రామ పంచాయతీలో గురువారం మొదటి గ్రామసభ జరిగింది. మొదటి గ్రామసభకు ఉపాదిహామీ ఏపిడి రాధ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తూరు ఉపాదిహామీ ఏపిఎం ప్రేమలత మాట్లాడుతూ మొదటి గ్రామసభలో కొత్త పనులు గుర్తించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అలాగే ఉపాదిహామీ పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మొక్కలు వ్యవసాయ క్షేత్రాల్లో నాటడం, పెంపకం ద్వారా రైతు ఒకే పంట మీద ఆధారపడవలసిన అవసరం ఉండదన్నారు. రైతు నాలుగైదు రకాల మొక్క జాతులను నాటితే కలిసి వస్తుందన్నారు.కొండపట్టాలు కలిగిన వారంతా పథకం ద్వారా పనులను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఓండ్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర. మాజీ ఎంపిటిసి నిమ్మగడ్డ కృష్ణమూర్తి, జంక శంకర్రావు,రేగాన తిరుపతిరావు, శనపతి సత్యం, నక్క చలపతిరావులతో పాటు పంచాయతీ కార్యదర్శి డిల్లేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ కామేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, సచివాలయం అధికారులు,వార్డు మెంబర్స్, మేట్స్, ఉపాధి హామీ వేతనదారులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్రోపాధ్యాయునికి ఉద్దానం సంస్థ ప్రశంసాపత్రం



**కొత్తూరు అక్టోబర్ 3,ప్రభాతవార్త :**

కొత్తూరు మండలం పాతపొన్నుటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావు మరో ఘనత పొందారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక వారిచే ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఆ వేదిక ప్రధాన సలహాదారులు లయన్ డా.తెప్పల కృష్ణమూర్తి తిరుమలరావు గావిస్తున్న సాహిత్య, సాంస్కృతిక సేవలను కొనియాడారు.శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు డా.కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని బహూకరించారు. ఇటీవల అనకాపల్లిలో జరిగిన శతాధిక కవి సమ్మేళనం వేదికపై ఈ అరుదైన గౌరవం తిరుమలరావు స్వీకరించారు. ఈ సందర్భంగా కుదమ తిరుమలరావు మాట్లాడుతూ సందర్భానికి తగినట్లుగా తాను చేస్తున్న రచనలు సత్ఫలితాలను సాధించడంతో జాతీయ స్థాయిలో పలు సాహిత్య సంస్థలు మిక్కిలి ప్రోత్సహిస్తున్నాయని కృతజ్ఞతగా అన్నారు. శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ పదేళ్ల క్రితం జరిగిన అంతర్వేది ప్రపంచ రికార్డు కవి సమ్మేళనం నుండి, కుదమ తిరుమలరావు సేవలను తాను గుర్తిస్తున్నానని సాహిత్య సాంస్కృతిక రంగాల్లో వారి కృషి గర్వకారణంగా నిలిచేలా ఉన్నాయని కొనియాడారు. ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక ప్రధాన సలహాదారులు లయన్ డా.తెప్పల కృష్ణమూర్తి మాట్లాడుతూ ముప్పదేండ్లుగా తిరుమలరావు తన కలానికి పదును పెట్టి సామాజిక బాధ్యతను నిర్దేశించే దిశగా రచిస్తున్నారని ప్రశంసించారు. తిరుమలరావు పొందుతున్న సత్కారాల పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# పొటాష్ వాడటం వల్ల గింజ నాణ్యత, బరువు పెరుగుతుంది



**కోటబొమ్మాళి, అక్టోబర్3, ప్రభాత వార్త :**

ప్రస్తుతం ఖరీఫులో వరి సాగు చివరిదశలో ఉండటం వల్ల ఈ పంటకు పొటాష్ ఎరువు వాడటం వల్ల గింజ నాణ్యత, బరువు పెరుగుతుందని, చీడ పీడలను తట్టుకుంటుందని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. గురువారం మండలంలోగల నీలంపేట సచివాలయం పరిధిఓ పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరిసాగుకు చివరి సారి వేసే ఎరువులో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎంఓపి)ని యూరియాతో కలిపి వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



### పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారికి

# పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, అక్టోబర్ 3, ప్రభాత వార్త :**

ఉత్కలాంధ్రుళ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పాతపట్నం శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జ్యోతి ప్రదీపన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే ప్రతి దసరాకు అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయం ప్రాంగణంలో వేలాది మందికి తన సొంత ఖర్చులతో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టి వాసుదేవరావు, ఆలయ సిబ్బంది, టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జి, తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శావర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## - యూనియన్ నాయకులు డిమాండ్





**కొత్తూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

ఆశావర్కర్ల సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపాలని ఆశావర్కర్ల యూనియన్ ప్రెసిడెంట్, సిఐటియు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. అలాగే వేతనాలు పెంచాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేసారు. వీటితో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ప్రభుత్వ సెలవులు, మెటర్నటీ సెలవులు ఇవ్వాలని సూచించారు. సంక్షేమ పథకాలు అమలు తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారంతా కలిసి వారి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఆశావర్కర్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నేడు (శుక్రవారం)జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో జిల్లా డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం వద్ద జరుగుతున్న మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రథం చేయాలని ఆశావర్కర్లు యూనియన్ నాయకులు యస్.గౌరమ్మ, కె.జ్యోత్స్న, యస్.పూర్ణిమ. పిలుపునిచ్చారు. తదుపరి కురిగాం మెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు. పి.ప్రసన్న కుమార్, తేజేశ్వర్లకు వినతిపత్రాలను అందజేశారు. కురిగాం, మెట్టూరు వైద్యాధికారులను కలిసిన వారిలో యూనియన్ నాయకులు పద్మ, శ్రీలత, నిర్మల, లక్ష్మి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి వితరణ



**సోంపేట, అక్టోబర్ 3, ప్రభాత వార్త :**

తాను చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి చేసేందుకు ఓ పూర్వ విద్యార్థి తనకు వచ్చిన ఆలోచనలో భాగంగా పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పాఠశాల అభివృద్ధికి భాసటగా నిలిచాడు. ఈమేరకు గురువారం నవరాత్రుల్లో మొదటి రోజున సోంపేట పట్టణంలో మహర్షి విద్యానికేతన్‌లో కంచిలి మండలం పద్మతుల గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి నయన ఉమాశంకర్ రెడ్డి 28 వేల రూపాయల వ్యయంతో సరస్వతి విగ్రహాన్ని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసి విద్యాభివృద్ధికి బాసటగా నిలిచాడు. పాఠశాలలో ప్రాంగణంలో జరిగిన సరస్వతి పూజా కార్యక్రమంలో భాగంగా శంకర్ రెడ్డి తల్లిదండ్రులు ధర్మరాజు పార్వతి దంపతులచే పాఠశాల యాజమాన్య సభ్యులువిగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాతలకు యాజమాన్య సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రతిదులు జివిఎస్ఎస్ ప్రసాద్ ఏపీ మురళి వివిఎల్ శకుంతలతో పాటుగా ఉపాధ్యాయ బృందం విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు స్థానిక వాటాదారుల సంప్రదింపుల సమావేశం

**రణస్థలం, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**

బెంగుళూరుకు చెందిన క్లైమ్స్ మరియు ఈక్విలిబ్రియం సంస్థల యాజమాన్యం బెంగళూరుకు చెందిన క్లైమ్స్ మరియు ఈక్విలిబ్రియం సంస్థలు సంయుక్తంగా ఈ ప్రాంతంలో తమ కార్బన్ ప్రాజెక్ట్‌లో భాగంగా పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు వాతావరణ మార్పులను తగ్గించే దిశగా చిన్న కమతాల రైతులను ప్రేరేపించడానికి స్థానిక వాటాదారుల సంప్రదింపుల సమావేశానికి స్థానిక రైతులను ఆహ్వానిస్తున్నామన్నామని ఆ సంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం అక్టోబరు 5వ తేదీన ఉదయం 10గంటలకు స్థానిక పైడిభీమవరం నందుగల మహీ గ్రాండ్ ఇన్ కళ్యాణమండపం నందు జరుగును అని యాజమాన్యం తెలిపింది. ఈ ప్రాంతంలో రైతులకోసం చేపడుతున్న తమ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి మరియు దీర్ఘకాలికంగా నిలదొక్కుకోవడానికి రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారుల అభిప్రాయలు కీలకంగా ఉంటాయని భావిస్తున్నామన్నారు. ఈ పాజెక్ట్ పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, వాతావరణ మార్పులను తగ్గించడానికి మరియు స్థానిక వాటాదారులకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా నడుస్తుందన్నారు.

# కొత్తమ్మతల్లిని దర్శించుకున్న పలువురు రాజకీయ నాయకులు



**కోటబొమ్మాళి, అక్టోబర్ 3, ప్రభాత వార్త :**

కోటబొమ్మాలి మండలంలోని కొత్తమ్మ తల్లి దేవాలయాన్ని పలువురు రాజకీయ ప్రముఖులు గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, టెక్కలి నియోజకవర్గం ఇంచార్జీ పేరాడ తిలక్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా దేవాలయ పురోహితులు పూర్ణకుంభాలతో సాదరంగా స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రోనంకి ఉమా మల్లేశ్వరరావు, ఎన్.శ్రీరామ మూర్తి, జడ్పిటిసి సభ్యులు దుబ్బ వెంకట్రావు, పలువురు సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### తొలి వన్డేలో దక్షిణాఫ్రికా
# విజయం
### 139 పరుగులతో ఐర్లాండ్ చిత్తు

**ఢిల్లీ:** తొలి వన్డేలో ఐర్లాండ్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. పాల్ స్టిర్లింగ్ బృందాన్ని ఏకంగా 139 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తద్వారా మూడు మ్యాచ్ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఐర్లాండ్‌తో దక్షిణాఫ్రికా తొలుత రెండు టీ20లు ఆడింది. ఈ పొట్టి సిరీస్ తొలి మ్యాచ్లఓ ప్రొటీస్ జట్టు గెలుపొందగా, రెండో టీ20




సిరీస్‌లో అనూహ్య రీతిలో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య వన్డే సిరీస్ మొదలైంది. అబుదాబి వేదికగా జరిగిన మొది వన్డేలో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ 102బంతుల్లో 7 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 91 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ టోనీ డి జోర్జ్ 12 పరుగులు, కెప్టెన్ తెంబా బవుమా 4 పరుగులు, వాన్ డెరీ డసెన్ ఒక్క పరుగు కూడా లేకుండా విఫలమయ్యారు. ఈ క్రమంలో ఐదో నంబర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ రికెల్టన్‌తో కిసి ప్రొటీస్ ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు.. 86 బంతుల్లో 79 పరుగులతో రాణించాడు. మిగిలిన వాళ్లలో జోర్న్ ఫార్చ్యూన్ 288 పరుగులు, లుంగె ఎంగిడి 20 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించాడు. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా నిర్ణీత 500 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయ 271 పరుగులు చేసింది. ఐరిష్ బౌలర్లలో మార్క్ అదేర్ 4 వికెట్లు, క్రెయిగ్ యంగ్ 3 వికెట్లు కూల్చగా, హ్యూమ్, అండీ మెక్‌బ్రిన్ ఒక్కో వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక లక్ష్యఛేదనకు దిగినఐర్లాండ్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు ఆది నుంచే బెంబేలెత్తించారు. ఫలితంగా 31.5 ఓవర్లకే 132 పరుగులు చేసి ఐర్లాండ్ కుప్పకూలింది. ప్రొటీస్ పేసర్లలో లిజాడ్ విలియమ్స్ 4 వికెట్లతో చెలరేగగా, లుంగి ఎండిడి 2 వికెట్లు తీశాడు. లాగే ఒట్‌నీల్ బార్ట్‌మన్, వియాన్ ముల్డర్ ఒక్కో వికెట్ కూర్చారు. స్పిన్నర్ జోర్న్ ఫార్చ్యూన్ రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.



### వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో..
# ఫైనల్స్‌కు రూట్ క్లియర్

**ఒక్కో మెట్టు అధిగమిస్తున్న భారత్**

**ఇంకా గెలవాల్సిన టెస్టులు మూడు**

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 ఫైనల్స్‌కు చేరేందుకు టీమిండియాకు రూట్ క్లియర్ అయింది. కాన్పూర్ వేదికగా తాజాగా బాంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘన విజయం సాధించడంతో ప్రపంచ ఛాంపియన్‌షిప్ కప్ ఫైనల్స్‌కు వెళ్లేందుకు మరింత అవకాశం మెరుగుపడింది. 2.-0తో ఈ రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకోవడంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. అంతేకాకుండా వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైఎనల్స్‌కు దూసుకెళ్లడానికి తన దారిని సులువగా ఏర్పరుచుకుంది. అయితే టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటి వరకూ 11 మ్యాచ్‌లు ఆడింది. అందులో 98 మ్యాచ్‌ల్లో విజయాలు, 2 మ్యాచ్‌ల్లో ఓటములు, ఒక్క మ్యాచ్ డ్రాగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్ జట్టు పాయింట్ల శాతంలో 74.27తో టాప్ పొజిషన్‌లో ఉంది. కాగా మరోవైపు జూన్‌లో జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నీ ఫైనల్ కంటే ముందు టీమిండియా మరో 8 టెస్టులు ఆడనుంది. వాటిలో మూడింట టెస్టుల్లో గెలిచినా కూడా ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా భారత్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నెల 16వ తేదీ నుండి న్యూజిలాండ్‌తో మూఐదు టెస్టుల సిరీస్, అలాగే నవంబరు నెలలో ఆస్ట్రేలియా వేదికగా ఐదు టెస్టులతో కూడిన బోర్డర్ గవస్కర్ ట్రోఫీ ప్రారంభం కానున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేస్తే మాత్రం ఆస్ట్రేలియా సిరీస్‌తో సంబంధం లేకుండానే నేరుగాఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరకుంటుంది. అయితే స్వదేశంలో టీమిండియాను ఓడించడం ఏ జట్టుకైనా కష్టమే అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం కివీస్ జట్టు పరిస్థితి బాగోలేదనే ప్రచారం జరుగుతోంది. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లోనూ న్యూజిలాండ్ చిత్తుగా ఓడిఇంది. గెలుపు సంగతి పక్కనపెడితే కేనీసం ఒక్క మ్యాచ్‌ను కూడా డ్రాగా ముగించలేదన్నది తెరముందుకు వచ్చింది. ఈ పరిస్థితుల్లో టీమిండియా సులువుగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాలు స్పష్టంగా కేన్పిస్తున్నాయి.

## షాంఘై ఓపెన్‌లో నగాల్ ఓటమి

**ఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ అసోసియేషన్ ఆ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ నవంబర్ వన్ సుమిత్ నగాల్ ఓటమి పాలయ్యాడు. నేరుగా మెయిన్ డ్రాలో పోటీ పడ్డ 27 ఏళ్ల నగాల్ తొలి రౌండ్ అడ్డంకిని అధికమించలేకపోయాడు.



చైనాలో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రంచ 83వ ర్యాంకర్ సుమిత్ నగాల్ 3-6, 3-6తో ప్రపంచ 564వ ర్యాంకర్, చైనాకు చెందిన యిబింగ్ వు చేతిలో ఓడిపోయాడు. 79 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ తన సర్వీస్‌ను 4 సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశాడు. కేవలం రెండు విన్నర్స్ కొట్టిన నగాల్ ఎనిమిది అనవసర తప్పిదాలు చేశాడు. ఇక సుమిత్‌కు 23,250 డాలర్ల ప్రైజ్‌మనీ (భారత్ కరెన్సీలో 19 లక్షల 52 వేల రూపాయలతో పాటు, 10 ర్యాకింగ్ పాయింట్లు లభించాయి. యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ తర్వాత నగాల్ గాయం కారణంగా కొన్ని రోజులు ఆటకు దూరంగా ఉన్నాడు. స్వీడన్‌తో డేవిజ్ కప్ మ్యాచ్ ఆడాల్సి న సమయంలో నగాల్ వెన్ను నొప్పి కారణంగా జాతీయ జట్టుకు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో నగాల్ గైర్హాజరీ అంశం వివాదాస్పదమైంది. కాగా డేవిస్ కప్‌లో జాతీయ జట్టు తరపున ఆడాలంటే 50 వేల డాలర్లు మేర వార్షిక ఫీజు తనకు చెల్లించాలని నగాల్ డిమాండ్ చేసినట్లు అచల భారత టెన్నిస్ సంఘం ఇప్పటికే ఆరోపించింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ షూటింగ్‌లో భారత్‌కు మరో 5 స్వర్ణాలు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ ఖాతాల్లో మరో 5 స్వర్ణ పతకాలు చేరాయి. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత్ క్రీడాకారులు తమ సత్తా చాటారు. మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో దివాంష 35-33తో ఇటలీకి చెందిన క్రిస్టినా మాగ్నానిపై గెలిచి బంగారు పతకం సాధించింది. ఇక టీమ్ విభాగంలో దివాంషీ, తేజస్విని, విభూతి భాటియాలతో కూడిన భారత్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో నేలపల్లి ముఖేష్ అగ్రస్థానంతో బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. ముఖేష్, సూరజ్ శర్మ, ప్రద్యుమ్న సింగ్‌లతో కూడిన భారత్ జట్టు టీమ్ విభాగంలో మరో బంగారు పతకాన్ని సాధించింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌లో శౌర్య సైని, వేదాంత్ నితిన్, పరీక్షిత్ సింగ్‌లతో కూడిన భారత్ బృందం స్వర్ణం గెలుచుకుంది.




## ఫస్ట్ టెస్ట్ యువ భారత్ కైవసం
### ఆస్ట్రేలియాపై 1-0తో ఆధిక్యం

**ఢిల్లీ:** వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన యువ భారత్ జట్టు ఆస్ట్రేలియాతో అండర్-19 అనధికారిక టెస్టు సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. చెన్నై వేదికగా తొలి టెస్టులో యువ భారత్ 2 వికెట్ల తేడాతో గెలిచింది. తద్వారా సొంతగడ్డపై జరుగుతున్న రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. కాగా ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్లు నష్టానికి 110 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు 67.4 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. రిలీ కింగ్‌సెల్ 48 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఎయిడెన్ ఓ కానర్ 35 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో వేగంగా ఆడాడు. ఇక యువ భారత్ బౌలర్లలో లెగ్‌స్పిన్నర్ మహమ్మద్ ఇనాన్ 6 వికెట్లతో చెలరేగిపోయాడు. మరోవైపు కెప్టెన్ సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యువ భారత్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 61.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసి జయభేరి మోగించారు. అయితే తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ 1 పరుగు చేసి ఘోరంగా విఫలం కాగా, నిత్య పాండ్యా 51 పరుగులు, 2 ఫోర్లు, నిచల్ కుమార్ 55 పరుగులు, 3 ఫోర్లు, 4 సిక్సర్లతో హాఫ్ సెంచరీ చేసి నాటౌట్‌గా అదరగొట్టాడు. ఛేజింగ్‌లో ఒత్తిడి పెరిగిపోతున్న సమయంలో భారీ షాట్లతో విరుచుకుపడి జట్టును గెలిపించిన నిచల్ కుమార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కానర్ 4 వికెట్లు, విశ్వ కుమార్ 3 వికెట్లు తీశారు. కాగా ఇరు జట్ల మధ్య ఈ నెల 14వ తేదీ నుండి రెండో అనధికారిక టెస్టు ప్రారంభం కానుంది.

### మహిళల వరల్డ్ కప్‌లో..
# బంగ్లా ఘన విజయం
### 16 పరుగుల తేడాతో స్కాట్లాండ్ ఓటమి

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 మహిళల ప్రపంచ కప్ టోర్నీ తొలి రోజు ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్ జట్టు గెలుపొందింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 16 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం సాధించింది. యునైటెడ్ అరబిక్ ఎమరేట్స్‌లోని షార్జా క్రికెట్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన ఈ వరల్డ్ కప్‌లో తొలి రోజు బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ 7 వికెట్లు నష్టానికి స్వల్పంగా 119 పరుగులు చేయడం ద్వారా కష్టాలో పడింది. 36 పరుగులు చేసిన శోభన మోస్త్ర్ టాప్ స్కోరర్‌గా నిలవగా, శాంతి రాణి 29 పరుగులు, ముర్షిదా ఖాతూనే 12 పరుగులు, నిగార్ సుల్తానా 18 పరుగులు, ఫాతిమా ఖాతూనే 10 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. కాజ్ నెహర్ ఒక్క పరుగు కూడా చేయ లేదు. ?క షోర్నా అక్తర్ 5 పరుగులు, రీతూ మోని 5 పరుగులు చేయగా, రబియా ఖాన్ ఒక్క పరుగుతో అజేయంగా నిలిచింది. స్కాంట్లాండ్ బౌలర్లలో నస్కియా హోర్లీ 3 వికెట్లు పడగొట్టగా, బ్రెన్, ఒలివియా బెల్, కేథరిన్ ఫైసర్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 120 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓబర్లలో 7 వికెట్లు నష్టానికి 103 పరుగులు మాత్రమే చేసి 16 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. రీతూ మోనే 12 వికెట్లు, రటియా ఖాన్, మురుఫా అక్తర్, నహిదా అక్తర్, ఫాహిఇమా ఖాతూన్ తలో వికెట్ తీసి స్కాట్లాండ్‌ను కట్టడి చేశారు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో సారా బ్రైన్ 49 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలిచింది. అలాగే కేథరిన్ బ్రైస్ 11 పరుగులు, ఐల్సా లిష్టర్ 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ గ్రూప్-బిలో అగ్రస్థానానికి చేరుకుంది.

## ఇన్వెస్టర్ల 11 లక్షల కోట్లు ఆవిరి

## టెక్ఎరా ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, అక్టోబర్ 3:** టెక్ఎరా ఇంజినీరింగ్ కంపెనీ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన కంపెనీ గురువారం ఎన్ఎస్ఇలో మెగా లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో షేర్లు వాస్తవ ఇష్యూ ధర కంటే 53శాతం అధికంగా రూ.125 రేటుకు మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు లిస్టింగ్ తర్వాత ఏర్పడిన డిమాండ్ కారణంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ నుంచి రూ.35.90 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.75-82గా నిర్ణయించిన విషయం విదితమే. ఈ క్రమంలో సబ్‌స్క్రైబర్ల కోసం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 27 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేకుండా పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ కేటగిరీ 1288.88 రెట్లు, రిటైల్ విభాగంలో 66.52 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కేటగిరీ 31.22 సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తాన్ని సామర్థ్యాల పెంపుకు కొత్త యంత్రాల కొనుగోలు, వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చడానికి, రోజువారీ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిర్ణయించింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు అలముకొన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం స్ట్రీట్‌ను కుదిపేసింది. దీంతో సూచీలు కకావికలమయ్యాయి. దీనికి ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌పై సెబి తీసుకున్న కఠిన నిర్ణయాలూ తోడయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డి ఎఫ్‌సి షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో దాదాపు 11 లక్షల కోట్లు ఆవిరైయ్యాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.464.3 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1769.19 పాయింట్లు నష్టపోయి 82,497.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 546.80 పాయింట్లు నష్టపోయి 25,250.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97 వద్ద నిలిచింది. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు ఇన్వెస్టర్లలో నెలకొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న భయాలు నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం మరో కారణం. ఇన్నాళ్లు 70-71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను ఇటీవల సెబి కఠిన తరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయన్న ఆందోళనలూ మరో కారణం.



## పెరిగిన సిమెంట్ ధరలు

**ముంబై, అక్టోబర్ 3:** తెలుగు రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు పెరిగాయి. సిమెంట్ ధరల్ని పెంచుతున్నట్లు ఉత్పత్తి సంస్థలు నిర్ణయం తీసుకున్నాయని పేర్కొంది. ధరలు సవరించిన వాటిలో అల్ట్రాటెక్, ఇండియా సిమెంట్స్, దాల్మియా భారత్, రామ్‌కో, ఎసిసి సహా ప్రధాన సిమెంట్ కంపెనీలు ఉన్నాయి. ఎపి, తెలంగాణలో 50 కేజీల సిమెంట్ బస్తాపై రూ.20-30 మేర ధర పెంచిందని ఒక సంస్థ వెల్లడించింది. తమిళనాడులో రూ.10-20 పెంచినట్లు తెలిపింది. సవరించిన ధరలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ముడిసరుకులు, పెరుగుతున్న రవాణా ఖర్చుల్ని తగ్గించు కోవడంలో భాగంగాసిమెంట్ ఉత్పత్తి సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిర్మాణ రంగంతో పాటు మౌలిక సదుపాయాల కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది.



## 12% పెరిగిన ఎన్‌బిఎఫ్‌సి రుణాలు..

**ముంబై, అక్టోబరు 3:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బిఎఫ్‌సి) రుణాలు 12శాతం పెరిగాయి. ప్రధానంగా హోమ్, ఆటో లోన్‌ల విభాగంలో వృద్ధి కారణంగా పెరుగుదల నమోదైంది. ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎఫ్ఐడిసి) తాజా డేటా ప్రకారం, సమీక్షించిన ఏప్రిల్-జూన్ మధ్య దేశీయ ఎన్‌బిఎఫ్‌సిలు రూ.5.08 లక్షల కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశాయి. గతేడాది ఇదే సమయంలో రూ.4.54 లక్షలకోట్లను ఇచ్చాయి. రుణాలిచ్చిన మొత్తంలో గోల్డ్ లోన్‌లు రూ.79,217 కోట్లతో 26శాతం పెరిగాయి. ఇతర విభాగాల కంటే ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు ఎక్కువగా గోల్డ్ లోన్లు ఇచ్చాయి. వ్యక్తిగత రుణాలు 12శాతం వృద్ధితో రూ.71,306 కోట్లకు పెరిగాయి. హోమ్ లోన్ విభాగంలో రూ.50,826 కోట్లు, ఆటో విభాగంలో రూ.25,022 కోట్ల విలువైన రుణాలను ఎన్‌బిఎఫ్‌సిలు ఇచ్చాయి. కన్స్యూమర్ విభాగంలో రూ.34,466 కోట్ల లోన్‌లను మంజూరు చేశాయి. సీజన్ కాకపోయినప్పటికీ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో హౌసింగ్, ఆటో రుణాలు పెరగడంతో ఎన్‌బిఎఫ్‌సి పరిశ్రమకు అత్యంత సానుకూల పరిణామమని ఎఫ్ఐడిసి కో-చైర్మన్ కెవి శ్రీనివాసన్ పేర్కొన్నారు.




## మార్కెట్లోకి మహీంద్రా థార్ 'రాక్స్'

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్లోకి కొత్తగా తీసుకొచ్చిన మహీంద్రా థార్ రాక్స్ బుకింగ్స్‌లో దూసుకెళ్లింది. గంటలోపు లక్షన్నరకు పైగా బుకింగులు నమోదయ్యాయని కంపెనీ తెలిపింది. 5 డోర్‌తో తీసుకొచ్చిన ఈ థార్‌ను ఆవిష్కరించినప్పటి నుంచే మార్కె ట్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. లాంచ్ సమయంలో అక్టోబర్ 3 నుంచే బుకింగులు మొదలయ్యాయి. ప్రారంభమైన గంటలోపే 1,76,218 బుకింగులు అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మహీంద్రా కొత్త థార్‌కు ఇంతటి ఆదరణ చూపించిన వినియోగదారులపై సంతోషం వ్యక్తం చేసింది. డెలివరీకి సంబంధించిన విషయాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించింది. మహీంద్రా 5డోర్ థార్ పెట్రోల్, డీజిల్ రెండు ఆప్షన్లలో అందుబాటులో ఉంది.



# వాణిజ్యం

## అదానీతో అనిల్ అంబానీ పోటీ..

**ముంబై, అక్టోబర్ 3:** పతనం తర్వాత దశాబ్దాలుగా సైలెంట్‌గా ఉన్న అంబానీ ప్రస్తుతం వ్యాపారంలో పెద్ద అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లిస్టెడ్ కంపెనీల రుణాల చెల్లింపును వేగవంతం చేసిన అనిల్ అంబానీ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ మిగిలిన దేశీయ బిలియనీర్లతో పోటీపడడం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో వ్యాపారం సంపాదించింది. అక్కడ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ప్రకటించింది. 1,270 మెగావాట్ల సౌర జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధిచేయడానికి భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని సైతం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు అందించిన సమాచారంలో వెల్లడించింది. ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేయబడిన కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్త ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ రెన్యూవబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వ్యాపార



అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 250 మెగావాట్ల చొప్పున రెండు దశల్లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. దీనిని రానున్న రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే రన్-ఆఫ్-ది-రివర్ హైడ్రో ప్లాంట్ల కోసం భూటాన్ రాయితీ నమూనాలో పనిచేసే 770 మెగావాట్ల చమ్‌ఖర్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో కూడా కలిపి పనిచేయనున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భూటాన్ చేస్తున్న ప్రయత్నాలకు రిలయన్స్ గ్రూప్ సహకారం అందించనుంది. ఈ క్రమంలో ఇప్పటికే దీనికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్‌లో స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడంపై కూడా పని చేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.